
తెలుగు కవుల సంస్కృత ప్రయోగాలు

(నన్నయనుంచి నేటివరకు)



రచయిత:

[illegible]

జా, యం.ఏ., పిహెచ్.డి.

ధుడు

స్నాతకోత్తర కేంద్రం

నపీఠం

దరాబాదు-500 00

తెలుగు కవుల సంస్కృత ప్రయోగాలు

(నన్నయనుంచి నేటివరకు)

రచయిత :

భాషాప్రవీణ

ఆచార్య జాస్తి సూర్యనారాయణ, ఎం.ఏ., పిఎచ్.డి.

తెలుగు [illegible]

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోత్తర కేంద్రం

కర్నూలు

ప్రచురణ :

తెలుగు విజ్ఞానపీఠం

కళాభవనం, సైఫాబాదు, హైదరాబాదు [illegible]

TELUGU KAVULA SA[illegible]RUTA PRAYOOGAALU - by
Acharya Jaasti S[illegible], M.A., Ph.D, Telugu Dept.,
Sri V[illegible] University P. G. Centre, Kurnool.

తెలుగు విజ్ఞానపీఠం
హైదరాబాదు - 500 004.

ప్రచురణ : 307

ప్రథమ ముద్రణ : 1985

ప్రతులు : 2,000

వెల : రూ. 9-00

ప్రతులకు :
తెలుగు విజ్ఞానపీఠం
కళాభవనం, సైఫాబాదు, హైదరాబాదు-500 004

ప్రచురణ :
లక్ష్మీ వేంకటేశ్వర పవర్ ప్రెస్
[illegible] గున్నగర్, హైద[illegible], 5[illegible] 029

భూమిక

ఏ జాతి సాంస్కృతిక వారసత్వ సంపదలోనైనా సాహిత్యం ఒక ప్రముఖ పాత్ర వహిస్తుంది. సౌందర్య దర్శనం, ఆనందానుభూతితోపాటుగా సాహిత్యం ఆలోచనాదమృతత్వం, సామాజిక ప్రయోజనం కలది కావటమే ఇందుకు కారణం. ఏనాటి సమాజమైనా భూత భవిష్యత్తులకు వారధిగా ఉంటుంది కనుక గత కాలం సాధించిన వాటిని పదిలపరచి, మరింత సంపన్నం చేసి భావితరాలకు అందజేసే బాధ్యత నెరవేర్చాలి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ బాధ్యతను నిర్వర్తించటంలో పూర్వ కావ్యాలను నలుగురికి అందుబాటు చేసే నిమిత్తం ముద్రించే, పునర్ముద్రించే పథకం చేపట్టింది. విద్వాం[illegible] చేత చక్కగా అధ్యయనం చేయించి, కవి, కావ్యాల గూర్చి వి[illegible] పీఠికలు రాయించి అట్టి ముద్రణలలో పొందుపరుస్తూ వచ్చింది. అదే విధంగా సంకలనాలు, ఆసక్తికరమైన [illegible] కూడా ప్రకటిస్తూ వచ్చింది.

ఒక సాహిత్యంలోనే కాక, తెలుగువారి సాంస్కృతిక ఔజ్వల్యాన్ని ఎత్తి చూపే అన్ని ఇతర రంగాలలో కూడా జరుగుతూ ఉన్న కృషిని ముమ్మరం చేసి, ఏకోన్ముఖంచేసి ఉదాత్త స్థాయికి కొనితెచ్చే సదుద్దేశంతో మాన్యశ్రీ నందమూరి తారక రామారావుగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలుగు విజ్ఞానపీఠం నెలకొల్పటానికి కంకణం దాల్చింది. తెలుగు సంస్కృతికి సంబంధించిన వివిధ రంగాలలో కృషి చేస్తూ ఉన్న భిన్న ప్రభుత్వ పోషిత సంస్థలను ప్రస్తుత రూపాలలో ఉ[illegible]ంచి, అవి చేస్తూ వచ్చిన కృషిని, లక్షించిన ధ్యే[illegible] విస్తృతంగా, పటిష్ఠంగా, గాఢంగా కొనసా[illegible] బాధ్యత తెలుగు విజ్ఞాన పీఠానికి అప్పగించారు. ఈ పరిణామ కాలంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ వరకే ప్రారంభించిన ప్ర[illegible] తెలుగు విజ్ఞానపీఠం స్వీకరించి ప్రకటిస్తున్నది. ప్రస్తుత గ్రంథం అట్టివాటిలో ఒకటి.

సంస్కృతం తల్లి; తెలుగు కూతురు అనే విశ్వాసం పరంపరగా బహు కాలం వర్ధిల్లింది. సంస్కృతం తెలుగుకు కన్నతల్లి కాకపోయినప్పటికీ పోషించిన, పాలించిన తల్లి [illegible]లో విప్రతిపత్తిలేదు. అనేకంగా భావాలు వ్యక్తీకరణ పద్ధతులు, సమయాలు, సంప్రదాయాలు తెలుగు సంస్కృతం నుంచి తెలుగు భాష గ్రహించింది.

నన్నయ నుంచి నేటిదాకా తెలుగుకవులు చేసిన సంస్కృత ప్రయోగాలను ఈ పుస్తకంలో విశ్లేషించటం జరిగింది. విశ్లేషించిన ఆచార్య జాస్తి సూర్యనారాయణ సాంప్రదాయికంగాను, ఆధునికంగాను కూడా అధ్యయనం కావించిన విజ్ఞులు. ఈ గ్రంథం విద్వజ్జనుల ఆమోదాన్ని పొంది భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని విశ్లేషణలకు దారి తీయగలదని మా విశ్వాసం.

హైదరాబాదు,

తూమాటి దోణప్ప

కృతజ్ఞతలు

సంస్కృతాంధ్ర భాషల్లో బోధకుడుగా పరిశోధకుడుగా నే నీ ముప్పయి సంవత్సరాల్ల కాలంలో సంపాదించిన అనుభవం వల్ల గలిగిన సమన్వయం నన్నీ రచన [illegible]

సంస్కృత వాఙ్మయ రంగానికి తద్వ్యాపకుగల విపుల వ్యాకరణంపై పు నాదృష్టిని [illegible] సే మరల్చినవారు సుగృహీత నా[illegible] నారసింహ సంస్కృత కళాశాల (చిట్టిగూడూరు) వ్యవస్థాపకులు, అధ్యక్షులు నయిన శ్రీమాన్ తిరుమల గుదిమెళ్ళ వరదాచార్యులు గారు.

నాకు గల విజ్ఞానతృష్ణను గ్రహించిన ఆచార్య గంటిజోగి సోమయాజులు గారు నన్ను ఆధునిక భాషాశాస్త్రి[illegible] ప్రోత్సహించారు.

సంస్కృతాంధ్రాంగ్ల [illegible] ఆధునిక భాషాశాస్త్రంతో నాకు గల పరిచయాన్ని [illegible] ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు నన్ను ఆధునిక భాషాశాస్త్ర సంబంధి అంశంపై Ph.D. కి ప్రోత్సహించి కృతార్థుణ్ణి చేశారు.

ఈ రచన ముద్రింప ఆర్థికమగు స[illegible] పూర్వపు ఆం. ప్ర. సాహిత్య అకాడమీ వారికి నా ధన్య[illegible]

ఈ కృతికి శుద్ధప్రతిని తయారు చేయుటలో నాకు తోడ్పడిన మా విద్యార్థిని కుమారి బి. లలితకు నా ఆశీస్సులు.

కర్నూలు,
10-9-86

[illegible]
జాస్తి సూర్యనారాయణ

ముందుమాట

భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలనే అంశం జాతీయోద్యమమంతటి ప్రాచీనం దేశవిముక్తికి పోరాడే నాయకుల్లో దాక్షిణాత్యులు ముఖ్యంగా ఆంధ్రులు భాషా ప్రయుక్త [illegible] ఉద్యమాన్ని సాగి[illegible]ర్నారు. అప్పట్లో ఆంగ్లేయులతో తలపడటంతో మనవారి శక్తియుక్తులన్నీ కేంద్రీకృతాలై ఉండటంచే ప్రాంతీయ దృక్పథాన్ని ప్రదీపింప జేసే భాషాప్రయుక్త రాష్ట్రాల విషయంలో మన నాయకులు కొంతవరకు ఉదాసీనత వహింపక తప్పలేదు. భాషాప్రయుక్త రాష్ట్రాలుగా దేశాన్ని విభజించటం తప్పనిసరి అయ్యింది. ముఖ్యంగా తెలుగు వారికి. తమిళ సోదరులు నాటి మదరాసు రాజధానిలో తెలుగువారిని ఎక్కిరానీయక పోవటం ఈ విభజనోద్యమానికి కారణం కాదనలేం. మదరాసు రాష్ట్రంలో ముఖ్యంగా మదరాసు నగరంలో సొమ్మంత తెలుగువారిది. అనుభవం వినియోగం తమిళులది. ఇందువల్ల నాటి తెలుగు నాయకులు తెలుగులకు విముక్తి గావాలంటే తమిళులతో పొత్తు తొలగి పోవాలనుకున్నారు. కాని దాన్ని కార్యరూపంలో ఉ[illegible] లేదు. ఎందుకంటే అప్పటికి దేశం పరపాలనలో ఉంది గాబట్టి.

పరపాలన తొలగి పోయిం తరువాత దేశనేతగా బాధ్యత స్వీకరించినవారు ముఖ్యంగా కొత్త[illegible]రు, దక్షిణాదిలో తెలుగు వారికున్న సమస్యలను వారవగతం చేసుకునే ప్రయత్నం చేయలేదు. చేసినా సానుభూతి చూపలేదు. స్వాతంత్ర్యానంతరం తమకు సొంత రాష్ట్రం గావాలనే వాంఛ [illegible] ప్రాబల్యాన్ని వహించింది. దీనికి పైవారి ప్రోత్సాహం లేకపోవటమేగాక, స్వార్థ పూరితమనీ విచ్ఛిన్నకరమనీ పైవారు దీన్ని ఖండించారు. తత్ఫలితంగా తెలుగు వారిలో ఈ వాదన తీవ్రరూపం దాల్చింది. దీన్నొకదీక్షగా నారు చేపట్టారు. ఎంతో రక్తపాతం జరిగింది. ఆమరణ నిరాహారదీక్షలు [illegible] నాయకులు దీన్ని పట్టించుకోలేదు. చివరకు ఈ ఉద్యమాని[illegible] అమరజీవుల తేజస్సుకు పైవారు తలఒగ్గారు.

ఫలితంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి మననాడు ప్రత్యేక రాష్ట్రంగా రు ఫుని[illegible]కొంది. మన సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణమున

భాషాభివృద్ధి తెలుగువారికి ముఖ్య కర్తవ్యమయినది. త[illegible] సాంస్కృతిక సాహిత్య విషయాల్లో విపులము సమగ్రము అయిన పరిశోధన సాగించటానికి కొన్ని సంస్థలు రూపొందాయి. ఆ సంస్థల్లో ఒకటి సాహిత్య అకాడమి. మన భాషకు సమగ్రమైన వ్యాకరణం ఇంతవరకు లేకపోవటాన్ని వారు గుర్తించారు. అసలు సరియైన నిఘంటువు గూడ మనకు లేదన్న సత్యాన్ని వారు గమనించారు. అందువల్లనే వారు ఈ యంశాలపై ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోని భాగమే మాండలిక వృత్తి పదకోశాలు. వివిధ వృత్తులవారు విభిన్న ప్రాంతాల్లో నిత్యం వాడుతున్న తెలుగు పదాలను సంకలనం చేసి సమగ్రంగా పరిశీలించి [illegible] రూపొందించటానుకున్నారు. ఈ పూనికలో మొదటివారు ఆచార్య భద్రిరాజుగారు. ఈ భగీరథ ప్రయత్నంలో వ్యవసాయ వృత్తిపదకోశం తెలుగులోకి వచ్చింది. వీరి మార్గానుసారంగా తీసుకొని మరికొంద రీమార్గాలలో తమతమ [illegible] రూపొందించుకున్నారు.

నన్నయాది మహాకవుల పదప్రయోగ కోశాన్ని నిర్మించేపనిలో గూడ భద్రిరాజుగారి ప్రోత్సాహమే ముఖ్యమయింది ఇప్పటికి శ్రీనాథ పర్యంతం పద ప్రయోగ కోశాలు వచ్చాయి ఈ కోశాలన్నీ తత్సమ లేదా సమసంస్కృత పదాలను [illegible] అంటే వారు నిర్మించే పదప్రయోగకోశాల్లో తెలుగు పదాలు మాత్రమే చోటు చేసుకున్నాయి. అంటే నన్నయ మొదలు శ్రీనాథుని వరకున్న కవుల్లో సమసంస్కృతపదాలు లేవని కాదు ఉన్నవని వారికి తెలుసు ఆ విషయాన్ని వారు స్పష్టంజేశారు కాని తత్సమాలను విడచిన నన్నయాదుల భాషను [illegible] తగునా? అంటే తెలుగుభాషలో గల ప్రత్యేకతను గుర్తించాలంటే సంస్కృత సమాలతో పనిలేదని స్థూలంగా [illegible]. కాని పై సంకలన కర్తలీ అభిప్రాయాన్ని చెప్పలేదు. తత్సమాలను పరిగణించలేకన్నారే గాని దానికి కారణాలను వారు చెప్పలేదు. తత్సమాలను వదలి ఈ కవుల గ్రంథాల్లో భాషను అధ్యయనం చేస్తే అది సమగ్రమవుతుందా లేదా అని మనం ఆలోచించాలి.

నన్నయ మొదలు నేటి వరకు తెలుగులో వెలసిన కవులందరూ సంస్కృతంలో పండితులు. నన్నయ స్వయంగా సంస్కృత ప్రాకృత పైశాచికాంధ్ర భాషల్లో కవిరాజు. మన ప్రాచీనకవులందరు కావ్యారంభంలో చేసే దైవప్రార్థన తరువాత గావించిన పూర్వకవిస్తుతిలో సంస్కృత కవులను కొనియాడారు. వారికి సంస్కృతంలో ఏపాటి పాండిత్యం గలదో చెప్పుకున్నారు ఆనాటి కవులందరూ

సంస్కృత గ్రంథాల కనువాదాలు గావించినవారు కొందరు సంస్కృత కావ్య పురాణాల్లోని వస్తువును స్వీకరించి స్వతంత్ర కావ్యరచన గావించినవారు. కావ్య పురాణానువాదాల్లో అనుసరణతో వారికి కొన్ని సమస్యలు వచ్చాయి సంస్కృతం గొప్పభాష. 'భాష లెన్నని గల వహాభాషలందు సంస్కృతంబుత్తమంబు తత్స రణి బోల నితరభాషలకింయకయేనిగాదు. దానికెన్నియో హేతువ్వ...' నా.నా. ఉత్తరార్థ 290 తిరుపతివేంకట కవులపై పద్యం ఈ యర్థాన్నే చెబు తుంది. తెలుగులో పద్యరచనతిసులువుగ నల్లేరుపై బండిలా సాగించే వీరికి తెలుగునేలలో నాలుగు చెరగులా నాటికి నాటికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలున్నాయి. ఆవిధంగా సాధన చేసిన వారి మాటలివి. ఈ విషయంలో నన్నయాదు లేకీభవి స్తారు. కాని వీరా యంశాన్ని కంఠోక్తి చేశారు. తక్కినవారాచరణలో చూసినా కంఠోక్తం చేయలేదు. సూరి పర్యంతం మనకున్న వ్యాకరణాలు సంస్కృత పదాలకు తుల్యార్థకాల నెలా గల్పించుకోవాలనే యంశంలో సూచనలిచ్చాయి. మన వ్యాకరణాలు సంస్కృత వర్ణసమామ్నాయంతో ప్రారంభమయ్యాయి. ఆద్యాయాః పంచాశద్వర్ణాః చింతామణి, సంస్కృతంబునకు వర్ణములేబది. బాల వ్యాకరణం సంస్కృతపదజాలానికి తుల్యార్థకాలను గల్పించే ప్రయత్నం అనా దిగ తెలుగు కవులు చేస్తున్నారని వ్యాకరణ కర్తలు చెప్పుకున్నారు. ఈ క్రింది యథర్వణుని మాటలు పరిశీలనార్హాలు.

> శబ్దామేచముత్పన్నా ఆద్యాయామ్రత్యభిలాః
> కథితావై కృతైశ్శబ్దైర్భవంతి సదనుగ్రహాత్.   వికృతివివేకము

సదనుగ్రహాత్కథితాభవంతి. ఇందు సజ్జనులు అంటే పండితకవులు లేదా భాషాభివృద్ధికి కృషి సలిపేవారు సంస్కృతంలో ఉండే పదాలకు సమానార్థకా లను గల్పించే ప్రయత్నం సాగించారు. అందువల్లనే తెలుగు సంస్కృతంతో తుల్యమైన పదజాలాన్ని ... ఈ యంశాన్ని విన్నకోట పెద్దన చెప్పాడు. సంస్కృతంతో తుల్యంగా ...గటనే ... యతి ప్రాసలు తెలుక్కు ప్రత్యేకించి ఉన్న వైశిష్ట్యాలు. ఇన్ని ఉన్నా తెలుగనంగానే శ్రోతల ఆదరణకు నోచుకోవటం లేదని ఆయన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఈ ప్రయత్నంలో సంస్కృత పదాలను తత్సమాలనే పేరుతో తెలుగులోకి ప్రవేశింప జేశారు కొందరు. ఈ విషయంలో కొన్ని ... పండితులు ప్రతిపాదించారు. ఈ నిబంధనల్లో కేతన ప్రతిపాదించిన నిబంధనలీ క్రింద ఇస్తున్నాను.

వృషేణదత్తాయ పక్షిభిః పుత్రస్య
    యను విభక్తులు తెనుంగునకు జొరవు
అస్తి ప్రయాతి గాయంతి భుంక్తాసంతి
    నయతిస్మరతి యను క్రియలు సొరవు
గత్వాహసిత్వా ప్రకాశ్య సంత్యజ్యనా
    దనరుత్వాం [illegible] సొరవు
[illegible] పాతు
    మనుతుమున్నంతంబురయ జొరవు
[illegible] లైన వాననులనుగ లెక్క
    [illegible] జొరవెందునాంధ్ర కవిత
[illegible]శోధను దొరవినిలుచు
    నవి తెలుంగులు ।। [illegible]-ఆంధ్రభాషాభూషణము29

సు[illegible] [illegible]త్యంతల్సు లంతాలు అవ్యయాలు తెలుగులో చొరవన్నాడు. ఈ యంశాన్ని ఆంధ్రవ్యాకర్తలు [illegible] అంగీకరించారనే తలంచాలి. దీనిపై మౌనంవల్ల అంగీకారాన్ని వ్యక్తం జేసిన అథర్వణుడు మరి కొన్నింటిని తెలుగులోకి రావని చెప్పాడు. ఈయన వివరణం తత్సమ ప్రక్రియను దృష్టిలో పెట్టుకొని [illegible] భవత్ మొదలైన శత్రంతాలు గిర్ మొదలైన రేఫాంతాలు యుష్మదాది సర్వనామాలా హలంతాలకు సమన్వయించే ప్రక్రియ వర్తింపజేసినప్పటికీ తెలుగులోకి రావు.

భవద్గీర్ముఖ శబ్దా నామాద్యయోర్యుష్మదస్మదోః
[illegible]త్రయోగస్స్వాదితి సిద్ధాంతపద్ధతిః। — వికృతివివేకము

'భవచ్ఛత్రాదుల కిందు[illegible] గం[illegible]లేదు' బాల. తత్సమ-87 అని సూరి గూడచెప్పియున్నాడు. [illegible]పినిషేధం. సంస్కృతంబునకం గలాదుల కింతుక్కగునని సూరి సూత్రించి (క్రియా 69) నందున అన్ని ధాతువులపైన ఇంచుచేర్చి ప్రయోగిస్తారేమోనని దీనికి నిషేధాన్ని మళ్ళా సూరి 'అగు టికంబులగు [illegible] యోగంబులేదు (క్రియా 12) అని చెప్పుతున్నాడు. ఈయంశాన్ని అథర్వణుడుచెప్పలేదు. భవత్శత్రాదులను అగటికంబులగు ధాతువులను కేతన నిషేధించలేదు. కాలక్రమంగా నిషేధం పెరిగిపోతుందని తలంచాలి.

కుశులు కేతన అథర్వణుడు సూరి నిషేధించిన పద ధాతు తిఙంత సుబంత కృదంతాలు అసంఖ్యాకం తెలుగు కవుల ప్రయోగాల్లో ఉన్నాయి. దీన్ని పరిశీలించి పై నిషేధాన్ని సడలిస్తూ ప్రవేశించిన తిఙ్ సుబంతాలు కృదంతాలు మొదలైన వాటిలో నియమం గావించాలి. ఈ నియమం లేకుంటే ఆ [illegible] గ్రామ్యాలు తద్వారా అపభ్రంశాలు అవుతాయని '[illegible]మంహి' యత్వ పభ్రంశః (   ) అనే సూత్రాలు తెలిపాయి. అయినా ఈ యంశాన్ని ఎవరు పట్టించు కోలేదు.

నిడదవోలు వేంకటరావు విమర్శనలో అందెవేసిన చెయ్యి. ఆయన సాహిత్య అకాడమీ వారి ప్రచురణార్థం ప్రబోధ చంద్రోదయానికి సంపాదకత్వాన్ని వహించిన సందర్భంలో ఆ గ్రంథ పీఠికలో ఈ విధంగా చెప్పికున్నారు." చతు రామ్నాయ ప్రౌఢిమ; ప్రబోధ 1-10 ప్రౌఢి శబ్దమునకు ఇమనిచ్ ప్రత్యయం రాదని వా మనోక్తి. (సర్వంకష వ్యాఖ్య పుట 882) కాని శ్రీ నాథకవి ననుస రించి యీ కవులు ప్రౌఢిమ, యని వాడినారు. (ప్రబోధ చంద్రోదయ పీఠిక పుట 81 సాహిత్య అకాడమీ ప్రచురణ, 1976) కాబట్టి ప్రౌఢిమ సంస్కృత వ్యాకరణ విరుద్ధం. అని నిడదవోలు వారు గ్రహించారు. ఈ యంశం ఆయన ద్వారా ఆయన సంపాదకత్వంలో ప్రకటితమైన ప్రబోధ చంద్రోదయానికి గల పీఠికద్వారా పండితలోకంలో ప్రాచుర్యాన్ని ప్రచారాన్ని పొందిందని నిష్కర్షగ చెప్పవచ్చు. దీని నిజ స్వరూపాన్ని గ్రహించాలని ఎవరూ యత్నించలేదు. దీన్ని కదిలిస్తే తీగ కదిలిస్తే డొంకంత కదిలిందన్నట్లు ఇంకా ఎన్నో విష యాలు వెలుగులోకి వచ్చేయి. ఇందుకు సాహసం చేయకపోవటానికి అలసత లేక అశక్తత కారణమై [illegible]వాలి అలసత కాంధ్రులు పేరు గాంచినవారే. అంతేగాక పాణిని వ్యాకరణాన్ని సమగ్రంగా పఠించిన వారికి తెలుగుపై పరిశీలించటం సమ్మతంగాదు. తెలుగులో పరిశ్రమించే వారు పాణిని వ్యాకరణాన్ని జీర్ణం చేసుకున్న వారి కాలంలో లేరనటం అవాస్తవంగాదని పై విషయంలో పండితులు మిన్నకుండటం వ్యక్తీకరిస్తుంది.

మనభాషలో కవిత్వం వ్రాసిన వారందరూ సంస్కృతంలో సిద్ధహస్తు వారు తమ పాండిత్యాన్ని [illegible]శ్లో చెప్పుకోవటమే గాక తమతమ

నన్నయ తన్ను గూర్చి తాను చెప్పుకున్న సందర్భంలో 'ఉభయ భాషా కావ్య రచనాభిశోభిత 1-1-9 అని పేర్కొన్నాడు. ఉభయ భాషలంటే సంస్కృతాంధ్రాలని నిష్కర్షగా చెప్పవచ్చును. ఈ రెండు భాషల్లోనూ కావ్య రచన సాగించి ఆ రచనలవల్ల కీర్తి ప్రతిష్ఠల నార్జించి ఆ కీర్తివల్ల శోభిస్తున్నవాడు నన్నయ. మరియు నన్నయ శబ్దశాసనుడు నన్నయతోబాటు రాజరాజు ఆస్థానంలో ఉన్న పండితుల్లో అపారశబ్ద శాస్త్ర పారంగతులైన వైయాకరణు (1-1-8) లున్నారు. వారితో సంప్రదించి తాను గావించే శబ్దానుశాసనంలో గలిగిన సందేహాలను నన్నయ నివృత్తి చేసుకొనేవాడని తలంపనగును. నన్నయ భారతంలో తొలిపద్యం సంస్కృతంలో ఉంది ఆదిపర్వం ప్రథమాశ్వాసంలోని 8 పద్యంలో 'వలయిత' అనేరుంది. ఇది ఇతచ్ ప్రత్యయాంతం తారకాదులకు ఇతచ్ చేరుతుంది, వలయ తారకాదుల్లో లేదు. అయితే తారకాది ఆకృతి గణం అని [illegible]. ఆకృతి గణమంటే ఇంకా భాషలో [illegible] విహిత ప్రత్యయం అన్య ప్రాతిపదికలపై చేరితే ఆకృతి సామ్యాన్ని [illegible] వాటిని గూడ ఈ గణంలో చేర్చుకోవాలని గ్రహించాలి తారకాదుల్లో వలయిత అనే ప్రయోగమున్నందున వలయ చేరుతుందని సమర్థింపవచ్చు. కాని ఇక్కడ మరో సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. రూపం విషయంలో చిక్కు తొలగిపోయినా అర్థం విషయంలో మరో చిక్కు తలెత్తుతుంది. తారకాది గణ గణితాల కర్థం విషయంలో ఓ ప్రత్యేకత ఉంది. తత్ స్య [illegible] తం అనే అర్థంలో ఈ ప్రత్యయం వస్తుంది. తారక లాకాశానికి గలిగాయి. ఆకాశంలో తారకలు ప్రకాశిస్తున్నాయనే అర్థంలోనే ఈ ప్రత్యయం వస్తుంది. అంటే తారకలు సదా ఆకాశంలో ఉన్నాయి. కాని పగలు సూర్యుడి వెలుగులో [illegible] కనరావు. రాత్రిపూట వెలుగు లేనందున చంద్రుని వెలుగు తక్కువయినందున తారక లగపడతాయి. తారకాది పరితాలన్నీ ఈ సూత్రానికి బద్ధములై ఉంటాయి పండిత విశేషజ్ఞానం నిగూఢంగా వ్యక్తి నిష్ఠమై ఉంది. తగు పరిశ్రమవల్ల వెలికి వస్తుంది. పులకిత, కోరకిత అనేవన్నీ ఇలాంటివే. వలయిత అలాంటిది గాదు. నిగూఢంగా ఉన్న వలయం వెలికి వచ్చినట్లు చెప్పలేం. ఈ సందర్భంలో ఇతచ్, అభూత తద్భావార్థాన్ని చెప్ప జాలి ఉన్నది. వేల వలయంగాదు. తదన్యం లేదా అభూత తద్భావాన్ని పొందటం ఇందలి విశేషం. కాబట్టి వలయితను ఆర్థికమైన [illegible] ఆకృతి గణమైనప్పటికీ తారకాదుల్లో చేర్చవీలుగాదు. వలయిత తెలుగు వ్యాకరణ నియమాల హద్దుల్లో రూపంగాదు. అనుక్తమన్యతో గ్రాహ్యం, అదే విధిలో ఇది

చేరదు. సంస్కృతంలో ఈ యర్థంలో ఇతచ్ చేరటాన్ని వ్యాకరణం ప్రతిపా దించి యుండలేదు. వలయ ఇతచ్ అనేవి రెండు సంస్కృతాలయిన వీని కల యిక సాధ్యం. అంటే తెలుగు వారు సాధించిన రూపం. అవయవాల దృష్ట్యా ఇది సిద్ధం. అర్థం దృష్ట్యా ఇది సాధ్యం. కాబట్టి దీన్ని సాధ్యమైన సిద్ధ రూపమనాలి.

పైన వివరించిన వలయిత మొదలైన రూపాలు తెలుగుకవి ప్రయోగాలల్లో ప్రాచుర్యాన్ని వహించిన సంస్కృత రూపాలు. దీన్ని తెలుగువారి సంస్కృతం అని చెప్పటం తగును. తెలుగువారి సంస్కృతంగా గుర్తించవలసిన ప్రయోగాలు చాలా ఉన్నాయి. వాటి నితఃపూర్వం ఎవరు ప్రసంగం వచ్చినా పరిశీలించలేదు. పోతన చెప్పినట్లు ఆ యవకాశం నాకు గల్గింపదలంచి మిగిలిన వారందరు మిన్న కున్నారని చెప్పటం బాగు [illegible]

జరద్వేశ్య 8-8-98 అనే ప్రయోగంలో జరత్ అనేది శతృంతం. శతృం తంలో చున్ వస్తుందని 'చువర్ణకంబు [illegible] శత్రర్థ కంబునందగు'నని సూరి బాల (క్రియా 48) సూత్రం శత్రర్థంలో చున్ను విధిం చింది. ఈ చున్‌కు వర్తమానార్థం వినా మరో అర్థం ఉన్నట్లు సూరిగానీ మరే తెలుగు వ్యాకరణకర్తగానీ చెప్ప[illegible]. అనుక్తమన్యతో గ్రాహ్యం తదనుక్తస్యకారస్య విశ్రాథవతి పాణినిః, అనే తెలుగు వ్యాకర్తల సూచన మేరకు 'జరత్' అనే శతృంతాన్ని తదర్థాన్ని మనం వివరంగా గ్రహించందే ఈ సంద ర్భంలో శతృంత ప్రయోగ విశేషాన్ని తెలుసుకోలేం. సంస్కృతంలో లట్ అనే దానికి బదులుగా అంటే వర్తమానార్థంలో మాత్రమేకాక లక్షణార్థంలోనూ హేత్వర్థంలోనూ శతృంతాలు ప్రయుక్తాలవుతాయని 'లక్షణ హేత్వోః క్రియా యాః, 8-2-126 అనే సూత్రం చెబుతుంది. ఈ సూత్రార్థాన్ని జరద్వేశ్య మొదలైన తెలుగు కవిప్రయుక్తాలైన ప్రయోగాల విషయంలో సమన్వయం గావించకుంటే అర్థం కుదరదు. లక్షణార్థాన్ని పై ప్రయోగంలో సమన్వయిస్తే ముదిమి శరీరావయవాల్లో పొడసూపిన వేశ్య అని గ్రహించగలం. మన ప్రాచీన కవులందరూ సంస్కృతంలో సిద్ధహస్త గొప్ప పరిశ్రమచేసి పాండిత్యాన్ని పొందినవారు. వారు తమ తమ రచనల్లో సంస్కృత వ్యాకరణాదుల్లో తమ కున్న పరిచయాన్ని నొక్కి వక్కాణించారు

నన్నయ సంస్కృతంలో కవిత్వం రాయగల శక్తిమంతుడు. ఆయన రాసిన సంస్కృత కవిత్వం జనుల ఆదరణ పొందటమేగాక పండితుల ప్రశంసకు ఆకరమైనదని 'ఉభయ భాషాకావ్య రచన [illegible] 1-1-9, మాట వ్యక్తం చేస్తుంది. నన్నయ రాసిన తెలుగు భారతంలో సంస్కృతచ్ఛాయ ఉంది. దీని కాయన కాభాషలోగల పరిచయం [illegible] నన్నయప్రయుక్త వాక్యాలు బహువ్రీహులు ఆయన కాంధ్ర భాషతోగల సంబంధాన్ని వ్యక్తం చేస్తాయి.

ఆరాళకుంతల విభాసిని కుమారి	1-7-20
త్రిభువన పావనియైన ఇప్పరమమూర్తి	1-7-42
వసుధ [illegible]	1-8-82
పు[illegible] శలినియనగు జరితం జూచి	1-8-810
కురిపతికిన్ యుధిష్ఠిరునకు న్సకలక్షితిపాల సేవ్యసుస్థిర [illegible]	2-1-85
వల్కలాజిన ధరణిం జేసి ధర్మచారిణి దోడ్కొనిచని	3-2-391

మొదలైన ప్రయోగాలు సంస్కృత విధేయాలు. విశేషణ విశేష్యాలకు లింగ వచన విభక్తులు తుల్యంగా ఉండటం సంస్కృత భాషలో అతి [illegible]ంశం. ఇది తెలుగు కవిత్వంలో గూడ పాటించారు. ఇలాంటి ప్రయోగాలింకా నన్నయ భారత భాగంలోనే [illegible] విస్తరభీతివల్ల ఇంతే ఇచ్చాను. ఈ సందర్భంలో విశేషణ విశేష్యాలకు సామ్యం కుదరని ప్రయోగం ఒకటి నన్నయ భారతంలో లభించింది. [illegible] 3-3-110 అనే దా ప్రయోగం. కుసుమాలు విశేష్యం సుగంధులు విశేషణం. సుగంధి అనే దానికి బహువచన రూపం [illegible] సుగంధి పుం లింగం కుసుమము నపుంసక లింగం. ఈ ప్రయోగంలో వచనం విషయంలో సామ్యమున్నప్పటికీ లింగం విషయంలో పోలికలేదు. ఇది అనూదానంగా నన్నయ పాటించిన మార్గానికి బాధకం. ఇలాంటి భేదాలను తిక్కన [illegible] లేదు. ఆయన జాత్యముగా నందున సంస్కృతాన్ని వాడరాదు. వాడితే సంస్కృతంలోవలే లింగ వచనాదుల సామ్యాన్ని విశేషణ విశేష్యాల్లో పాటించి తీరాలనే తలంపున్నట్లు ఆయన నిర్వచనోత్తర [illegible] గావించిన భాషాయిక [illegible] మనం గ్రహింపగలం.

సంస్కృత శబ్దాన్ని తెలుగు నుడిలో విశేషణంగా ప్రయోగిస్తే ఆవిశేషణ విశేష్యాలు లింగవచనాల్లో భేదించటాన్ని పండితు [illegible]

అలవడ సంస్కృత శబ్దము, తెలుగుబడి విశేషణంబు లేటపడంగా
పలుకునెడ లింగవచనంబుల భేదింపమికి మెచ్చు బుధజనుడు

ని. ఉ రా. 1-14 అనే పద్యం వ్యక్తం చేస్తుంది. పై నన్నయ ప్రయోగమయిన 'అతి సుగంధులయిన [illegible] ' అనే వాక్యంలో విశేషణ విశేష్యాలు లింగం విషయమై భేదించటాన్ని తిక్కన అంగీకరించలేదు. ఈ విధమైన సన్నివేశాలు రాకుండ తెలుగుధోరణిలో రచన సాగించాలి, అలా కాకుండ ఇలాంటి సందర్భాలను ప్రవేశింపజేస్తే తత్సంబంధి సంస్కృత భాషా మర్యాదను పాటించాలి ఈ మర్యాద విజాతీయము. తెలుగునకు జాత్యముగాదు. అందువల్ల తాను అట్టి రచన కుద్యమించనని తిక్కన చెప్పుకున్నారు. తిక్కనలో ఇలాంటివి చాల తక్కువ. భూదారినిర్జరకాంత 4-2-128 అనేటప్పుడు దారిణీ అని లేదు. అసత్య సంవాదిని సుధేష్ణ 4-2-160 అనేటప్పుడు విశేషణ విశేష్యాల్లో [illegible] పాటించాడు. ఇవి తిక్కన ప్రయోగాలో లేక లేఖకపాఠకాదుల మార్పులు చేర్పులవల్ల గలిగినవో తెలియదు. మొత్తంమీద జాత్యముగాని సంస్కృత విధేయతను తిక్కన నిరాకరించాడు. వాక్యనిర్మాణాదుల్లో సంస్కృత విధేయతను నిరాకరించినా తత్సమ పదాలను తిక్కన వాడుక చేశాడు. ఈ విషయంలో గూడ ఈయన నన్నయ యంత విస్తృతపదాలను ప్రయోగించలేదు. నన్నయ ప్రయోగించిన సంస్కృత పదాలు పాల్కురికి సోమనాధునకు వెగటు [illegible]యి. సంస్కృత భూయిష్ఠరచన సర్వసామాన్యం గాదని పండితులకు మాత్రమే వేద్యమని పాల్కురికి చెప్పిన సందర్భంలో ఆయన దృష్టిలో నన్నయ భారతం [illegible] గ్రహింపగలం.

నన్నయ [illegible] సంస్కృత విధేయరచన, దాన్ని పాల్కురికి [illegible] సంస్కృత భూయిష్ఠరచన తనకభిమతం గాకున్నా ఆమార్గంలో [illegible]రు లింగవచనములు విశేషణ విశేష్యాల్లో సామ్యతగలిగి ఉండాలని తిక్కన అభిప్రాయపడ్డారు.

అనంతర కాలంలో ఎఱ్ఱన తద్రచనయగా అరణ్యపర్వశేషాన్ని పూరించి నన్నయ మార్గాన్ని సంస్కృత విధేయతను పునరుద్ధరించాడు. ఈయన హరివంశాదుల్లో గూడ సంస్కృత విధేయతగలదని 'అశేష చిక్కులుందనరె ప్రసన్నలై, హరివంశ 4-77 ఇత్యాది ప్రయోగాలు సువెదితంగావిస్తున్నాయి. ఇలాంటి ప్రయోగ విశేషాలను గుర్తించి తత్పరిశీలన గావించటానికి బదులుగా

నన్నయ సంస్కృతంలో కవిత్వం రాయగల శక్తిమంతుడు. ఆయన రాసిన సంస్కృత కవిత్వం జనుల ఆదరణ పొందటమేగాక పండితుల ప్రశంసకు ఆకరమైనదని 'ఉభయ భాషాకావ్య రచనాభిశోభితుడనే, 1-1-9, మాట వ్యక్తం చేస్తుంది. నన్నయ రాసిన తెలుగు భారతంలో సంస్కృతచ్ఛాయ ఉంది. దీని కాయన కాభాషలోగల పరిచయం మూలకారణం నన్నయప్రయుక్త వాక్యాలు బహుప్రీహులు ఆయన కాంధ్ర భాషతోగల సంబంధాన్ని వ్యక్తం చేస్తాయి.

ఆరాళకుంతల విభాసిని కుమారి	1-7-20
త్రిభువన పావనియైన ఇప్పరమమూర్తి	1-7-42
వసుధ	1-8-82
పుగ్రసా కలినియునగు జరితం జూచి	1-8-810
కురిపతికిన్ స్సకలక్షితిపాల సేవ్యసుస్థిర	
విభవాభిరాముసకు	2-1-95
వల్కలాజిన ధరణిం జేసి ధర్మచారిణి దోద్కానిచని	8-2-881

మొదలైన ప్రయోగాలు సంస్కృత విధేయాలు. విశేషణ విశేష్యాలకు లింగ వచన విభక్తులు తుల్యంగా ఉండటం సంస్కృత భాషలో అతి సం... ఇది తెలుగు కవిత్వంలో గూడ పాటించారు. ఇలాంటి ప్రయోగాలింకా నన్నయ భారత భాగంలోనే ... విస్తరభీతివల్ల ఇంతే ఇచ్చాను. ఈ సంద ర్భంలో విశేషణ విశేష్యాలకు సామ్యం కుదరని ప్రయోగం ఒకటి నన్నయ భారతంలో లభించింది. ... 8-8-110 అనే దా ప్రయోగం. కుసుమాలు విశేష్యం సుగంధులు విశేషణం. సుగంధి అనే దానికి బహువచన రూపం సుగంధులనేది. సుగంధి పుం లింగం కుసుమము నపుంసక లింగం ఈ ప్రయోగంలో వచనం విషయంలో సామ్యమున్నప్పటికీ లింగం విషయంలో పోలికలేదు. ఇది అనూచానంగా నన్నయ పాటించిన మార్గానికి బాధకం. ఇలాంటి భేదాలను తిక్కన ... లేదు ఆయన జాత్యముగా నందున సంస్కృతాన్ని వాడరాదు. వాడితే సంస్కృతంలోవలే లింగ వచనాదుల సామ్యాన్ని విశేషణ విశేష్యాల్లో పాటించి తీరాలనే తలంపున్నట్లు ఆయన నిర్వచనోత్తర ... గావించిన భాషాయిక సిద్ధాంతాలవల్ల మనం గ్రహింపగలం.

సంస్కృత శబ్దాన్ని తెలుగు నుడిలో విశేషణంగా ప్రయోగిస్తే అవిశే షణ విశేష్యాలు లింగవచనాల్లో భేదించటాన్ని పండితు ...

అలవడ సంస్కృత శబ్దము, తెలుగుబడి విశేషణంబు తేటపడంగా
పలుకునెడ లింగవచనంబుల భేదింపమికి మెచ్చు బుధజనుడు

ని. ఉ రా. 1-14 అనే పద్యం వ్యక్తం చేస్తుంది. పై నన్నయ ప్రయోగమయిన 'అతి సుగంధులయిన [illegible]' అనే వాక్యంలో విశేషణ విశేష్యాలు లింగం విషయమై భేదించటాన్ని తిక్కన అంగీకరించలేదు. ఈ విధమైన సన్నివేశాలు రాకుండ తెలుగుధోరణిలో రచన సాగించాలి. అలా కాకుండ ఇలాంటి సందర్భాలను ప్రవేశింపజేస్తే తత్సంబంధి సంస్కృత భాషా మర్యాదను పాటించాలి. ఈ మర్యాద [illegible] తెలుగునకు జాత్యముగాదు. అందువల్ల తాను అట్టి రచన కుద్యమించనని తిక్కన చెప్పుకున్నాడు. తిక్కనలో ఇలాంటివి చాల తక్కువ. భూచారినిర్జరకాంత 4-2-128 [illegible] ధారిణి అని లేదు. అసత్య సంవాదిని సుధేష్ణ 4-2-160 అనేటప్పుడు విశేషణ విశేష్యాల్లో [illegible] పాటించారు. ఇవి తిక్కన ప్రయోగాలో లేక లేఖకపాఠబాధముల మార్పులు చేర్పులువల్ల గలిగినవో తెలియదు. మొత్తంమీద జాత్యముగాని సంస్కృత విధేయతను తిక్కన నిరాకరించారు. వాక్యనిర్మాణాదుల్లో సంస్కృత విధేయతను నిరాకరించినా తత్సమ పదాలను తిక్కన వాడుక చేశాడు. ఈ విషయంలో గూడ ఈయన నన్నయ యంత విస్తృతపదాలను ప్రయోగించలేదు. నన్నయ ప్ర[illegible] సంస్కృత పదాలు పాల్కురికి సోమనాధునకు వెగటు [illegible] సంస్కృత భూయిష్ఠరచన సర్వసామాన్యం గాదనీ పండితులకు మాత్రమే వేద్యమని పాల్కురికి చెప్పిన సందర్భంలో ఆయన దృష్టిలో నన్నయ భారతం [illegible] గ్రహింపగలం.

నన్నయ ప్రవేశింపజేసిన సంస్కృత విధేయరచన, దాన్ని పాల్కురికి [illegible], సంస్కృత భూయిష్ఠరచన తనకభిమతం గాకున్నా ఆమార్గంలో [illegible] లింగవచనములు విశేషణ విశేష్యాల్లో సా[illegible]రగలిగి ఉండాలని తిక్కన అభిప్రాయపడ్డారు.

అనంతర కాలంలో ఎఱ్ఱన తద్రచనయగా అరణ్యపర్వశేషాన్ని పూరించి నన్నయ మార్గాన్ని సంస్కృత విధేయతను పునరుద్ధరించాడు. ఈయన హరివంశాదుల్లో గూడ సంస్కృత విధేయతగలదని 'అశేష దిక్కులుందనరె ప్రసన్నలై, హరివంశ 4-77 ఇత్యాది ప్రయోగాలు సువిదితంగావిస్తున్నాయి. ఇలాంటి ప్రయోగ విశేషాలను గుర్తించి తత్పరిశీలన గావించటానికి బదులుగా

ఏ . . లను స్వయంగా మనపాఠక లేదా లేఖకులు కల్పిస్తుంటారు ఇది భాషకు కవి భావనకు తీరని అపకారం అని వారు గుర్తించిగూడ ఈ విధంగా చేస్తారు. పై ఎత్తిన ప్రయోగంలో దిక్కులు అంటానికి మారుగ 'దిక్కులం' అని పాఠాంతరం గల్పితము. దీనివల్ల ఆ వాక్యంలో విశేషణ విశేష్యత పోతుంది. ఇది మనవా రనూచానంగా భాషకు ప్రాచీన కవిప్రయోగాలకు చేస్తున్న అన్యాయం.

తరువాతి కాలంలో వెలసిన భాస్కర, రంగనాథ రామాయణాల్లో భాస్కర . . . సంస్కృత భూయిష్ఠరచనకు సుముఖంగా ఉందని 'అక్క' అనే తెలుగు మాట తుల్యార్థకం సంస్కృతంలో లేనందున 'అగ్రభగిని' (భాస్కర. బాల 341) ఇత్యాదులను గల్పించి ప్రయోగించాడు ఈ విధమైన సంస్కృతీకరణం రంగనాథ రామాయణంలో లేదు. మరియు సంస్కృత పద . . . న పదాల కాంద్రీకరణ ప్రయత్నం ఇందగపడుతుంది. అపశకునములు, అంటానికి మారుగ పోలని శకునములని, రంగనాథ . . . ర్త ప్రయోగించాడు. 'అప' అనేది సంస్కృతంలో ఉపసర్గ. దీనికి పర్యాయంగా వ్యతిరేక త్పవర్థకార్థకమైన 'నిట్' అనేదాన్ని 'పోలు' అనే ధాతువునకు పరంగా చేసి 'పోలని' అనే రూపాన్ని గల్పించాడని గ్రహింపగలము. 'వ్యతిరేక తువర్థకార్థంబున నిట్ యగు' (బాల. క్రియా 47)

అనంతర కాలంలో శృం . ర శాకుంతలకర్త పినవీరన గూడ సంస్కృత విధేయమతి . నని ఆయన ప్రయోగించిన తీరునుబట్టి చెప్పగలం. 'ఆర్వేలనియోగి' అనే తెలుగు మాటను షట్సహస్రకులమని పినవీరన సంస్కృతీకరించి శృంగార శాకుంతలం (1-29) లో ప్రయోగించటం గుర్తించాలి. ఇంతేగాక 'అచతుర్వదనో బ్రహ్మా - ద్విబాహురపరోహరిః' అఫాలలోచన శ్శంభుః - ఇత్యాది సంస్కృత శ్లోకార్థాన్ని క్రింది విధంగా సంస్కృతంలోనే ఘటించి 'అచతురానన పద్మజుండు' శృం. శా. 4-188.

అచతుర్భుజ చక్రపాణి శృం శా. 4-188
అనిటలాక్ష శంకరుండు ,,

ఇత్యాదిగ రచించి తనకు సంస్కృతంలో గల శక్తిని దృఢీకరించియున్నారు.

తరువాతివాడైన శ్రీనాథుడు సంస్కృత ప్రాకృత శౌరసేనీ భాషలను చదవటమేగాక పాతంజల మహాభాష్యాన్ని కూలంకషంగా తరిచి చూచిన మనీషి. ఈయన సంస్కృత [illegible] 'వందేతమాం' శృంగారనైషధ 4-188 మొదలైన ప్రయోగవిశేషాలనేగాక జిసిధాత్వర్థంబు, భుజక్రియ ఇత్యాదిగ సంస్కృత ధాతువులను గూడ ప్రయోగించి అతని యభిరుచి సంస్కృత [illegible] వ్యక్తం గావించాడు. 'ధూమ' అనేదానికి మతుబర్థంలో 'ల' అనేదాన్ని చేర్చి 'ధూమల' (నైషధం 8-41) అనే దాన్నాయన ప్రయోగించి సంస్కృత విధేయతను వ్యక్తం చేశాడు. దీనికి వ్యాకరణం [illegible] దు. 'అధ్యక్ష' మొదలయిన సంస్కృత నామాలకించు చేర్చి నూత్న తత్సమ ధాతు నిష్పత్తికీయన దోహదం గావించాడు. ఇదంత ఈయనకుగల సంస్కృత విధేయతను వ్యక్తం చేస్తుంది. 'పంటాన్వయ' కాశీఖండ 1-25, ఇత్యాదిగ ఆంధ్ర సంస్కృతాల మధ్య సంస్కృత భాషా విధేయంగా సంధి చేయటం శ్రీనాథునకు సంస్కృత విధేయత గలదనుటను వ్యక్తం చేస్తుంది.

శయించు కాశీఖండ 8-106

అశ్రవణుండు, అఘ్రాణుండు, అనంఘ్రి, అలోచనుడు, అరసజ్ఞుడు- కాశీఖండ - 8-248 నఞ్ బహువ్రీహి. తెలుగులో తక్కువగా ఉన్నాయి.

దధి తోడి చలిదిముద్దం కాశీ 4-287

దాక్షాయనితో భాసిన శంభుండు - 4-248

సంస్కృత [illegible] నేరెడుదీవి కాశీఖండ 5-185

మూలానక్షత్రం - ప్రథమ పాదము — మొదలికాలు. కాశీ 5-820

నిబదిత - శివరాత్రి మాహాత్మ్య 2-7 } తారకాది గణగణితాలు
ఆతపత్రిత - నైషధ 1-46 } గానివానిపై ఇతచ్.

అభ్రభారతి నైషధ 2-8 ఆకాశవాణి

వారిబింబిత నిజస్వచ్ఛకాంతి	నైషధ	5-5
వేల్పులకపట నాటకము	,,	5-178
గవీ - హైయంగవీనము	,,	7-187
జిసి ధాత్వర్థంబు	,,	8-52
చుళుకిత	భీమఖండ 1-100	చుళుక not in తారకాధి

దాకోరములు	,,	2-46	ఆదివృద్ధి Skt.
శతథాభిన్నంబు	,,	2-102	ప్రకారవచనేథతే -
[illegible]	,,	4-98	

ఈ విధంగా రచనా సరళి రూపొందిన తరువాత పోతన రంగం మీదకి వచ్చాడు. ఆయన ముందు వెనకలు పరిశీలించాడు. మార్గాలు రెండు ఆయన కగపడ్డాయి. కాబట్టి కొందఱికి దెనుగు గుణమగు కొందఱికిని సంస్కృతంబు గుణమగు, అని చెప్పకున్నాడు. తాను ఉభయులను సంతృప్తి పరుస్తానన్నాడు.

పురాణించి	1-7
[illegible]	1-219
ఆరాట-పోరాట-దు-[illegible] పోరాటనము	1-251
భసితశిప్రాజ్యము	1-375
క్షత్రియా భాసులు	1-466
దేవు జూడని కన్నులు కేకి పింఛాక్షులు	2-50
విన్యసించు	2-54
వాశ్చరము (మునలి)	2-148
నూపురిత	3-541
వినుత వినూత్న నూపురిత వేదములు	పై.
ముత్తికంటె గరిష్ఠంబు	3-877
యోగనిద్రాళువు	3-1015
హేమ కశిపుండు	4-595
తపస్వరి	4-684
దోషాటకు లేంద్ర కుమారుడు (ప్రహ్లాద)	7-209
కుయ్యో మొఱ్ఱో	8-219, 8-340
విధివత్ప్రకారము	4-949
మనసించు	8-488, 10. పూ. 848
కొలుకుట [illegible]ంటె తుచ్ఛతరము	10 పూ, 1770
[illegible]	10-ఉత్తర 719 జరాసంధుడు
జరాతనూభవుడు ,,	795 ,,

నూత్నధాతువులు (మానసించు) నూత్న పదబంధాల కల్పన (జరా తనయుడు, జరాతనూభవుడు) మొదలైన విధానాల్లో పోతన తనకు గల సంస్కృత విధేయతను చూపుకున్నాడు. అంతేగాక తెలుగులో ప్రసిద్ధాలైన బూదిదలో పన్నీరు (భసితక్షిప్తాజ్యము) నెమలికన్ను (కేకిపింఛాక్షులు) పదబంధాలను సంస్కృతీకరించి తెలుగుపై తనకున్న యభినివేశాన్ని వ్యక్తీకరించాడు. సంస్కృత ఫక్కీవేరు తెలుగు ధోరణివేరనే భావం సుదృఢంగా ఈనాటికి ఏర్పాటయినది. ఈ కాలంలో వెలసిన పొన్నికంటి తెలగన మొదలైనవారు రచించిన యయాతి చరిత్ర మొదలైన గ్రంథాలచ్చ తెలుగు వ్యక్తినామాలు దప్ప తక్కిన పదాలన్నీ తెలుగుమాటలే. కాని సంస్కృత ఫక్కీలో రచన సాగించినవారు వ్యక్తినామాల విషయంలో గూడ [illegible] చేసి విష్ణుచిత్తుణ్ణి, హరిచిత్తుడుగా హస్తినాపురాన్ని నాగపుర, ఇభపురంగా మార్చారు. కాళహస్తిని కాళద్విపముగ మార్చారు. అచ్చతెనుగు కావ్యాల్లో సంస్కృత పదబంధాలకు తెలుగుసేత గనబడుతుంది. ఇందీప్రక్రియ బాహుళ్యాన్ని వహించి ఉంది. సంస్కృతాంధ్ర పద్ధతిలో రచనలు చేసిన గ్రంథాల్లో ఈ ప్రక్రియ విరళంగా ఉంది. తెలుగులో కావ్యరచన సాగించిన కొందరు సందర్భానుసారంగా సంస్కృత సమాసాలను తెనిగించి [illegible]. త్రినేత్రకు ముక్కంటి, అనిన్నీ, వాతాంధస్, అంటే గాలిమేతరి అనీ అజాగళ స్తనమంటే మేకయరితిత్తన్నసీ [illegible].

ఈ ప్రక్రియనే అచ్చ తెనుగు కవు లనుసరించారు. వ్యక్తిస్థల నామాల ననువదిస్తే స్పష్టత లోపిస్తుందనే దృష్టితో ఈ పనికి మాత్రం వారు [illegible]. ఈ యంశాన్ని వారు గ్రంథారంభంలో చెప్పుకున్నారు. అచ్చతెనుగు కావ్యరచనతో తెలుగు రచన విధానం రూపొందింది. [illegible] ఈ [illegible] వారి రచనా సంప్రదాయం సంస్కృత విధేయంగా సాగిందని నిష్కర్షగ చెప్పగలం. పోతన తరువాత తెనాలి రామకృష్ణుడు సంస్కృతాన్ని తెలుగు చేయనూ తెలుగును సంస్కృతంగా తీర్చిదిద్దనూ దక్షతగలవాడని ప్రశం[illegible]డు. తన్ను గూర్చి తాను పాండురంగ మాహాత్మ్యం (1-28) లో ఈ విధంగా చెప్పుకున్నాడు.

తగ సంస్కృతము తెనుగుగ జేయ దెనుగు సం
సత్కృతముగ, జేయను జతురమతిని (పాండు 1-28)

ఈ యంశాల్లో పాండురంగ విభుని సామర్థ్యం ఎలాంటిదో పరిశీలించాలి.

రాజార్ధ కిరీట పూర్ణరాజనిభాస్య (పార్వతి)	1-55
శబ్దసహ మృగయువ యుగళము	1-131
నిష్కాలగళుడు, నిర్వ్యవతి గాత్రుడు, నిర్నిట లేక్షణుడు నిర్వ్యాళ [illegible]	1-193

ఇత్యాదుల్లో వ్యతిరేకార్థకాన్ని నిర్‌తో సాధించి ఈ ప్రయోగకల్పనంలో ఈ కవి చూపిన నేర్పు ప్రశంసనీయము (Ref. Negation).

అక్షికౌక్షేయుడు		1-156
తారావిటార్ధమౌళి		1-180
తారాకమనార్ధమౌళి		1-209
కౌస్తుభోదర్చిరాభిరామ కంధరుడు		2-21
అంభోరుహభ్రూణుడు		2-159
అనర్చితత దితరుడు		4-55
పయోజాత సూతి		4-62
విష్ణుపదవలగ్న (విష్ణుపద = శూన్య)		4-205
[illegible] ర్ధ [illegible] శిఖావతంసము		4-219
శశశాబక శృంగము (కుందేటి కొమ్ము)		5-72
ఖఖరక్షోహరుడు	ఉద్భటారాధ్య చరిత్ర	1-20
చంద్రధరు మందిరము	,,	2-165
నేత్ర కర్ణేశతల్పాళుగుడు	,,	3-28
దివిషన్నదీ మకుటుడు	,,	9-95
కాకోదర రాజహారుడు	,,	9-96
సాగర కాంచీకాంతుడు	,,	9-188

ఇన్ని వినూత్న పదబంధాలను సంస్కృతంలో ఈ కవి కల్పించాడు. తెలుగు పదబంధాల [illegible] గూడ ఈయనలో ఉంది. అపూర్వ పదబంధ ప్రయోగంలో ఈయన ఘనత ఆనాడే కవి పండిత లోకంలో వ్యాప్తిగాంచిందని తెలుస్తుంది. ఈయనకు సమకాలికుడు ఈయనలాగానే శైవ పారమ్యాన్ని ప్రద [illegible] అష్టదిగ్గజ కవుల్లో [illegible] ధూర్జటి, కవిత్వంలో ఈ పద బంధాల ఛాయలున్నాయి. ఇది వీరి స్పర్ధవల్ల వృద్ధిగాంచిన విద్యగా గుర్తించాలి.

ఇందు ఎవరికి వారు అనుకరింప యత్నించారని సులభంగా చెప్పలేం. ఈ విష యంలో మరికొంత పరిశోధన సాగాలి. మనవారీ గ్రంథాలనన్నింటినీ పరిశీలించి చాలా పట్టాలను పొందారు. కాని ఈ విషయం వారికి చర్చనీయంగా తోచలేదు. వారిది ఉపరిశోధన. సంస్కృత ప్రయోగాల దృష్టిలో ఈ వాఙ్మయాన్నిమూ లాగ్రంగ పరిశోధించితే మంచి విశేషాలనీ కవుల విషయంలో తెలుసుకోగలుగుతా మని మనం నిష్కర్షగ చెప్పగలం శివుణి నేత్రకర్ణేశతల్పాశుగుడు అని ఉద్భటా రాధ్య (8-28) అని తెనాలి రామకృష్ణుడు ప్రయోగించాడని చెప్పుకున్నాం. ధూర్జటి తన కాళహస్తి మాహాత్మ్యంలో (1-58) ఈ యర్థాన్ని కొత్త పద బంధంతో వ్యక్తంగావిం ~ ~ ~ న్నాడు.

ఫణి గ్రామణీశయ్యాస్త్రిండు-కాళహస్తి మాహాత్మ్యం 1-58 అనేదీ పద బంధం. ఈ రెండు ~ ~ ~ ~ విష్ణువు ఎవ్వనికి ఆయుధముగ గలడో ఆతడనేది వివక్షితార్థం. త్రిపురాసుర సంహారంలో శివునకు భూమిరథంగా సూర్యచంద్రులు రథచక్రాలుగా మేరువు ధనుస్సుగా విష్ణువు బాణముగా సహక రించినట్లు చెబుతారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కల్పితమైన దీసమాస ద్వయము. తారావిటార్థమౌళి (1-180) తారాకమనార్థమౌళి (1-209) అనే ~ ~ ~ ~ శివపర్యాయాలుగా పాండురంగ మాహాత్మ్యంలోనూ, ధివిషన్నదీ మకుటుడు (8-95) కాకోదరరాజహారుడు (8-96) అని ఉద్భటారాధ్య చరిత్ర లోనూ ప్రయోగించగా ధూర్జటి ఈ క్రింది సమాసాలను శివ పర్యాయంగా కాళహస్తి మాహాత్మ్యంలో ప్రయోగించాడు.

కలధౌత శిఖరాలియుడు	కాళహస్తి	1-60
హిమధామ కిరీటుడు	,,	1-120
చంద్ర[illegible]రుడు	,,	1-121
మీనాంకధ్వంసకుడు	,,	పై
హిమగభస్తిచూడామణి	,,	4-108
అంగభవభిత్	,,	4-116
కాకోలాశనుడు	,,	4-170
గోలాంగూల కేతనుడు	,,	4-179

ఈ విధంగా ఈ కవి ద్వయంలో [illegible] అహమహమిక కన బడుతుంది.

ఖా... ...్ర సంస్కృతాంధ్ర సంప్రదాయము చూచి 1-తరే సంస్కృత రచనల పద్ధతినేగాక తెలుగుకవుల్లో గల సంస్కృత ప్రధానరచనను తెలుగున కనువైన రచననూ పాటించెను అని గ్రహించాలి. సంస్కృత గ్రంథ సంప్రదాయాన్ని నూచానంగానన్నయ మొదలాంధ్ర కవులందరూ పాటించిన వారే

సంస్కృత గ్రంథ సంప్రదాయంవల్ల తెలుగు కావ్యాలకు గలిగింది మేలే. కాని సంస్కృతంలో అపి, తు, వ, హై, హి మొదలైన పదపూర మాత్ర కాలున్నాయి. అష్టాదశ పురాణాలకు కర్తయైన వ్యాసుణ్ణి చకార కుక్షి అని చెబుతారు. ఆ పురాణ రచనలో అనేకాలైన చకారాలు ప్రయు... ...యని దీని సారాంశం. తెలుగులో గూడ మరియు, వెండియు, వినన్, ఉన్ మొదలైన పాదపూరణ మాత్రకాలున్నాయి. ఛందోలబ్ధ రచనకు మనవారుద్యమించి నందున పాదపూరకాలు తప్పనిసరి అయినాయి. పాదపూరణ మాత్రం కోసం ప్రయుక్త మైనవి నిరర్థకమనే దోషంగా పరిగణిత మవుతుందని మన ...... (పాద పూరణ మాత్రం యత్తన్నిరర్థకముచ్యతే, ప్రతాపరుద్రీయ విద్యానాథ) స్పష్టంగావించియున్నారు. అయినా తెలుగు కావ్యాల్లో వీనికి ప్రాచుర్యం లేకపో లేదు. వాటిని నిరసిస్తూ తమ రచనలందిలాంటి వాటిని పరిహరిస్తామని నంది మల్లయ-ఘంట సింగయ అనే జంటకవులు తమ వరాహ పురాణం (1-8) ప్రారంభంలో పద్యపూరణంబున కాదిు కారణంబులైన సంస్కృతాంధ్ర భాషలం గల జల్లును విసర్జించి, రస పోషణ ప్రధాన శబ్దంబులుపార్జించి, అని పేర్కొన్నారు. పాదపూరకాలైనవి నీరస పదాలు రసపోషణకివి అపకర్ష గలిగిస్తాయి. సంస్కృతాంధ్ర భాషాకావ్యాల్లో ఇలాంటి వధికంగా ఉన్నాయి అలాంటి వాటిని తాము పరిహరించి రసవంతాలైన పదాలను మాత్రమే ప్రయోగిస్తామని చెప్పు కున్నందున ఆ కాలానికి పాదపూరకాలయిన పదాలు భాషలో ఎంతగా ప్రాబల్యాన్ని ... ...న్నవో చెప్పగలుగుతాం.

కావ్యంలో ప్రయుక్తమయ్యే భాషల్లో వేటిని పండితు లాదరిస్తారో వివరించే సందర్భంలో కావ్యభాషను దశవిధాలుగా వింగడించి నిరూ...ిన దు లంకా విజయమనే రావణ దమ్మీయాన్ని రచించిన పిండిప్రోలు లక్ష్మణకవియనే వాడు. 1 శబ్ద సౌష్ఠవము, 2 భావము, 3 అర్థము, 4 సంధి సంఘటన, 5 అలంకృతి, 6. వృత్తి, 7. తెన్గు, 8 సంస్కృతము, 9. చందము,

10. అన్నియు, కావ్యాన్ని పరిశీలించే[illegible] పై విభిన్న శాఖలను వేర్వేరు రచయితలు దృష్టిలో ఉం[illegible]రు. కొందరీ యన్నింటిని దృష్టిలో నుంచి కొని కావ్య ఘనతను నిర్ణయిస్తారు. (లంకావిజయము పీఠిక 60) ప్రకృత కవి మాత్రం ఎల్ల కవికోటి సంతోషించేటట్లు రచన సాగిస్తానని చెప్పుకున్నాడు. కావ్యభాషా పరిశీలనలో తెలుగు ప్రయోగాల్లో గల వైశిష్ట్యాన్ని కొందరు గుర్తిస్తారనీ మరికొందరు సంస్కృత పదాల ప్రయోగంలోగల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని కావ్యం యొక్క ఘనతను పరిశీలిస్తారని చెప్పుకున్నాడీ కవి. తెలుగు కావ్య పరిశీలనలో సంస్కృత పదాల వైవిధ్యం క్రమంగా స్థానాన్నాక్రమించిందని మనం గుర్తించదగును.

పై వానిలో శబ్దసౌష్ఠవము, సంధి, తెన్గు, సంస్కృతము కావ్యానికి బాహ్య శరీరమైన భాషకు [illegible] భావము, అర్థము, అలంకృతి అనేవి కావ్యానికి అంతర శరీరమైన భావనకు చెందినవి. వృత్తి మొదలైనవి ఉభయములు. ఇందులో [illegible]కు రెండింటికి ప్రమేయంగలదని గుర్తించాలి.

ఈ కవి 'సంస్కృత'మనే పదాన్ని ఏ యర్థంలో వాడాడు. సంస్కృత భాష తెలుగులో తత్సమ రూపంగా ప్రయుక్త[illegible] నిర్వివాదాంశం. సంస్కృత సమాసాలవల్ల ఆ భాషలో ప్రత్యేకంగా గల ధ్వనులు పంటొమ్మిది తెలుగులో చేరాయి ఈ యంశాన్నాది వ్యాకరణం నుంచీ అన్ని తెలుగు వ్యాకరణాలు అంగీకరించాయి. కాబట్టి ఈ సందర్భంలో సంస్కృతం విశేషార్థంలో ప్రయుక్తమయినదని నిర్వివాదంగా చెప్పగలం అయితే విశేష సంస్కృత ప్రయోగాలనీ కవి ప్ర[illegible]గించిన 'సంస్కృత' పదంనుంచీ మనం గ్రహించాలనుకుందాం సంస్కృత వ్యాకరణ [illegible] ధూమల, ప్రౌఢిమ, వలయిత, ద్రాఘిమ మొదలైనవని చెప్పవీలుగాదు. తెలుగువారనాదిగ సంప్రదాయంపై గౌరవభావం గలవారు. సంప్రదాయసిద్ధమైన వ్యాకరణ నియమాన్నుల్లంఘించటం ప్రత్యేక లక్షణంగా వారు ప్రతిపాదించారు. అయినా వ్యాకరణ విరుద్ధంగా ప్రయుక్తమైన వాటిని వారు [illegible] మాత్రాన ఆ విధానాన్ని ప్రతిపాదించారనలేం. కాగా వీరు ప్రయోగించిన 'సంస్కృత, అనే దాన్ని సంస్కృత భాష నాధారంగా చేసుకొని నూత్న పదబంధాల కల్పన అని తలంపనగును. ఈ తలంపు అష్టదిగ్గజాల్లో శైవక[illegible]ైన ధూర్జటి, తెనాలి రామకృష్ణడనే ఈ కవిద్వయంలో గ[illegible]

నేత్ర కర్ణే శతల్పాశుగా   ఉద్భటారాధ్య చరిత్ర   8-28
ఫణిగ్రామణీశయ్యాస్త్రిడః.   కాళహస్తిమాహాత్మ్య   1-58

ఈ రెండు సమాసాలు శివపర్యాయాలు విష్ణువును బాణంగా వాడుకున్న వాడని సమాసం. ఆదిశేషువు పాన్పుగా గల విష్ణువును బాణంగా ప్రయోగించిన వాడని [illegible] గల అర్థం. లక్ష్మణకవి తన కావ్యారంభంలో రాసుకున్న పద్యంలో 'సంస్కృత మనేపదం ఈ రీతిని వినూత్న పదబంధ పర్యవసాయి అని చెప్పదగును ఈ విధమైన రచన కవి ప్రతిభకు నికషోపలం గావటం మాత్రమేగాక సహృదయ హృదయాలకు స్పందనాన్ని గలిగిస్తుందని [illegible]. సరసతకల ఈ విధమగు రచనకు ప్రాచీనులు స్వాగతం పల్కినారని చెప్పనగును. తెలుగు కావ్యాల్లో గల పదబంధాలను మన కవులుద్దేశ పూర్వకంగా స్వప్రతిభకు నికషోపలంగా ప్రయోగించారని తలంచాలి అంటే తెలుగు కవుల సంస్కృత ప్రయోగాలు యాదృచ్ఛికాలుగావనీ ఉద్దేశపూర్వకాలనీ సారాంశం.

తెలుగు కావ్యరంగం ఉద్దేశ్య పూర్వకంగా సంస్కృత భూయిష్ఠమయి నందున తరువాత వారి క్రింది రీతిని చెప్పవలసి వచ్చినది.

తెలుగు తెలుగని యద్దానదిగుడె గాని
సంస్కృతమ్మనకన్న కష్టంబు హెచ్చు
ఒక్కదాన పరిశ్రమమ్మన జాలుదాని
కిద్దానితో రెండదు గులవలయు   శ్రవణానందము 5-58

ఆధునిక యుగానికి వై[illegible] తిరుపతి వేంకట కవుల ప్రవచనమిది. తెలుగుకు ముఖ్యంగా కావ్యాల్లో వాడుక చేస్తున్న తెలుగు సంస్కృతంతో నిత్యము అవినాభావము అయిన సంబంధాన్ని పెంపొందించుకున్నది. తెలుగును సమగ్రంగా అధ్యయనం గావించాలన్న తెలుగులో కావ్యరచనకు [illegible]న్న సంస్కృత భాషతోను వ్యాకరణంతోను పరిచయం అనివార్యం. అందువల్లనే సంస్కృతంలో రచయితగా చెలామ[illegible]ంటే ఆ భాషతో మాత్రం [illegible]న్నంత మాత్రాన సరిపోతుంది. మరి తెలుగు కవితకు సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం గావాలి. ఉభయభాషా ప్రావీణ్యం లేకుంటే తెలుగు రచన సాగదు సంస్కృతాంధ్రాల సంబంధం తీయని ఆంధ్ర భాషకు రూపుదిద్దరాదనీ, సంస్కృత పదాలు తెలుగు కావ్యభాషలో ప్రయుక్తాలై

ప్రౌఢతను ఆంధ్రానికాపాదిస్తున్నాయనీ (తెలుగుల సంస్కృతంబునకు దీయని చుట్టము సంస్కృతం బోయా-తెనుగున గల్పుకున్న యెడదపి జనింపదు జప్ప నౌను గుంటూరి సీస-4) తిరుపతి వేంకట కవులు చెప్పారు. 'సంస్కృత గ్రంథ వాసనయె లేకున్నదో తెలుగుగాదది పెద్ద తెగులుగాని గుంటూరి సీస పుట 88, అని తిరుపతి కవులు తమ యభిప్రాయాన్ని ప్రకటించియున్నారు అంతేగాక.

"ఆది భాషయందు నంతోయింతో ప్రవేశ
మబ్బకున్న వారి కందరికిని
వందనం బొనర్తు యెందుకందురయేని
తెలుగునందు మీరు దిగకుడనుచు,

నానారాజ సందర్శనము, ఉత్తరార్థము 904, అని మన కవులు చెప్పియుండిరి కావ్యాలంకార చూడామణిలో విన్నకోట పెద్దన సంస్కృత పదాలు దర్భముళ్ళలాగా తెలుగు పాఠకులకు బాధాకరంగా ఉన్నాయని చెప్పుకొన్నట్లు తెలియును. [illegible] తెలుగు రచనలు సంస్కృత భాషకు తల ఒగ్గాయి. అచ్చతెనుగు ప్రక్రియ ఈ విధానానికి విరుద్ధంగా సాగినప్పటికీ క్రమంగా ఈ రచనలు పండితాదరపాత్రం [illegible] ఈ రచనలంతగా పరస పారనాదుల్లో ప్రాధాన్యాన్ని పొందలేకపోయాయనే విషయం మనకు తెలుసు. దేశభాషయయిన తెలుగు జగన్మాత్రైక కారణమనీ [illegible] పరిసర భాషలు ప్రభావంవల్ల ఆ భాష తన ప్రభావాన్ని కోల్పోయిందనీ విశ్వనాథవారు 'నీచ భాషాక్లిశ్యమానావస్థయై జగన్మాత్రైక రహితమైన దేశభాషయుం బోలె. ఇంద్రజిత్ఖండము 958 చెప్పియున్నారు. అశోకవనంలో రాక్షస గణపరివృతయైన సీతకు దేశభాషకు పోలిక, నీచభాషలకు రాక్షస గణంతో సామ్యాన్ని విశ్వనాథ వారి సందర్భంలో [illegible] తెలుస్తుంది విశ్వనాథవారి రచన సంస్కృత బహుళంగా ఉంది. అన్య భాషలయిన ఆంగ్లాదుల ప్రభావం ఆయన రచనల్లో లేదు. తెలుగు సంస్కృతంతో కలసి సర్వోత్కృష్టంగా ప్రకాశిస్తుందని వీరు తలంచారని చెప్పగలం.

నవీన యుగంలో కవులు ఛందో బందోబస్తులను నిరసించారే గాని సంస్కృత భూయిష్ఠమైన ఆంధ్రాన్నాదరించారు [illegible] కవుల రచనల్లో కన్న ఈనాటి వారి రచనల్లో సంస్కృతం అధికంగా ప్రయుక్తమైంది. 'మహాప్రస్థానం' అనే నామకరణం నుంచి భిక్షువర్షీయసి మొదలయిన శీర్షికల

వరకు అంతా సంస్కృత భూయిష్ఠమే. అల్లసాని పెద్దనార్యుడు అడిగిన నిరుపహతిస్థలేత్యాదులు అనవసరం. సదాకృతిః ప్రభవతి అని చెప్పిన శ్రీ శ్రీ తన రచనలో సంస్కృత పదాలనేగాక సంస్కృత సమాసాలను వాక్యాలను గూడ ప్రయోగించాడని తెలుస్తుంది.

శాస్త్రగ్రంథ [illegible] ప్రయత్నంలో పారిభాషిక పదాలు ప్రధాన సమస్య అవుతుంది. వీటిని తెనిగించే ప్రయత్నం కొంత జరిగింది. ఈ విధానంలో సంస్కృతాన్ని మనం ఎక్కువగా వాడుక చేస్తున్నాం.

ఈనాటి పత్రికల్లో సంస్కృత పదాల నధికంగా వాడటమేగాక విభిన్న భాషా పదాల మధ్య సంస్కృత సంధిని వాడటం అతి సామాన్యాంశం అయిపోయింది. పూర్వపదం హలంతమైనా అకారేతర [illegible]తు ఇతర మొదలైన పదాలు పరంగా ఉన్నపుడు రాదగని గుణసంధి రావటంగలదు.

నాటికీ నేటికి తెలుగు సంస్కృత ప్రభావానికి లోనై ఉంది. నాటి వారు సంస్కృత పండితులు. ఈనాడు సంస్కృత అధ్యయనం తగ్గిపోయింది. అందువల్ల ఈ గ్రంథంలో సూచించినట్లు తెలుగులో ప్రవేశించిన సంస్కృత సుప్తిఙంతాలకు సంధి సమాసాదులకు, కృత్తద్ధి[illegible]తు వాక్యరచనకు [illegible] వివరాలను గుర్తిస్తే తెలుగువారు తమ కవసరమైన సంస్కృతాన్ని గ్రహించగలరని చెప్పదగును.

ధ్వన్యుక్తాల విషయంలో సంస్కృత సంప్రదాయం చాల అధికంగా ఉంది. తరతమాంతాలు తమ ప్రత్యేకతను కోల్పోయాయి.

కృత్తద్ధి[illegible]ల్లో తెలుగు కవులు చూపిన గౌరవ వ్యక్త[illegible]గా చెప్పగలం.

తెలుగులో ప్రయుక్తాలయిన సంస్కృత భాషావిశేషాలను ఆధారంగా చేసుకు నిర్మించిన ఈ గ్రంథం తెలుగువారికి సుగమంగా ఉంటుందని నిష్కర్షగా చెప్పవచ్చును

నేటి పత్రికల్లో రేడియోల్లో సినిమా రంగంలో ప్రయోగించే సంస్కృతాన్ని తెలుగులో రచితాలైన శాస్త్రగ్రంథాల్లో గల సంస్కృత భాషా మర్యాదలను వివరించే గ్రంథాన్ని నేనచిరకాలంలో రచించి ప్రకటించగలనని నమ్ముతున్నాను.

సంప్రదించిన గ్రంథా లసంఖ్యాకం ఉన్నందున వాటిని భాషాపరంగా వింగడించి [illegible] చేర్చే ప్రయత్నం విరమించుకున్నాను.

ఆంధ్ర మహాభారతంలో నుంచి గ్రహించిన ఉదాహరణాలకు ఇచ్చిన మూడు సంఖ్యలో మొదటిది పర్వాన్ని, రెండోది ఆశ్వాసాన్ని, మూడోది పద/గద్య సంఖ్యను తెలియజేస్[illegible] [illegible] సూత్రాల కిచ్చిన సంఖ్యలో మొదటిది అధ్యాయాన్ని రెండోది పాదాన్ని మూడోది సూత్రసంఖ్యను తెలియజేస్తుంది.

తక్కిన గ్రంథాలకు [illegible] ప్రయోగాలలో మొదటి సంఖ్య ఆశ్వాసకాండను రెండోది [illegible] తెలియజేస్తుంది.

ద్విపద గ్రంథాల్లో పద్యసంఖ్యను నిర్ణయించటం దుర్లభంగాన అందులో పుటను మాత్రం ఇచ్చాను.

విషమోఽపి విగాహ్యతేనయః కృతతీర్థః పయసామివాశయః
సతుతత్ర విశేషదుర్లభస్సదుపన్యస్యతి కృత్యవర్త్మయః
—'భారవి'

కర్నూలు
10-4-86

బుధజనవిధేయుడు
జాస్తి సూర్యనారాయణ

విషయ సూచిక



ధాతుపాఠం

నన్నయ మొదలు నేటివరకు తెలుగులో కవిత్వం వ్రాసే వాళ్ళందరూ అంతో ఇంతో సంస్కృత గంధం అబ్బినవాళ్ళే. వెనకటివాళ్ళు ప్రత్యేకించి సంస్కృతాన్ని చదివారు. వాళ్ళు సంస్కృత కావ్యాలనే గాక ఆ భాషకున్న వ్యాకరణాన్ని గూడ పఠించారు. అంతేగాక వ్యాకరణంపై వచ్చిన వ్యాఖ్యాన గ్రంథాల్ని గూడ వాళ్ళు చదివారు. అష్టాధ్యాయి పాణినిరచితం. ఇది ప్రధాన వ్యాకరణ గ్రంథం. దీనిపైన మహాభాష్యం అనే వ్యాఖ్యానం వెలసింది. సూత్ర [illegible] ఆక్షేపణల నూహించుకొని వాటికి సమాధానాన్ని చెప్పే రీతిలో నడిచే వ్యాఖ్యను భాష్యమంటాము. (ఆక్షేప సమాధానపరో గ్రంథో భాష్యమ్) మహాభాష్యంలో సాగిన చర్చ ఈకోవకు చెందింది. సూత్రార్థాలను వివరించే ప్రయత్నంతో సాగిన వ్యాఖ్య కాశికావృత్తి. (సూత్రార్థ ప్రధానో గ్రంథో వృత్తిః) ప్రాచీనాంధ్ర కవిపండితు లీవృత్తిని గూడ పఠించారు. ఈనాడు పఠన పాఠ నాల్లో బహుళ ప్రచారాన్ని పొందిన వైయాకరణ సిద్ధాంతకౌముది 16వ శతాబ్దం తరువాత వచ్చింది. దీని రచన వృత్తిని పోలి ఉంటుంది. అంటే సూత్రార్థ వివరణం ఇందలి ప్రధాన ధ్యేయం. కాశికావృత్తిలో అష్టాధ్యాయి క్రమాన్ని పాటించి వివరణగావించారు. భట్టోజి తన కౌముదిలో ఈ క్రమాన్ని పాటించలేదు. ప్రక్రియాదృష్టిలో ఏ సూత్రం తరువాత ఏ సూత్రం రావాలో పరికించి ఆ క్రమంలో ఈయన వ్యాఖ్య గావించారు. పాణిని సూత్రాల్లో అనుక్తదురుక్తాదు లను వివరించే వ్యాకరణాంశాలను వరరుచి ప్రతిపాదించాడు. ఈతన్ని వార్తిక కారు డంటారు. పాణిని, వరరుచి, పతంజలి సంస్కృతవ్యాకరణ నిర్మాణంలో విశిష్టస్థానా న్నాక్రమించారు. ఈ ముగ్గురను ఈ మునిత్రయమని పేర్కొనటం గలదు. శ్రీ [illegible] పతంజలి మహాభాష్యాన్ని ప్రత్యేకించి పేర్కొన్నారు. దుగ్గన నాశికేతోపాఖ్యానంలో శ్రీనాథుని వైదుష్యాన్ని ప్రస్తావిస్తూ "పన్నగపతి సార్వభౌమభూషిత మహాభాష్య విద్యాసమభ్యాస లలము" అని చెప్పటంలో శ్రీనాథుడు పతంజలి రచిత భాష్యాన్ని పఠించాడని తెలుస్తుంది.

పై వ్యాకరణాల్లో ధాతుపాఠం అనేది [illegible] ఉంటుంది. కాని పురుష వచన బోధక ప్రత్యయాలు చేరే ప్రక్రియను సూచనామాత్రంగా కొన్ని

ధాతువులకు చూపి మిగిలిన ధాతువులను ధాతుపాఠంలో ఇయటం ఈ వ్యాకర్తల పద్ధతి.

మన రచయిత లీ [illegible] లోని ధాతువులతో పరిచయం కలిగి ఉన్న ట్లు పరిశీలన వల్ల తెలుస్తుంది. అంతేగాక ధాతువులను కొన్నింటిని మనవారు తెలుగు కావ్యాల్లోవాడారు. అంటే కేవల ధాతువులను వాడారని గ్రహించాలి.

"భుజ"అనే ధాతువొకటి సంస్కృతంలో ఉంది. దీని కింద చేరి భుజించు అని తత్సమధాతువు ఏర్పడుతుంది. కాని శ్రీనాథుడు "భుక్తిక్రియ" (శృంగార నైషధం 6-194) ప్రయోగించాడు. ఇది రుధాది వర్గానికి (7th C [illegible]) చెందిన ధాతువు. దీన్నుంచి లట్ ప్రథమ పురుష ఏకవచనంలో భునక్తి అనేరూపం ఏర్పడుతుంది. ఆలాగే చిని అసి మరో ధాతువును ప్రయోగించిన ఘనత శ్రీనాథునకు (నైషధం 8-52) దక్కింది. ఈ ధాతువుకు చుంబనమని అర్థం. చిసి [illegible] కో అని శ్రీనాథుని ప్రయోగం. [illegible] రామభద్రుదు తన [illegible] ఇలాంటి ప్రయోగాన్ని చేసాడు. ఈ విషయంలో ఈతన్ని అపర శ్రీనాథుడనవచ్చు. భుజక్రియ (రా[illegible] 8-20)అనే ప్రయోగం ఇందుకు నిదర్శనం. [illegible] వేంకటకవుల రచనల్లో ఈకోవకు చెందిన ప్రయోగం కానవచ్చింది. అరణ్యరోదనం అంటానికి వీరు అరణ్యారుదిర తుల్యమై (జయంతి 1-841)అని ప్రయోగించారు. రుదిర్ అనేది అదాది (2nd C[illegible]) వర్గానికి చెందిన ధాతువు. దీనిపైనుంచి రోదించు అని తత్సమధాతువు ఏర్పడు తుంది. ఈ సందర్భంలో రుదిర్ అనేది రోదన మనే నామానికి తుల్యార్థంలో ప్రయుక్తం. ప్రాచీన సంప్రదాయాన్ని [illegible] అభినివేశంగల విశ్వ నాథ [illegible] రి రచనల్లో ఈ విధంగా సంస్కృత ధాతువును ప్రయో గించటం గలదు. భుజికర్మ రామాయణ కల్పవృక్షంలోని [illegible] దలో గల మిని [illegible] దనే భాగంలోని అరణ్యకాండలో గల దశపర్ణ ఖండంలోని 94 పద్యంలో ఉంది.

భ్వాది వర్గానికి (1st C [illegible]) చెందిన గమ్ అనే ధాతువునుంచి ఏర్పడే గమించు అనే రూపాన్ని నన్నయ ఆదిపర్వం చతుర్థాశ్వాసం 269 పద్యంలో ప్రయోగించాడు. పోవు అనేది దీనికర్థం. ఇముడాగమ సహితమైన గమియించు అనేదాన్ని భాస్కర రామాయణ కర్త అరణ్యకాండ ద్వితీయా

శ్వాసంలోని 70 పద్యంలో వాడియున్నాడు. నన్నయ వాడిన గమించు అనే దాన్ని భాస్కర రామాయణకర్త బాలకాండ 371, 471 కిష్కింధకాండ 588, 599, 608 (రెండుసార్లు), 609 లో వాడాడు. మొత్తం ఈ ప్రయోగం భాస్కర రామాయణంలో ఏడుసార్లు ప్రయుక్తమయినది. గమించు అనే ఈ రూపాన్ని పోవు అనే అర్థంలో రంగనాథ రామాయణం తరువాత ప్రబంధ కవులు ఇద్దరు ముగ్గురు వాడారు. ధూర్జటి తన కాళహస్తిమాహాత్మ్యం (4-60) లోను, తెనాలి రామకృష్ణుడు తన పాండురంగమాహాత్మ్యం (3-102) లోను, [illegible] రామభద్రుడు తన రామాభ్యుదయం (5-105) లోను వాడియున్నారు. [illegible] తరువాత ఈ రూపాన్ని ఈ అర్థంలో ఏడు పర్యాయాలు రామాయణ కల్పవృక్షం బాలకాండ 49, 171 అయోధ్యకాండ ప్రస్థానఖండ 452, మునిశాపఖండ 350, కిష్కింధకాండ అన్వేషఖండ 384, యుద్ధకాండ ఇంద్రజిత్ఖండ 310, నిస్సంశయ ఖండ 8 లో విశ్వనాథ సత్యనారాయణ ప్రయోగించటం గమనింపదగిన అంశం. ఈ రూపాన్నీ యర్థంలో హంపిక్షేత్ర కర్త 75 పద్యంలో వాడినాడు.

'గమ్' అనే ఈ ధాతువుపై ల్యుట్ అనే కృత్ప్రత్యయం చేరగా ల్యుట్‌లో లకారం ఇత్సంజ్ఞక లోపించి మిగిలిన యు అనేదానికి అన ఆదేశమైనందున ఏర్పడే గమన అనే నామంపై ఇంచు చేరినందున ఏర్పడే గమనించు అనే రూపాన్ని పోవు అనే అర్థంలో నందిమల్లయ, ఘంటసింగయ అనే జంటకవులు తమ వరాహపురాణం ద్వితీయాశ్వాసంలోని 8 పద్యంలోను, మూడవ ఆశ్వాసం 27 పద్యంలోను వాడారు. జైమినిభారతం (2-106), హరిభట్టు రచించిన వరాహపురాణం (2-54, 2-148), అన్నమాచార్య సంకీర్తనల (1-140, 12-282) ను ప్రయుక్తం. భాగవతం (5-2-81), వసుచరిత్ర (3-82) లోను ప్రయుక్తం. గమనించు అనే ఈ తత్సమ ధాతువుకు ఆధునిక భాషలో వచ్చిన విశేషార్థాన్ని నిరూపించే ప్రయోగాన్ని తిరుపతి వేంకటకవులు తమ నానారాజ సందర్శనంలో 601 పుటలో వాడియున్నారు. వీరికి శిష్యుడుగా నామోదైన విశ్వనాథవారిలో ఈ రూపంగాని దీని విశేషార్థం చోటు చేసుకోలేదు. నన్నయాదులు వాడిన గమించు అనేదాన్ని ఆ యర్థంలో వాడిన విశ్వనాథ సత్యనారాయణ కాలాన్నిబట్టి ఆధునికుడైనా భాషావిషయంలో అతిప్రాచీన మార్గాన్నాదరించాడని చెప్పగలం.

ఆమనించు అనేది తత్సమ ధాతువు. ఇది ఎర్రన రచిత భారత భాగం (8-8-70) లో ఉంది. ఇందులో 'ఆ' అనేది ఉపసర్గ. 'మన్' అనేది ధాతువు. ఇది దివాది (4th C[illegible] 'g[illegible]tion) వర్గానికి చెందిన ధాతువు. మన్యతే అనేది దీనికి లట్ ప్రథమైక వచన రూపం. ఈ ధాతువాత్మనే పదం. ఈ ధాతువుకు పరంగా ఇంచు చేరినందున ఆ-మనించు అనే రూపం నిష్పన్నమని గుర్తింప గలం. [illegible] పరిచయం లేకుంటే ఈ తత్సమ ధాతువులో మూల రూపాన్ని గుర్తించటం సులభం కాదు.

కైవల్య వివక్షలు అనే ప్రయోగం నాచన సోమనాథుని ఉత్తర హరి వంశం (4-59) లో ఉంది. "కైవల్య [illegible] పదము చేరువారు" అనే వాక్యగత మీ ప్రయోగం. వచ్ అనే ధాతువుకు 'సు' అనే ప్రత్యయం చేరగా ఈ రూపం ఏర్పడుతుంది. ఈ 'సు' సన్నాంతాల్లో ఒకటి. ఈ ప్రత్యయం పరంగాగ ధాతువుకు ద్విత్వం వస్తుంది. అందులో మొదటి వచ్ 'వి'గా మిగులు తుంది. రెండవ వచ్‌లో చ్, క్ అవుతుంది. దీంతో కలిసినందున ప్రత్యయ సంబంధి స్, ష్ అవుతుంది అందువల్ల వివక్ష అనేరూపం ఏర్పడుతుంది. చెప్ప గోరు అని దీనికర్థం సిద్ధిస్తుంది. కాని ఈ అర్థం పై సందర్భానికి కుదరదు సందర్భశుద్ధిగల అర్థాన్ని సందర్భంలో మనం పొందాలంటే [illegible]ని [illegible]న్ని పరిశీలించాలి. ధాతుపాఠంలో 'వశ' అనే ధాతువొకటుంది. దీనికి కాంతి అని అర్థం. కాంతి అంటే ఇచ్ఛ అనిగూడ ఈ ధాత్వర్థానికి వివరణ ఉంది. ఇదార్థకమైన ఈ ధాతువుకు 'సు' అనే ప్రత్యయం చేరగా పై నిర్దిష్ట మార్గంలో వివక్ష అనే రూపం ఏర్పడుతుంది. కైవల్యము నందిచ్ఛగల అని అర్థం దీనివల్ల సిద్ధిస్తుంది. ఈ అర్థం సందర్భానికి [illegible] ఈ యంశంవల్ల కవి ప్రయోగాల నవగాహన చేసుకోవాలంటే [illegible]గల ధాతుపాఠాన్ని పరి శీలించాలని మనం అంగీకరించక తప్పదు.

ఆంధ్ర మహాభాగవతంలోని చతుర్థస్కంధంలో 723 పద్యంలో గల పనించు అనే తత్సమ ధాతువునకు అర్థమంత సులువుగ నిర్ణయించలేము. ఈ ధాతువులో చివరి అవయవం ఇంచు అనేది. ఇందులో [illegible] పోతే పూర్వావయవం స్వరూపంలో ప్రశ్న [illegible] దీన్ని పన అనుకుంటే సరి పోతుంది కాని దీనికర్థ నిర్ణయం చేయటం ఏలా ? ఇలాంటి ధాతువుగాని, తజ్జన్య మైన నామంగాని మనకపరిచితం. సంస్కృతంలో గూడా ఇలాంటి ధాతువుగాని

తజ్జన్యమైన కృదంతరూపంగా ప్రచారంలో రూఢిగాంచినట్లు తోచదు. తెలుగు కవులైన పోతనాదులు తెలుగు వ్యాకరణ నియమాల్ని ఖాతరు చేయకుండ రచన గావించాడంటారు. అంటే వ్యవహానికి దగ్గరగా తన రచనలోని భాషను నడిపించారని సారాంశం. అలాంటి కవి సంస్కృతంలో మారుమూల ఉంటే ధాతువును గ్రహించి తత్సమ ధాతువును నిష్పన్నంచేసి దాన్ని తన రచనలో ప్రయోగించటం తెలుగువారికి సంస్కృత భాషపైగల అభిరుచిని వ్యక్తం చేస్తుందని తలంపగలం. పణ = వ్యవహారేస్తు తౌచ, పనచ, స్తుతావిత్యేవ సంబంధ్యతే. అని పణ అనే ధాతువునకు వ్యవహారం స్తుతి అనే అర్థాన్ని, ఇందలి మూర్ధన్యానికి [illegible] శంగా గల ధాతువున్నూ వాడుకలో ఉంది. అంటే పన అనేది. కాని దీనికి స్తుతి అని మాత్రమేగాని రెండో అర్థంలేదు అని ధాతుపారం స్పష్టం గావించింది. పన అనే ఈ ధాతువు భ్వాది (1st Conj[illegible]n) గణంలో చేరింది కాగా పనించు అంటే కొనియాడు, స్తుతిచేయు అని అర్థం.

భాగవత దశమ స్కంధంలో 1220 పద్యంలో గల కషకించు అనేది విశిష్టరూపం. ఇందు కషక అనేది ధాతువుగా గుర్తింపదగియున్నది. ఇది భ్వాది గణ (1st C[illegible]r) పఠితం. ఈ ధాతుజన్యమైన తిఙంత లేదా కృదంత రూపాలు సంస్కృతంలో ప్రయోగరూఢి గాంచినట్లు చెప్పవీలుగాదు. అలాంటి మారుమూల ధాతువును స్వీకరించి తత్సమ ధాతువును నిష్పన్నం గావించి ప్రయోగించిన పోతన కవిత్వాన్ని అవగాహన చేసుకోవాలంటే ధాతుపారాన్నాధారంగా గ్రహించక తప్పదు.

తత్సమ ధాతువులు

సంస్కృత ధాతువులపై- ఇంచు, చేరినందున తత్సమ ధాతువు లేర్పడు తాయని చిన్నయసూరి. ఈ రీతి తత్సమ రూపాలేర్పడేటప్పుడు ఇ = అయ్, ఉ = అవ్, ఋ = అర్, మారుతాయని సూరి. కాబట్టి జి> జయ్ + ఇంచు = జయించు, ద్రు> ద్రవ్ + ఇంచు = ద్రవించు, తౄ> తర్ + ఇంచు = తరించు మొదలైన రూపాలకు సూరి గతి కల్పించాడు. ధాతువులోని ఇ, ఏ గా మారుతుంది, దీన్ని గుణమంటారు. అనంతరం ధాతువు ఏకారాంతం (జి> జే) గాగా అందలి ఏకారానికి అయవాదేశం అచ్చుపరంగా ఉన్నందున వచ్చి (జయ్+ ఇంచు) అని అవుతుంది. కాని సూరి ఈ మార్గాన్ననుసరించలేదు. సూరి, పరంగా ఉన్నదచ్చు అయినా అది సంస్కృతపద సంబంధిగాదు. పూర్వమందలి ధాతువు సంస్కృతం. పరంగా ఉన్న ఇంచు తెలుగు సంస్కృతాంధ్రల నడుమ సంస్కృత సంధిని విధించటం ఇష్టం గానందున సూరి ఈ సందర్భంలో 'ఇ' ఇత్యాదులు అయ్ మొదలైనవిగా [illegible] అడ్డదారి త్రొక్కాడు.

కేవల ధాతువులు అనగా 'జి' ఇత్యాదులు వ్యవహారంలో ప్రసిద్ధాలుగావు. అలా ప్రసిద్ధాలుగాని వానిపై ఇంచు చేర[illegible] కృతకం. జయ, ద్రవ, తర మొదలైనవి ఆయా ధాతుజన్యాలు. కృదంతాలయిన నామాలివి. వీనికి భాషలో ప్రయోగ ప్రాచుర్యం గలదు. ఈ విధంగా భాషా[illegible]న నామాలపై ఇంచు చేరి జయించు మొదలైన తత్సమ ధాతువు లవుతాయేగాని జి మొదలైన ధాతువుల నుండి- ఇంచు చేరినందున జయించు ఇత్యా[illegible] సూరి చెప్పటం అసహజం. భాషా స్వభావానికి విరుద్ధం అ[illegible] కృతకంగా గ్రహించాలి

ఇష్ అనే ధాతువొకటి సంస్కృతంలో ఉంది. దీనిపై సూరి సూచించినట్లు- ఇంచు చేరితే ఇషించు అని కావాలి. కాని అలాంటి రూపంలేదు. ఈ ధాతుజన్యమైన కృదంతరూపం ఇచ్ఛ. దీనిపై ఇంచు చేరినందున ఇచ్ఛించు అని రూపం ఏర్పడుతుంది. ఈ రూపానికి అనేక ప్ర[illegible]టం, ఇషించు అనేది

కనబడక పోవటం మూలాన ధాతుజన్యాలైన కృదంతాల పైనే- ఇంచు చేరుతుం దని నిర్ణయం చేయగలం.

ఈ క్రింది ప్రయోగాలి సందర్భంలో గుర్తించాలి.

ఇచ్ఛించు	భాగవతము	1-124
—	—	1-186
—	—	8-661
—	—	8-704
—	—	2-258
—	—	4-242
—	—	4-858
—	—	6-847
—	—	8-805
—	—	8-661
—	—	8-704
ఇచ్ఛయించు	ఉత్తర రామాయణ	5-809

(సూరి సూత్రా న్ననుసరించి, ఇచ్ఛించు అని కావాలి)

ఇచ్ఛయించు భాగవతం 8-186 అనే విశేషరూపం గూడ 'ఇచ్ఛ' అనే కృదంతం నుండి నిష్పన్నమై ప్రయుక్తమగుట గమనించాలి.

ధాతువుపై 'అ' అనే కృత్ప్రత్యయం చేరగా ఏర్పడిన నామాలపై నుంచి ఏర్పడిన తత్సమ ధాతువుల నీక్రింద ఉదహరిస్తున్నాను.

గమ్> గమ + ఇంచు = గమించు		1-4-268
యంతర్> యంత్ర + ఇంచు = యంత్రించు		4-2-258
క్రమ్> క్రమ + ఇంచు = క్రమించు	మౌసల	- 10
(నద)నంద్> నంద + ఇంచు = నందించు	పండితారాధ్య	పుట 472
గ్రహ్> గ్రహ + ఇంచు = గ్రహించు	భాగవత	4-494
తర్క్> తర్క + ఇంచు = తర్కించు	—	7-277
భర్త్స్> భర్త్స + ఇంచు = భర్త్సించు	—	9-464

— — — — — 9-520
గమ్ > గమ + ఇంచు = గమించు భాస్కర రా.బాల 371,474
— — — — కిష్కింధ 589
— — — — 599,680(1 + 1)
గమించు జైమినిభారతం 7-202
గమించు వరాహ-హరిభట్టు 2-54, 148
గమించు కాళహస్తీశ్వర 4-60
గమించు పాండురంగ 9-102
గమించు రామ [illegible] 5-105
స్వాద్ > స్వాద + ఇంచు = స్వాదించు చెన్న[illegible] 23
గంధ్ > గంధ + ఇంచు = గంధించు పై
క్రమ్ > క్రమ + ఇంచు = క్రమించు ఉత్తరరామాయణ 2-92
120, 259, 1-167
హస్ > హస + ఇంచు = హసించు 3-399
క్రమ్ > క్రమ + ఇంచు = క్రమించు 4-46, 142, 161
గ్రస్ > గ్రస + ఇంచు = గ్రసించు 6-18
క్రమ్ > క్రమ + ఇంచు = క్రమించు 6-212, 249
దృశ్ > దృశ + ఇంచు = దృశించు 7-36
క్రమ్ > క్రమ + ఇంచు = క్రమించు 7-485
నాద్ > నాద + ఇంచు = నాదించు కాటమరాజుకథ పుట. 66
యజ్ > యజ + ఇంచు = యజించు దేవీభాగవత 6-359, 7-371
9-289
సుశీల 1-1
యతించు శతావధానసార
ఉత్తరార్ధ పుట 120
సుశీల 3-12, 155, 150
శరించు సుశీల 4-49
యతించు — 5-180, 6-123
జయంతి 1-158, 390, 345

హసించు	కల్పవృక్ష	బాల	8
గమించు	—		40,171
నందించు		అయోధ, అభిషేక	68
గమించు	—		804
—	—	ప్రస్థాన	462
		మునిశాప	968
హసించు		పాదూ	885
గమించు		అరణ్య పంచవటి	808
గ్రసించు		మారీచ	111
యమించు		జటాయు	268
గమించు		కిష్కింధ-అన్వేషణ	884
తాడించు		సుందర-సంధ్యా	128
—		యుద్ధ-కుంభకర్ణ	116
క్రమించు		ఇంద్రజిత్	55
గమించు			810
వ్యథించు			408
గమించు		నిస్సంశయ	8
తపించు			85
గదించు	ప్రవాసము (కృష్ణశాస్త్రి)		108
శబ్దించు	హంపిక్షేత్రము		10
శ్వాసించు			40
గమించు			75
గ్రసించు	ఆంధ్రపురాణ కాకతీయపర్వ		281
రహించు	మహాప్రస్థాన		పుట 89
లయించు			పై
శరించు			పుట 108
ధ్వనించు			పుట 90
ధ్వనించు	శ్రీశ్రీ రచనలు		పుట 127
లగించు	స్వప్నకుమారము		పుట 67

పై రూపాలన్నింటిలో ధాతువు హలంతం. ధాతువులోగల అచ్చు అకారం. అందువల్ల కృత్ప్రత్యయం పరంగాగా ఇందులో గుణాదిసంధి ప్రసంగం లేదు. ఈ వర్గానికి చెంది ఉపసర్గపూర్వకాలైనవి కొన్ని గలవు.

ఆమనించు	8-6-70
ప్రాపించు	8-6-141
—	13-9-97

మొదలైనవి.

ఇంతేగాక ఇ, ఉ, ఋ అంతాలు కృత్ప్రత్యయం పరంగాగా గుణ వృ ద్ధి మార్పులకు లోనై కృదంత రూపాలేర్పడగా వానికి పరంగా ఇంచు చేరినందున ఏర్పడిన తత్సమ ధాతువులు కవి ప్రయుక్తాలున్నాయి. ఇందు కొన్నింటికి ముందుపసర్గలు కలవు.

కృదంతేతరాలగు సహజనామాలపై ఇంచుచేరి నిష్పన్నమైన తత్సమ ధాతు

భిక్షించు	బసవ పురాణం	పుట 521, 9-7-292
—	విజ్ఞానేశ్వరీయము	ఆచారకాండ 19
,,	భాగవతము	9-521
,,	పంచతంత్రము	2-79
,,	ఆముక్తమాల్యద	4-35
సంకేలించు		4-1-180
,,		4-2-277
,,	దశకుమార చరిత్ర	6-63
కలుషించు	దశకుమార చరిత	4-2-48
యంత్రించు	—	4-2-258 (మాటలు)
చేష్టించు	హరవిలాసం	4-7, 155
,,	భాగవతం	1-449
,,	,,	పూర్వ.భా. 10-271
నిష్ఠించు		14-2-82

,,	పండి... చరిత్ర ...	పుట. 276
,,	బసవపురాణం	పుట. 2,148,198,247,281
,,	పండితారాధ్య చరిత్ర	పుట. 85,404,546,711
ఘట్టించు	పండితారాధ్య చరిత్ర	పుట. 302
ధ్వ...	బసవ పురాణం	పుట. 312
కలుషించు	నిర్వచనోత్తర రామాయణం	7-130
హేషించు	మార్కండేయ పురాణం	5-959
చూర్ణించు	రంగనాథ ...	పుట. 388
శృంగారించు	కాటమరాజు కథ	పుట. 31
,,	జైమినీ భారతం	6-97
,,	భాస్కర ...	సుందరకాండ 180
,,	కాశీఖండం	
వేష్టించు	కుమార సంభవం	1-100
పల్లవించు	,,	6-82
ఆటోలించు	పంచతంత్రం	5-27
నివారించు	సింహాసన ద్వాత్రింశిక	4-107
మానసించు	భాగవతం	7-374
,,	,,	8-281
,,	,,	పూర్వ. భా. 10-848
,,	ఉత్తర ...	4-9
ఆందోళించు	భోజరాజీయం	5-72
కందంబించు	వరాహ ...	3-98
ప్రకటించు	,,	10-86
అధ్యక్షించు	దేవీభాగవతం	4-94
,,		10-114
,,	కాశీఖండం	1-14
పంకించు	జైమిని భారతం	3-132
కుత్సించు	నాశికేత...	1-171
వివేకించు	కాళహస్తీశ్వర శతకం	5

,,	ఉద్భటారాధ్య చరిత్రం		1-69
పరిమళించు	శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం		3-36
కోరకించు	ఉద్భటారాధ్య చరిత్రం		2-26
ఉద్దాలించు	,,		2-119
చండించు	విజయ విలాసం		2-36
పింజరించు	,,		2-184
తరళించు	పరమయోగి విలాసం		పుట. 46
శరించు	సుశీల చరిత్ర		4-49
,,	అన్నమయ్య కీర్తనలు		1-242
ఆహ్వానించు	,,		1-481
ఉష్ణించు	సర్వేశ్వర శతకము		94
అంజలించు	కల్పవృక్ష -	బాల	300
,,	—	—	304
,,	—	—	307
,,	—	నియమపాలన	318
,,	—	కిష్కింధ - అన్వేషణ	159
,,	—	ఎమె ళ్య ప్రస్థాన	511
ప్రాంజలించు	—	బాల	307
—	—	—	304
వినిశ్చయించు	కల్పవృక్షం	అయోధ్య అభిషేక	58
బాహిరించు	కల్పవృక్షం	అయోధ్య, ప్రస్థాన	221
,,	,,	మునిశాప	229
,,	,,	అరణ్యా జరాయు	259
కమలించు	కల్పవృక్షం	సుందర, పరరాత్ర	324

(వాని కన్నులు చెరుగించినంత కమలించు తీవ్రవదై)

బాహిరించు	,,	అయోధ్య మునిశాప	229
శీతలించు	కల్పవృక్షం	యుద్ధ నిస్సంశయ	220
శబ్దించు	హంపీక్షేత్రము		10
శ్వాసించు	,,		40

శరించు	మహాప్రస్థాన	పూర్వ. 109
ఉదాసించు	స్వప్నకుమార	4

ధాతువులపై ల్యుట్ అనే ప్రత్యయం చేరగా ఏర్పడిన కృదంతాలపై ధాతుత్వ వివక్షలో- ఇంచు చేరినందున సిద్ధించే తత్సమ ధాతువులకు తెలుగు కావ్యాల్లో ప్రయోగం నాతివిరళంగా ఉంది. ల్యుట్‌లో లకారం ఇత్సంజ్ఞకమయినందున లోపిస్తుంది. మిగిలిన 'యు' అనే దానికి ఆదేశంగా అన వస్తుంది. కాబట్టి ల్యుడంతాలు న[illegible] సిద్ధిస్తాయి.

గమనించు	వరాహ పురాణం (నంది మల్లయ)	2-8
,,	,,	8-27
,,	ప్రబోధ చంద్రోదయం	8-9
,,	జైమినీ భారతం	2-103
ప్రయాణించు	,,	8-85
గమనించు	అన్నమయ్య కీర్తనలు	1-140
,,	,,	12-282
,,	నానార్థాల సందర్భాన	పుట 891
ప్రయాణించు	ఖడ్గసృష్టి	పుట 18

(క్తిన్నంతాలపై ఇంచు చేరినందున సిద్ధించిన తత్సమ ధాతువులు)

దృష్టించు	రంగనాథ రామాయణ	పుట 169,220 282 279
,,	,,	పుట 246
,,	,,	పుట 427,436,487
వేష్టించు	కుమార సంభవము	1-100
దృష్టించు	పంచతంత్రము	9-157
,,	హరిశ్చంద్రోపాఖ్యానం	పుట 34
ఆమతించు	పారిజాతాపహరణం	5-58
దృష్టించు	వైజయంతీ విలాస	1-70
,,	పరమయోగి విలాస	పుట 393

కృత్ప్రత్యయాలు పరంగా ధాతువులోని అచ్చునకు గుణాదులవల్ల మార్పు వచ్చినందున ఏర్పడిన కృదంతాలపై- ఇంచు చేరినందున సిద్ధించిన తత్సమ

ధాతువులు కొన్ని గలవు. శాపించు ఇత్యాదు లుదాహరణాలు. ఇందులో శాప కృదంతం. ధాతువు శప్, అని హ్రస్వ అకారమంతంలో

అనురాగించు		6-1-170
నిష్పాదించు		6-2-329
అలంకారించు	బసవ పురాణం	పుట 62
అహంకారించు	,,	పుట 257,276,311
శాపించు	బసవ పురాణం	పుట 422,529
,,	రంగనాథ ,,	పుట 120
విషాదించు	భాస్కర ,,	బాల 8
,,	,,	కిష్కింధ 309
,,	,,	సుందరకాండ 205
సంవాదించు	భోజరాజీయము	6-148
నిర్ధారించు	వరాహ పురాణం (నంది మల్లయ)	5-64, 65
ఆహారించు	,, ,,	7-9
ప్రతారించు	ప్రబోధ చంద్రోదయం	5-99
ప్రతాపించు	జైమిని భారతం	7-153
శాపించు	నాసికేతూపాఖ్యాన	3-14 (1+1)
ఆహారించు	వరాహ పురాణం (హరిభట్టు)	3-116
,,	,,	4-210
,,	కాళహస్తీశ్వర మహాత్మ్యం	1-188
,,	పాండురంగ మహాత్మ్యం	4-179
తాపించు	నిరంకుశోపాఖ్యాన	2-98
నాదించు	శృంగార సత్యభామ సాంత్వన	పుట 90
,,	పరమయోగి విలాసం	పుట 31, 318
ప్రసాదించు	,,	పుట 199
ప్రతాపించు	,,	పుట 186, 462
ప్రక్షాళించు	రేపాల రాజలింగ శతకము	96
సత్కారించు	గొట్టుముక్కల రాజగోపాల శతకము	34
శాపించు	ఉత్తర రామాయణ	6-401

నాదించు	కాటమరాజు కథ	పుట 66
మానించు	నానారాజ సందర్శన	పుట 810
ఆహారించు	కల్పవృక్ష	అరణ్య, జటాయు 869
రాదించు	,,	సుందర, సంధ్యా 128
,,	,,	యుద్ధ, కుంభకర్ణ 116
ప్రరాదించు	,,	,, ,, 827
సంహారించు	,,	,, నిస్సంశయ 98
వ్యాసించు	హంపీక్షేత్రం	10

కృదంతాలైన నామాలపైనేగాక సహజనామాలపైగూడ ఇంచు చేరినందున తత్సమధాతువు లేర్పడుతున్నాయని పైన నిరూపించాం. ఈ దృష్టితో పరిశీలిస్తే యచ్ ఇత్యాది ధాతులపై గాక యజ మొదలైన కృదంతాలపై - ఇంచు చేరినందున ''యజించు'' మొదలైన తత్సమ ధాతువులు నిష్పన్నా ... సమంజసం. ఈ విధానంలో ఇ-ఉ-ఋ లకయుగవు గరకు్కలగుననే చిన్నయసూరి విధానంతో పనిలేదు. జి నుంచి జయ అనే కృదంతం, 'లు'నుంచి లవ, తృ నుంచి తర అని కృదంతాలు సిద్ధిస్తాయి. అపదాదిస్వరసంధి నిత్యమయినందున జయించు, లవించు, తరించు మొదలైనవి ఏర్పడుతాయి. అంతేగాక కేవల ధాతువుగాక శబ్దస్వనాలు తెలుగువారి వ్యవహారంలో రూఢి గాంచినందున కాలాంతరంలో దాన్నుంచి-ఇంచు చేర్చి తత్సమ ధాతువును నిష్పన్నం గావించారనటం సమంజసంగా ఉంటుంది.

వాక్యరచన

వచ్ [illegible] మాట్లాడుట అని అర్థం. ఈ ధాతువుపై 'య' అనే ప్రత్యయం చేరినందున వాక్య అనే పదం ఏర్పడుతుంది. ఈ ప్రత్యయం పరమైనపుడు చ [illegible] కరం ఆదేశంగా రావటం విశేషం. శబ్దసంజ్ఞకమైనపుడే ఈ ఆదేశం వస్తుంది. వాక్యమంటే శబ్దసంజ్ఞ. ఇది ఒక శబ్దాన్నిగాని అనేకాలను గాని బోధిస్తుంది. వాక్యంలో కనీసం ఒక శబ్దం ఉంటుంది. ఎన్ని శబ్ద [illegible] నే విషయంలో నియమం చెప్పలేం. వక్తురిచ్ఛ ననుసరించి వాక్యంలోని పదాల సంఖ్య పరిమిత [illegible] మనకు పరిచితమైన అంశం.

సంస్కృత వాక్యంలో విశేషణ విశేష్యాలు తుల్య లింగ, వచన విభక్త్యంతాలై ఉండాలనేది నియమం. ఈ విధిని బాలవ్యాకరణకర్త తెలుగులోకి దిగుమతి చేశాడు. విశేష్యంబునకుఁ బోలె విశేషణంబునకు లింగవిభక్తి [illegible] గు (బాల-కారక-10) అనేసూత్రం ఈ అంశాన్ని ఉద్ఘాటించింది. దీని కపవాదు లధికంగా ఉన్నట్లు, సూరి తన వ్యాకరణంలోనే వివరించియున్నాడు. ఈ విధికి లక్ష్యంగా గుర్తింపదగిన ప్రయోగాలు తెలుగు కవుల భాషలో కొన్నిగలవు. ఈ వర్గానికి చెందిన తెలుగు వాక్యాల [illegible] ర్పులతో సంస్కృత వాక్యంగా కూర్పవచ్చును. ఈ విధి శ్రీ [illegible] కర్త వరకు తెలుగు కావ్య భాషలో చోటుచేసుకొంది. అనంతర కాలంలో మరుగు బడిపోయిన ఈ విధిని పు [illegible] ద్ధరించి ప్రాణప్రతిష్ఠ గావించిన కవి విశ్వనాథ [illegible] ఈ కవిసార్వభౌమున కవ్యవహితపూర్వమందు గాని పరమందు గాని ఉన్న కవి యెవ్వరు నిట్టిప్రయోగములను గావించి [illegible] అయినప్పటికీ ఈతడీవిధిని పు [illegible] ద్ధరించి [illegible] ఈతనికి ప్రాచీన కవి ప్రయోగములం దాదరమున్నదనియు నీతనిప్రభావము అనంతరకవులపై ఏమాత్రము ప్రసరించ లేదనియు మన మీ సందర్భమునందు గుర్తింపనగును.

తిక్కన ''సౌఖ్య [illegible] గని గతిపొందె'' (7-2-024) ఇందు 'గతి' విశేష్యము. [illegible] గతి సంస్కృతంలో నియత స్త్రీలింగము. దీనికి విశే

షణమైన సౌఖ్య[illegible] స్త్రీలింగమే. సౌఖ్యకారిణీం గతి మవాప అనేది ఈ సందర్భంలో సమ సంస్కృత వాక్యము. సౌఖ్యకారిణీ అనే పదంలోని తుది దీర్ఘానికి హ్రస్వం ఆదేశమయినది. సంస్కృతవాక్యంలో ఈ విశేషణ విశేష్యాలు ద్వితీయా విభక్త్యంతాలు. తెలుగునం దివి ప్ర[illegible]వటం గుర్తించదగిన యంశం.

[illegible] న్న గుణోత్తరయాజ్ఞసేని (7-4-91). ఇందులో యాజ్ఞసేని అనేది విశేష్యం. [illegible]న్న గుణోత్తర అనేది విశేషణం. [illegible] న్న గుణోత్తరా యాజ్ఞసేనీ అనేది సమసంస్కృత వాక్యం. ఇందులోని తుది దీర్ఘాలకు హ్రస్వాన్నాదేశం గావించనంత మాత్రాన తెలుగు వాక్యం నిర్మితమైనదనటం సువిదితం. వైష్ణవియుగల్మష [illegible] నగు నీ యనుస్మృతి (12-4-260) ఇందులో స్మృతి అనేది విశేష్యం. తక్కినవి రెండు విశేషణాలు. 'యు' అని విశేషణాలకు పరంగా ఉన్నది. 'ఉన్' అనే సముచ్చయానికి యడాగమం కలిగినందున సిద్ధించిన రూపం. అనుస్మృతి త్రిన్నంతం. దీనికి ప్రథమలో అనుస్మృతిః అని ఉంటుంది.

వైష్ణవీ కల్మష విధ్వంసినీ అనేవి క్రమంగా తత్సమ విశేషణాలకు సంస్కృత రూపాలు. కాబట్టి వైష్ణవీకల్మష [illegible] ఏతదనుస్మృతిః అనేది సంస్కృత వాక్యం. వాక్యంలోని ఏతత్ అనే దానికి ఈ అనే విశేషణం ఆంధ్రీకరణములో ప్రయుక్తం. "ధర్మవేదిని గాంధారి" (15-2-72) అనే ఈ వాక్యంలో గాంధారి విశేష్యం. ధర్మవేదిని విశేషణం. ఉభయత్ర తుది స్వరానికి దీర్ఘాన్నాదేశం గావిస్తే "ధర్మవేదినీ గాంధారీ" అని సంస్కృత వాక్యం సిద్ధిస్తుంది.

తిక్కన రచించిన నిర్వచనోత్తర [illegible] గూడా ఈ వర్గానికి చెందిన ఉదాహరణం లభించింది. "గోపురావళి నభోవ్యాపిని యగుటయు" (ని. ఉ. రా. 2-79) నభోవ్యాపినీ గోపురావళీ అనేది ఈ సందర్భంలో సంస్కృత వాక్యం.

ఎర్రన రచించిన ఆంధ్ర మహాభారతంలో ఈ వర్గానికి చెందిన ఉదాహరణాలు రెండు లభించాయి. "కృష్ణ[illegible] యగుచు" (9-5-299). ఇందు కృష్ణ విశేష్యం. మందహాసిని విశేషణం. కృష్ణా[illegible] అని ఉభ

యత్ర అంత్యస్వరానికి దీర్ఘాన్నాదేశం గావించినంత మాత్రాన సంస్కృత వాక్యాన్ని మనం నిర్మించగలం.

"అనువర్తినియై వనిత చరింపనగు" (3-5-298) వనిత విశేష్యం. అనువర్తిని విశేషణం. అనువర్తినీ వనితా అనే రీతిని అంత్యస్వర దీర్ఘాదేశంవల్ల సంస్కృత వాక్యం సిద్ధిస్తుంది. ఈ వర్గానికి చెందిన ప్రయోగం ఒక్కటి ఎర్రాప్రగడ రచించిన హరివంశంలో గలదు.

"అశేష దిక్కులుం దనరె ప్రసన్నలై" హరివంశం (4-77) అనేది ఉదాహరణ. ఇందశేష దిక్కులనేది విశేష్యం. ప్రసన్నలు అనేది విశేషణం. దిశః ప్రసన్నాః బభూవుః అనేదీ సందర్భంలోని సంస్కృత వాక్యం.

తిక్కనకు పరోక్ష శిష్యుడయిన మారన మార్కండేయ పురాణంలో ఈ వర్గానికి చెందిన ప్రయోగాలు రెండు దొరికాయి.

"ఇది వివేకిని బాల" మార్కండేయ పురాణము (8-189), ఇందు బాల విశేష్యం. వివేకిని విశేషణం. ఇది అనేది 'ఏషా' అనే సంస్కృత సర్వనామానికి ఆంధ్రీకరణం. సంస్కృతంలోని స్త్రీలింగం తెలుగులో అమహద్వాచకంగా గు[illegible] కాబట్టి, ఇది అనే అమహద్వాచక సర్వనామం ఈ సందర్భంలో ప్రయోగింపబడింది. 'ఏషా [illegible]' అనేది సంస్కృత వాక్యం. ఇందులో తుదిస్వరాలకు హ్రస్వం ఆదేశమయి నందున తెలుగు వాక్యం సిద్ధించదని గ్రహింపగలం.

"తక్కిన భార్యలెల్ల కుళలినులై" మార్కండేయ (5-280) అనేది మారన రచనలో నున్న ప్ర[illegible]రం. భార్యాః కుళలిన్యః అనేది ఈ సందర్భంలో సంస్కృత వాక్యం. సంస్కృతంలో విభక్తివచన బోధకతలు రెండూ ప్రత్యయాని కున్నాయి. తెలుగులో అలా కాదు. తెలుగులో 'డుమువున' లేక వచనంలోమాత్రం వస్తాయి. తక్కిన విభక్తులన్నీ ఏక బహువచనాల్లో ప్రయుక్తాలవుతాయి. తెలుగులో బహువచనబోధకత ప్రత్యేక ప[illegible] అవి లు or ర రు అనేవి. అందువల్ల పై సందర్భంలో సంస్కృత పదాలను ప్రథమైక వచనాంతాల నూహించి వానిలో తుది స్వరానికి హ్రస్వాన్ని గల్పించి అనంతరం తెలుగు బహువచన ద్యోతకాలను చేర్చారు. భార్యాం> భార్యా> భార్య= భార్యలు. కుళలిన్యః> కుళలినీ> కుళలిని + లు = కుళలినులు

గమనిక :- ఈవిధమైన ప్రయోగాలు నన్నెచోడుని కుమారసంభవంలో గనరాలేదు. దండి రచిత దశకుమారచరిత్ర, విజ్ఞానేశ్వరీయం అనే గ్రంథాల్లో ఇట్టిప్రయోగాలు గనరాలేదు తత్సమ శబ్దాలను విస్తారంగా వాడినప్పటికి వీరు సంస్కృత వాక్య నిర్మాణాన్ని తెలుగులో గల్పించే ప్రయత్నాన్ని గావింప లేదని మనం గ్రహింపగలం.

ఈ వర్గానికి చెందిన ప్రయోగాలు భాస్కర రా[illegible]లో కొన్ని ఉన్నాయి.

''లతాగుల్మాంచిత తీర నిష్కల్మషతమస'' (భాస్కర బాల 5)ఇందులో తమస విశేష్యం. ఈ మూడు పదాలు సంస్కృతంలో [illegible]. తుది స్వరానికి హ్రస్వమాదేశమైనందున నివి తత్సమాలైనాయి. లతాగుల్మాంచితా తర నిష్కల్మషా తమసా, అనే రీతిని తుది స్వరానికి దీర్ఘాన్నాదేశం గావిస్తే సంస్కృత వాక్యం సిద్ధిస్తుంది. ''దుశ్చారిణిని పాపచారిణిని స్త్రీని అయిన వధింపుము'' (భాస్కరబాల 253). ఇందులో విశేషణ విశేష్యాలు మూడున్ను ద్వితీయైక వచనాంతాలు. ఇందలి విశేష్యం స్త్రీమ్ అనిన్ని విశేషణాలు దుశ్చారిణీమ్, పాపచారిణీమ్ అనిన్ని సంస్కృతంలో ఉంటాయి. వీనికి ప్రథమా[illegible] దుశ్చారిణీ, పాపచారిణీ, స్త్రీ అని వీని తుది స్వరానికి హ్రస్వం ఆదేశం గావించి (ఏకాచ్కమైనందున స్త్రీలోని దీర్ఘానికి హ్రస్వంరారేదు) అనంతరం తెలుగులోని ద్వితీయా విభక్తి ప్రత్యయాన్ని చేర్చినందున పై వాక్యం నిష్పన్నం.

"అగస[illegible]-కిణియగు నా భృగుపత్నిందునిమి శౌరి" (భాస్కర బాల 254). భృగుపత్ని విశేష్యం. ఇందు విశేష విశేష్యాలు ద్వితీయైకవచనాంతాలు. వీనికి పైన చెప్పినట్లు ప్రథమాంతాల నుంచి తుది స్వరానికి హ్రస్వాన్నాదేశం గావించి తత్సమ రూపాలను నిష్పన్నం గావించి అనంతరం వానిపై తెలుగులోని ద్వితీయా విభక్తిప్రత్యయాన్ని చేర్చినందున పత్నిని మొదలైనవి సిద్ధించినట్లు గ్రహింప నగును.

"జనహంత్రులయిన కాంతలు" (భాస్కర బాల 255) కాంతలు ఇందు విశేష్యం. ఇందలి విశేష్యవిశేషణాలు ప్రథమా బహువచనాంతాలు. జనహంత్ర్యః కాంతాః అనేది దీనికి తుల్యమైన సంస్కృత వాక్యం. ఈ విశేషణ విశేష్యాలకు ప్రథమైక వచనరూపాలను గ్రహించి వాటినుంచీ తత్సమరూపాలను

గల్పించుకొని అనంతరం బహువచన ద్యోతక ప్రత్యయాన్ని చేర్చినందున ఈ తెలుగు వాక్యం నిర్మితమయినదని తలంపనగు.

యజ్ఞవిఘ్నకారిణియు ప [illegible] పాదచారిణియు (భాస్కరబాల 260). యజ్ఞ విఘ్నకారిణీ మాయావీ పాదచారిణీచ అనేది సంస్కృత వాక్యం. సంస్కృతంలో సముచ్చయద్యోతకమైన'చ'అంతంలో ఉన్నప్పటికి సరిపోతుంది. కాని తెలుగులో 'ఉన్' అనే సముచ్చయార్థకం ప్రతిపదానికి అంతంలో చేరవలసిన అవసరం ఉందని పై ఉదాహరణ వల్ల తెలుస్తుంది. చ అనే సంస్కృతావ్యయానికి తుల్యార్థకం ఉన్ అనే తెలుగు మాట

"వాయుభక్షణ నిరాహారి భస్మశాయనియు అయ్యె ఆహల్య" (భాస్కర బాల 527). ఇందహల్య విశేష్యం. విశేషణాల్లో నిరాహారి భస్మశాయని అనేవి [illegible]. వాయుభక్షణ [illegible] ఇందులో సముచ్చయార్థకమైన 'ఉన్' సంస్కృత వాక్యం నందువలె ఒక్కమారు మాత్రం ప్రయుక్తం గావటం గమనించదగిన యంశం.

"నీవేలెడు భూమి యెల్ల నిష్ఫల గాదే" (భాస్కర-కిష్కింధ 248) అనే ఈ వాక్యంలో విశేష్యం భూమి నిష్ఫల అనేది [illegible] విశేషణం. [illegible] -నికి హ్రస్వం వచ్చినందున ఈ రూపం సాధ్య[illegible]

"అతత జయశీల నీలిపరురాలు ఈతార"(భాస్కర-కిష్కింధ 326)అనేది ఈ కోవకు చెందిన మరో ఉదాహరణ. ఇందులో నీలి పరురాలు, అనే తత్సమ పదానికి మారుగ సంస్కృతంలో 'నీలిపరా' అని స్త్రీ ప్రత్యయాంతం ఉంటుంది దీన్నుంచి 'నీలిపర, అని తత్సమరూపం సాధ్యం. కాని కవి ఇక్కడ స్త్రీ మాత్ర పరమయిన 'ఆలు' శబ్దాన్ని గూర్చి ప్రయోగించటం గమనింపదగును.

ఈ క్రింది వాక్యంలో స్త్రీలింగమయిన భూమి అనే విశేష్యానికి పలు స్త్రీలింగ విశేషణాలను కవి ప్రయోగించి యున్నాడు. వశీకరయు నిస్తృణ కంటకయు, పాండువర్ణయు సమతలయు, విగతబాధయు ఆరోగ్యవతియు, శాద్వలవతియు, సర్వకాల ఫలవృక్షశోభితయు, చారుకాంచ[illegible]. సువర్ణ షత్రి గణ వి[illegible]గు భూమి (భాస్కర-కిష్కింధ 688). పై విశేషణాల్లో ఆరోగ్యవతి, శాద్వలవతి అనేవి గాక తక్కినవన్నీ [illegible]తే. తుది స్వర దీర్ఘతవల్ల ఇది సంస్కృత వాక్యంగా మారదు. విశేష్యమైన భూమికి మాత్రం

దీర్ఘం రాదు. విసర్గలు కలుగుతాయి. 'చ' కు పర్యాయంగా తెలుగులో వచ్చే 'ఉన్' అనే సముచ్చయార్థకం అన్ని విశేషణాలకు పరంగా ఇందు ఉంది. అనేక విశేషణాలుంటే ఈ విధంగా సముచ్చయం చేరుతుందని తలంపనగు.

"[illegible], [illegible], సర్వాభరణభూషితయునగు కాంత" (భాస్కర-కిష్కింధ 598) అనేది మరో ఉదాహరణము. ఇందులో మొదటి రెండు విశేషణాలు [illegible]. మూడోది అకారాంతం. కాంత అనే విశేష్యం గూడ అకారాంతం. సముచ్చయార్థకం మూడు విశేషణాలకు పరంగా చేరింది. సముచ్చయార్థకాన్ని తొలగించగ మిగిలిన ఇకార, [illegible]కు దీర్ఘాన్నాదేశం గావించినంత మాత్రాన ఇది సంస్కృత వాక్యంగా రూపొందుతుందనే అంశం ఈ విధమైన రచన సంస్కృతానికి ఎంతగా సన్నిహితమో తెలియ జేస్తోంది. ఇంతవరకు మనం చెప్పుకున్న వాక్యాల్లో విశేష్యం స్త్రీ లింగమైనందున తక్కిన విశేషణాలు గూడా స్త్రీ లింగంలో ఉన్నాయనుకొన్నాం. ఈ క్రింది వాక్యంలోని విశేష్యం పుంలింగం. అందువల్ల ఇందలి విశేషణాలన్నీ పుంలింగంలో ప్రయుక్తాలైనాయి.

"శుభాకారులు [illegible] విత్రదాతులు నగు పురుషులు" (భాస్కర-కిష్కింధ 598) శుభాకారాః రూపవంతః మహాతేజస్వినః విత్రదాతాః పురుషాః అనేది సంస్కృత వాక్యం. పై విశేషణాల్లో మొదటి రెండున్నూ [illegible] తుది రెండూ విశేషణాలు ఇన్నంతాలు. వీనికి ప్రథమా విభక్తి ఏకవచన రూపాలను గ్రహించి వానికి తగు మార్పులు హ్రస్వాదులను గల్పించి విశేష్యం బహువచనమైనందున బహువచన ప్రత్యయాన్ని చేర్చగా ఈ రూపం నిష్పన్నమయినట్లు మనకు స్పష్టము.

"మాణిక్యమయ వస్త్రయు, గోష్ఠాగారావతంసయు, శాతకుంభ స్తనయు, రత్నదీపికా నిరస్త సదనాంధకారయునగు విలాసిని" (భాస్కర-సుందర-76) అనేది మరో ఉదాహరణం. ఇందు విశేషణాలన్నింటికి సముచ్చయార్థకమైన 'ఉన్' అంతంలో చేరింది. ఇందలి విశేషణాలన్నీ [illegible]వే. సముచ్చయార్థకాన్ని తొలగించి తుదిస్వరానికి దీర్ఘాన్నాదేశం గావిస్తే సంస్కృత వాక్యం ఏర్పడుతుంది. విశేష్యం [illegible] దీనికిన్ని తుదిస్వర దీర్ఘం అవసరం. దీనివల్ల ఈ వాక్యాలు సంస్కృతానికి ఛాయలేగాని తెలుగు నుడికి పొసగేవి కావని తెలుస్తుంది.

"సిద్ధత్ప్రకాశలగు తటిల్లతల చొప్పున" (భాస్కర-యుద్ధ 2-282) ఇందు విశేష్యమయిన తటిల్లతలనేది ఆకారాంతము స్త్రీలింగము బహువచనము నయినది. దీనికి తటిల్లతాః అనేది సంస్కృత రూపము. ప్రథమైక వచనాంతాన్ని (లతా) ప్రాతిపదికగా తీసుకొని దాని తుదిస్వరానికి హ్రస్వాన్నాదేశం గావించి అనంతరం తెలుగు బహువచన ప్రత్యయం చేరిస్తే తటిల్లతలు అనేది ఏర్పడుతుంది. సిద్ధత్ప్రకాశాః అనేదాన్నుంచి ప్రకాశ అనేదాన్ని గ్రహించి 'లు' చేర్చగా సిద్ధత్ప్రకాశలు ఏర్పడినట్లు గ్రహింపనగును.

ద్విపదలో రామాయణాన్ని రచించి పదిమందికి ఆ కథ [illegible] ఉండేటట్లు చేయాలనే రంగనాథ రామాయణకర్త గూడ పై నిరూపించిన విధంగా సంస్కృత ఛాయామాత్రలయిన వాక్యాలను నిర్మించి ప్రయోగించాడు. "తాటకి యను దానవురాలు" (రంగనాథ - పుట. 20) తాటకీ (తాటకా) నామ దానవీ అనేది సమసంస్కృత వాక్యం తాటకా అని ఈ నామం రామాయణంలో [illegible] ప్రయుక్తం. అనంతర కాలంలో చంపూ రామాయణాది గ్రంథాల్లో భోజాది కవులు (శృంగాటకా తాటకా) ఈ నామాన్ని ఆకారాంతంగానే వాడారు. అయినప్పటికీ పై ప్రయోగంలో [illegible] ప్రయుక్తం. నేటి వ్యవహారంలో నాయికా అనే దాన్నుంచి సమసంస్కృత రూపం నాయిక అని [illegible] ఈ ప్రయోగానికి బదులుగా ఈకా[illegible] 'నాయకీ' అనే సంస్కృత నామాన్ని గ్రహించి 'నాయకి' అని తెలుగువారు వాడటం గద్దు. అలాగే ఆనాడు ఆకారాంతమైన 'తాటకా' అనే దానికి [illegible] తెలుగువారు కల్పింపగా దానితో ఈ కవి ఈ నామాన్ని [illegible] భావించి 'తాటకి' అనే తత్సమ రూపాన్ని ప్రయోగించి [illegible]. 'దానవ' అనే మహద్వాచకానికి ఆలు చేరింది. తత్పూర్వం రుగాగమం ప్రాతిపదికాంతంలోని అకారానికి, 'ఉకారాదేశం గలుగగా' దానవురాలని అవుతుంది.

"[illegible] గయు నన్వయ వతియయ్యె" (రంగనాథ-పుట. 549) వసుధా [illegible] వ, లేదా అభూత్, అనేది సంస్కృతవాక్య తుదిస్వరానికి హ్రస్వం ఆదేశ[illegible] నిష్పన్నమయిన తత్సమాలవల్ల నిష్పన్నమయినదీ వాక్యం. [illegible] వంటి బృహద్గ్రంథము నందీ వర్గానికి చెందిన ప్రయోగాలు రెండు మాత్రమే లభించటం ఈ రచన క్రమంగా వైరళ్యాన్ని

పొందుతుందని గ్రహింపగలం. హరిభట్టు రచించిన వరాహ పురాణంలో ఈ కోవకు చెందిన ప్రయోగాలు మూడు లభించాయి.

"పుణ్యసరిద్గిరియుక్త, సమస్త విభూకర వసుంధర" (వరాహ పురాణం 2-51) ఇందు వసుంధర విశేష్యం. మిగిలినవి రెండు విశేషణాలు. ఈ మూడున్నూ [illegible]. వీనికి తుది హ్రస్వానికి దీర్ఘమాదేశమయితే సంస్కృత వాక్యం నిష్పన్నమవుతుంది.

"త్రిభువనజేగీయమాన కీర్తి [illegible] మందాకిని" (వరాహ - 2-158). ఇందు మందాకిని విశేష్యం. తత్పూర్వ మున్నది విశేషణము. ఈ రెండున్నూ [illegible]. వీని తుది స్వరం దీర్ఘమయినంత మాత్రాన సంస్కృతవాక్య మేర్పడుతుంది.

"దంష్ట్రి సంస్థా [illegible] భూదేవి" (వరాహ. 8-84) ఇందు భూదేవి విశేష్యం. విశేషణ విశేష్యాలు రెండున్ను ఇందు ఇకారాంతాలే. కావున వీనిలో తుదిస్వరం దీర్ఘమయినంత మాత్రాన సంస్కృత వాక్యం ఏర్పడుతుంది. 'అయిన' అనే తెలుగు మాటకు పర్యాయం ప్రయుక్తం గాకున్నప్పటికీ సంస్కృత వాక్యానికి క్షతిలేదు.

వాసిష్ఠ రామాయణమునం దీ వర్గానికి చెందిన ప్రయోగాలు రెండు లభించాయి.

"అనన్య సామాన్యయగు నిక్క [illegible] టి" (వాసిష్ఠ. 1-16) ఇందులో 'అగు' అనే దానికి పర్యాయ పదాన్ని సంస్కృతంలో [illegible] లేదు. 'ఈ' అంటానికీ సందర్భంలో 'ఏషా' అనే స్త్రీలింగప్రథమైక వచన రూపాన్ని వాడవలసి ఉంటుంది. మిగిలిన రెండు పదాంతాలకు దీర్ఘమాదేశ మయినంత మాత్రాన సంస్కృత వాక్యం సిద్ధిస్తుంది

"వనదేవత వల్కె [illegible]" (వాసిష్ఠ. 8-77) దయాసమేతా వనదేవతా అనేది సంస్కృత వాక్యం. 'అయి' అనే తెలుగు మాటకు పర్యాయం ప్రయోగింపకున్నా వివక్షితార్థం సంస్కృతంలో బోధపడటం విశేషం.

నాసికేతూపాఖ్యానంలో ఈ కోవకు చెందిన ప్రయోగం ఒక్కటి ఉంది.

"ఆహ్లాదినియై ఆకృతిదోచె" (నాసికేతూపాఖ్యానం 1-248) ఇందులో నియంత స్త్రీలింగంగా గుర్తింపబడిన క్తిన్ ప్రత్యయాంతమగు ఆకృతినామము,

దీనికి సంస్కృతంలో విసర్గలు చేరి ప్రథమైక రూపం ఏర్పడుతుంది. అనగా 'ఆకృతిః' అనేది సంస్కృత రూపం. అంతేగాని ఇక్కడ గూడ అంత్య స్వరాన్ని దీర్ఘాన్నిచేసి 'ఆకృతీ' యని కల్పించ వీలుగాదు. విశేషణమైన 'ఆహ్లాద' అనే దానిపై మతుబర్థంలో 'ఇన్' చేరినందున నిష్పన్నమయిన 'ఆహ్లాదిన్' అనే పుంప్రాతిపదికపై నాంతమైనందున ఙీప్ప్రత్యయం (ఋన్నేభ్యోఙీప్) రాగా ఆహ్లాదినీ అని అవుతుంది. దీనికి హ్రస్వం వచ్చినందున సిద్ధించిన రూపం 'ఆహ్లాదిని' అనేది.

గమనిక [illegible] ఘంటసింగయ అనే జంటకవులు రచించిన వరాహ పురాణంలో గానీ ప్రబోధచంద్రోదయంలో గానీ ఈకోవకు చెందిన ప్రయోగాలు గనరాలేదు. ఇట్టి ప్రయోగ విశేషాలు జైమినిభారతంలో గూడ దొరకలేదు.

అనంతామాత్యుడు రచించిన భో[illegible] ఈ వర్గంలో గతార్థమయ్యే ప్రయోగం ఒక్కటి లభించింది.

"నిత్య సత్యవర్తిని సదాచారమూర్తి ధేనువు (భోజరాజీయం 4-129) ఇందు ధేనువు విశేష్యం. ఇది తెలుగు సంప్రదాయం ప్రకారం అమహత్తు. కాని సంస్కృతంలో దీన్ని స్త్రీలింగంగా గుర్తించారు. ఆ సంప్రదాయాన్ని పాటించి, దీనికి విశేషణాలు ప్రయుక్తాలైన నిత్య సత్యవర్తిని సదాచారమూర్తి అనే ప్ర[illegible]లి. నిత్యసత్యవర్తినీ అనే స్త్రీలింగరూపానికి అంత్యస్వర హ్రస్వత వల్ల నిష్పన్నమయిన తత్సమరూపం 'నిత్యసత్యవర్తిని, అనేది కాని సదాచారమూర్తి అనేది స్త్రీలింగం కాదు. స్త్రీలింగంలో సంస్కృతంలో-మూర్తినీ, అని ఉంటుంది. దీని తుది దీర్ఘానికి హ్రస్వం ఆదేశ[illegible] 'మూర్తిని' అని తత్సమరూపం ఏర్పడుతుంది. అలాంటి రూపాన్ని ప్రయోగించకుండా అనంతామాత్యుడు పుంలింగ రూపాన్ని ప్రయో[illegible] ఈ యంశం విషయమై కవుల యభిరుచి క్రమంగా [illegible] గ్రహింపనగును. భాస్కర[illegible] బాల కాండ627లోగల "వాయుభక్షణ నిరాహారి భస్మ శాయిని అహల్య", అనే ప్రయోగంలో గల 'నిరాహారి' నిరాహారిణికి మారుగ ప్రయుక్తం. ఇది పై మూర్తికి తుల్యంగా ఉన్నట్లు [illegible]

గమనిక:- [illegible] సమకాలికులుగ గుర్తింపబడిన జక్కన, కొఱవిగోపరాజు, దూలగంట నారాయణకవి తమరచనలైన విక్రమార్కచరిత్ర,

సింహాసనద్వాత్రింశిక, పంచతంత్రము అనే గ్రంథాల్లో ఈ విధంగా సంస్కృత విధేయమైన ప్రయోగాలను గావించి [illegible] గమనింపదగిన యంశము.

పిల్లలమర్రి పినవీరన రచించిన శృంగార [illegible] "కథ ప్రసిద్ధము మిగుల శృంగారవతియు" (1-26). "భువన వర్తినియగు కీర్తిపొందు మధిప" (8-284) అనే రెండు ప్రయోగాలనీ పద్ధతిని పాటించి ప్రయోగించినట్లు తెలియును. పై వానిలోని మొదటి వాక్యంలోని 'కథ' అనేది సంస్కృతంలో స్త్రీలింగం. కావున ప్రసిద్ధ, శృంగారవతి, అనే స్త్రీ[illegible] తత్సమ రూపాలను ప్రయోగించారు. ప్రసిద్ధా, శృంగారవతీ అనేవి వాటికి సంస్కృతరూపాలు. వీటి తుది స్వరానికి హ్రస్వం ఇందు గుర్తింపదగిన అంశం. రెండో వాక్యంలో కీర్తి [illegible] స్త్రీలింగం. కాబట్టి భువనవర్తినిఅనే స్త్రీలింగనమరూపం తెలుగులో ప్రయుక్తం. ఇందున్న అంత్యస్వరహ్రస్వత గుర్తింపదగిన మార్పు.

గమనిక :- మొల్ల [illegible], కవికర్ణరసాయనం, ప్రభావతీ ప్రద్యుమ్నం, ఆముక్తమాల్యద, కళాపూర్ణోదయం, వసుచరిత్ర, మనుచరిత్ర, పారిజాతాపహరణం, రా[illegible] మొదలైన ప్రసిద్ధాంధ్ర ప్రబంధాలల్లో ఇట్టి ప్రయోగాలు దొరకలేదు. పాండురంగ మహాత్మ్యంలో ఈ విధికి లొంగని ప్రయోగాన్నొకదాన్ని తెనాలి రామకృష్ణుడు వాడి[illegible] గమనింపదగ్గ విషయం.

"హర్షపులకిత తనువయ్యె నవ్వధూటి" (పాండురంగ మహాత్మ్యం 4-31) అనే దీ ప్రయోగం. ఇందులో స్త్రీ లింగమయిన వధూటి విశేష్యం. కాబట్టి 'హర్షపులకితతను' అనే దానికి స్త్రీలింగ రూపం ప్రయుక్తం గావాలి. అలాగాక పోవటం ఇందలి ప్రత్యేకత. సదాచారమూర్తి ధేనువు (భోజరాజీయ 4-129), నిరాహారి అహల్య (భాస్కర బాల. 527) ఇత్యాది ప్రయోగాలను పోలిన దీ విశేషప్రయోగం.

శ్రీనాథుని కాలానికి చెందిన కొందరు కవులు చేసిన ఈ ప్రయోగం ప్రబంధ కవుల ఆదరణ పొందలేకపోయింది. తన కాలానికి సుమారు 5 శతాబ్దాలకు ముందున్న ఈ పద్ధతి వాక్యనిర్మాణానికి మరల ఉద్యమించిన ఘనత [illegible] విశ్వనాథ [illegible] దక్కింది. ప్రాచీనుల మార్గం

ఈయన కుపాదేయం. ఈ ప్రత్యేకత ఈయన వాడిన భాషలో గూడ కనబడు తుందనటాని కీ ప్రయోగాలు నిదర్శనంగా చెప్పవచ్చు.

"ప్రభు సుఖాపాదిని రాత్రి" (రామాయణ కల్పవృక్షము అరణ్యకాండ, రశవర్షఖండము 15) ఇందులో 'రాత్రి' విశేష్యం. ఇది స్త్రీలింగ... 'సుఖాపాదినీ' అనే స్త్రీలింగ రూపొన్నుంచి తత్సమ శబ్దాన్ని గల్పించి విశ్వ నాథ ప్ర... గించాడని మనం గుర్తింపగలం.

"పాల్యపృథివి ..." (రామాయణ కల్పవృక్షము, అయోధ్యా కాండము, ...) 270 అనేది మరో ప్రయోగం. ఇందులో 'పృథివి' అనేది విశేష్యం. ఇది స్త్రీ లిం... ఏతద్విశేషణమయిన 'పాల్య' అనే దాన్నిగూడ కలిపి స్త్రీ లింగంలో ప్రయోగించి ప్రాచీన సంప్రదాయాన్ని పున రుద్ధరించాడు.

ఇంతవరకు మనం చెప్పుకున్న ఉదాహరణాలు ఒకటి లేదా రెండు విశేషణాలుండి ఒక విశేష్యం ఉన్న వాక్యాల విషయం. అందులోను ముఖ్యంగా విశేష్యానికి విశేషణానికి లింగం, వచనంలో పోలిక ఉండటాన్ని మనం వివ రంగా చెప్పుకున్నాం. అధిక సంఖ్యలో విశేషణాలుండి లింగవచనాల్లో తద్వి శేష్యంతో పోలికగల ప్రయోగాల నీక్రింద చూద్దాం. ఇంతేగాక ఇవి విభక్త్యేత రాలు.

నన్నయ :- బలభగ్నీకృత పాద... ...గాని, అనభిజ్ఞాత ద్వారదేశం బయిన దాని, అస్వాధ్యాయ స్వాహాకార ... ...ర ...న దాని, అపేత భూషణ మె... ...ౕ దానిద్వార వతింజూచి (8-1-179) ఇందు స్త్రీ లింగము ద్వితీయావిభక్తి ఏకవచనాంతము అయిన ద్వారవతిని, అనేది విశేష్యం. దానికి ప్రయు... విశేషణాలన్నీ లింగవిభక్తి వచనాల్లో ... గలిగి ఉన్నాయి బలభగ్నీకృతపాదపాం...... ద్వారవతాం, ఇత్యాదిగ నీ ప్రయోగాన్ని అల్పి మార్పులతో సంస్కృతీకరింపనగు. 'అయినదాని' అనేది తెలుగు ... విశేషణాల కంఠంలో చేరింది. దీనికి మూలంగా గుర్తింప దగిన యంశం సంస్కృత వాక్యంలో వెదికినా దొరకదనేది సత్యం.

మారన :- మార్కండేయ పురాణంలో ఇలాంటి ప్రయోగం ఒకటి లభించింది. ఇందులో విశేష్యం ప్రథమైకవచనాంతం. అందువల్ల విశేషణాలన్నీ

[illegible] ము, సుదీర్ఘమయిన ఈ వాక్యంలో అమ్మహీ వల్లభువల్లభ అనేది విశేష్యం. దీనికి [illegible] న విశేషణాల స్క్రింద చూద్దాం.

'శోక వేదనా పరవశయున్, వికీర్ణకచభారయు, సుద్గత బాష్పపూరయున్, కరర[illegible] [illegible], గద్గదికా వికూర్త నాదయున్ చరణ విపర్య యావగత సత్వరయానయునై 'అమ్మహీ వల్లభు వల్లభ' (మార్కండేయ పురాణము I-245).

యక్షగానములు :- ప్రజలకు వినోదాన్ని గల్పింప [illegible] [illegible] న ధోరణిలో రచింప నుద్దిష్టమయిన యక్షగానాల్లో గూడ ఈవిధంగా విశేషణ విశేష్యాలకు తుల్యలింగవచన విభక్తులను వాడినట్లు చెప్పదగిన ప్రయోగాలు కొన్ని ఉన్నాయి

"అగణితోత్సాహునకు, [illegible], జగతీ[illegible]" (యక్షగానములు పుట 68). ఇవదన్నీ షష్ఠ్యంతాలు ముకుంద శతకంలో ద్వితీయా విభక్త్యంత ఘటితమైన సంస్కృత వాక్యం ప్రయుక్తమై యుండటం గమనింపదగును. "రావణదనుజ విరామం, జనకాత్మజాభిరామం, సుజనాభిరామం, వంచిత భార్గవరామం, అనేవన్నీ 'రామం' అనే పుంలింగము ద్వితీయైక వచనము అయిన విశేష్యంతో సమన్వయిస్తాయి.

శృంగార [illegible] తృతీయా విభక్తి ఏకవచనము పుంలింగము అయిన పదఘటితమైన ఈ క్రింది వాక్యాన్ని గమనింపనగును.

"ఆ సుకవిచేత, శివభక్త్యావేశునిచేత, కశ్యపాత్మజునిచేత, లక్ష్మీసదనుని చేత" (శృంగార శాకుంతలము 1-20) నారసింహ శతకంలోని 75 పద్యంలో సంస్కృత చతుర్థీ ఏక[illegible] [illegible]నైన పదఘటితమైన ఈ క్రింది వాక్యము ఈ సందర్భంలో [illegible]గును.

"సుమేరు ధీరాయ యశుభ వారణాయ" సంస్కృత పదాల నడుమ రావలసిన సవర్ణ దీర్ఘసంధి గాక ఇక్కడ తెలుగులో వచ్చే యడాగమము వచ్చినందున యశుభ అని అయినదని మనం గుర్తింపగలం.

శృంగార శాకుంతలం 1-60లో గల '[illegible] అన్నమును...' అనే దానిలో స్త్రీలింగ ద్వితీయైక వచనత విశేషణ విశేష్యాల్లో [illegible]

నన్నయ సభాపర్వ ప్రయోగంలో పదాలన్నీ షష్ఠ్యంతాలు పుంలింగాలు 'కురుపతికిని ...', సుస్థిర ... మునకు 2-1-6 షష్ఠ్యంత మయిన ఈ క్రింది ప్రయోగం నన్నయ భారతం సభాపర్వంలోని ద్వితీయాశ్వాసంలో మూడో పద్యంలోది.

"అంతక తనూజునకత్యంత ధర్మమతికి ధృతి ..." (2-28)

తృతీయా విభక్త్యంతాలు :- కర్తృకరణకారకాలు తృ... వల్ల సంస్కృతంలో వ్యక్తీకరింగ... ...యి. తెలుగులో చేత-చే, తోడ-తో అనే ప్రత్యయాలు తృతీయా విభక్తిలో వస్తాయి. అమహద్వాచకాలకు తృతీయలో న రావచ్చు. ఇది ప్రయోగాలవల్ల తోడకు బదులు ప్రయుక్త... 'చెప్ప నగును. తెలుగులో చేత కర్తృకారకానికి తోడ కరణ కారకానికి పరిమితాలు ఇంతేగాక 'ప్రకృతి, మొదలైనవి తృతీయాంతాల్లోవి ఉంటాయి. సహార్థంలో తుల్యార్థంలో వినా మొదలైన నాటితో యోగం ఉన్నపుడు సంస్కృతంలో తృతీయావిభక్తి ప్రయుక్తమవుతుంది. వీటన్నింటికి తెలుగులో 'తో' అనేది వస్తుంది. ఈసందర్భంలో అథర్వణాచార్యుని ఈ క్రింది కారిక నొకమారు స్మరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంస్కృత భాషలో నిష్పన్నాలైన శబ్దాలకు తుల్యార్థం గల శబ్దజాలం పండితుల అనుగ్రహంవల్ల తెలుగులో సృష్టి... అర్థంగలది ఈ కారిక.

"శబ్దాయేచ సముత్పన్నా ఆద్యా యామ్రతత్వేఽఖిలాః

కథితాలైకృతైశ్శబ్దైర్భవంతి సదనుగ్రహాత్" కాబట్టి సంస్కృతంలో కర్తృ కరణ కారకాలను తెలుగులో చేత-తోడలతో చెప్పదలంచారు పండితులు. కరణ సహార్థ తుల్యార్థాల్లో వారు తోడను వాడదగునని తలంచారు. 'వినా' ఇత్యాది పదాల్తో యోగమున్నందున వచ్చే తృతీయకు వారు చేతను ప్రయోగించారని తలంపనగును.

సంస్కృతంలో సహార్థాన్ని పోలిన అర్థాన్ని తెలుగులో తృతీయావిభక్తిని వాడకుండా చెప్పటానికి ... ప్రయోగాలవల్ల వి... 'బాలుండును దాను గూడ ...', అనే ప్రయోగం ఈ యంశాన్ని స్థాపిస్తుంది. ఇందులో 'కూడ, అనేమాట సంస్కృతంలో 'సహ, అనేదాని సమా

నార్థకం. ఈ ప్రయోగం దుగ్గన వ్రాసిన నాసికేతూపాఖ్యానంలోని ద్వితీయాశ్వాసంలోని 145 పద్యంలో ఉంది. తృతీయావిభక్తితో ప్రమేయం లేకుండనే సహార్థం ఇక్కడ సాధితమయినది. ఈ వాక్యాన్ని తృతీయా విభక్తితో ప్రమేయం లేకుండ సంస్కృతీకరించలేము. 'బాలేన సహ సంప్రతస్థే' ఇత్యాదిగ దీనికి సంస్కృతానువాదము. ఈ సందర్భంలో తృతీయను సంస్కృత విధేయులగు తెలుగు కవులు వాడినందున ఆ పద్ధతి ప్రశస్తమై పై పద్ధతి తెలుగులో మరుగు పడినదని తలంపనగును.

పై యంశాన్ని స్థాపించే మరో ప్రయోగం జైమిని భారతం (6-242)లో గలదు. "రవిసుతుండు తమ్ములుందాను నమస్కృతి గాంచె" అనేది ప్రయోగం. ఈ ప్రయోగాన్ని సంస్కృతీకరించాలంటే తృతీయ విభక్తి వాడక తప్పదు. అనుజైస్సహ నమస్కృతి రఘునాథః అనేది పై ప్రయోగానికి సంస్కృత రూపము. "వనదేవత వల్కా దయాసమేతయై" (వాసిష్ఠరామాయణం 8-77) దయతో అనటానికి సమేత అనేదీ ప్రయోగంతో వాడినాడు కవి. తృతీయార్థాన్ని తద్భావ్యాలతో సాధించే మార్గాల్లో 'సమేత' ఒకటి. ఇలాంటి ప్రయోగం సంస్కృత భాషలో గూడ సంభావ్యమే. 'సమేత' అనేది సంస్కృతమే.

ఈ క్రింది తెలుగు వాక్యాల్లో తృతీయావిభక్తితో నిమిత్తం లేకయే సహార్థం వ్యక్తీకరించబడినది. వీనిని సంస్కృతీకరించాలంటే సహార్థకం తృతీయా విభక్తి ప్రయోగించక తప్పదు.

"జనక తనూజ సుమిత్ర తనయుడు మున్నుగా రథావతరణంబు చేసె" (జైమిని భారతము 6-58).

"ఆ సతియును దాను నిజగృహమునకు సనియె" (భోజరాజీయము 7-94).

"స్వామి దాను వారలకు వందన మొప్పగజేసి యిట్లనున్" (భోజరాజీయము 6-155).

పై తెలుగునుడి ననుసరించి సంస్కృత విధేయులగు తెలుగు కవులు వాడిన తృతీయా విభక్త్యంతాన్ని పరిహరించి అర్థానికి భంగం రానివిధంగా తెలుగున వాక్యరచన గావింపనగును.

"వానర బలంబుతోడ, రాక్షసులతోడ, జానకితోడ, లక్ష్మణునితోడ, పుష్పకంబెక్కె చనియె" (మొల్లరామాయణము 6-8-124). పై ప్రయోగంలో తృతీయా విభక్తి ప్రత్యయమయిన తోడ నాల్గు పర్యాయాలు ప్రయుక్తమయ్యింది ఈ వాక్యంలో ప్రధానవ్యక్తి రా[illegible] ఈ వాక్యం రామ కర్తృకం. వానర బలంబును, రాక్షసులును, జానకియు, లక్ష్మణుడును మునుగా రాముడు పుష్పకంబెక్కె నని తృతీయాంత విరహితంగా ఈ వాక్యాన్ని తెలుగులో చెప్పవచ్చును.

"తుంబర పర్వతులతోడ కూరిమి చెలికాడు" (వరాహ(నంది) 9-26)

"కన్నీటి తోడ కోపము వెడలె" (కవికర్ణరసాయనము 4-169) అనే ఈ ప్రయోగ ద్వయంలో 'తోడ' సహార్థంలో ప్రయుక్తమయినది. పై జంటలో తొలి వాక్యాన్ని తృతీయ వినా చెప్పలేంగాని రెండో వాక్యాన్ని కన్నీరు మునుగా కోపము వెడలెనని చెప్పనగును.

"అనిమిష [illegible] తోడ నమృతము కురిసె" (సింహాసన...... 5-264) అనే ఈ వాక్యంలోని తృతీయను తొలగించి, అనిమిష [illegible] మునుగా నమృతము కురిసెనని [illegible] చెప్పవచ్చును

దేవులపల్లి కృష్ణశాస్త్రి తన కృష్ణపక్షంలోని 87 పుటలో ప్రయోగించిన "పాండు మేఘాలతో పరుగెత్తె మెఱుపు" అనే ప్రయోగాన్ని సంస్కృత విధేయతతో ప్రయోగించాడనీ పాండు మేఘాలు మునుగా మెరుపు పరుగెత్తెనని తృతీయా విభక్తి లేకుండ ఈ వాక్యానికి చెప్పటం తెలుగులో వీలు [illegible] అంశాన్ని మనం గుర్తించగలం.

ఎడబాటు లేదా వియోగానికి [illegible] దానికి తృతీయా విభక్తి రావటం సంస్కృత సంప్రదాయం. "మా భూదేవం క్షణమపి చ తే విద్యుతా విప్రయోగః" అనే కాళిదాసు ప్రయోగంలో మేఘానికి మెరుపుతో ఎడబాటును చెప్పే సందర్భంలో తృతీయ (విద్యుతా) ప్రయుక్తం ఈసందర్భంలో తెలుగులో 'తోడ' అనేదాన్ని ప్రయోగిస్తారు. ఈ యంశాన్ని క్రింది యుదాహరణాలు నిరూపిస్తున్నాయి

"సీతతోబాసి" భాస్కర రామ[illegible]

"తోయజానన నీవు నాతోడ బాసి " [illegible] -1940

"తనువుతో బాసి నేదవ ..." వరాహ (హరివట్టు) 5-29
"తచ్చిరము గాత్రముతో పెరబాసె " " 4-214
"సూనెతో బాసి నవ్వులు లేసియట్లు" వాసిష్ఠరామాయణము 4-288
"హరుని తోడి విరహంబున పార్వతి" వరాహ (...) 10-144

'సీతోబాసి' అనే వాక్యాన్ని 'త్వయావియుక్తః' అని సంస్కృతీకరింప వగు 'హరునితోడి విరహంబున పార్వతి' అనేదాన్ని 'హరేణ విరహిత పార్వతీ' అని సంస్కృతీకరింపనగు. ఈ విధమైన తెలుగు వాక్యనిర్మాణం సంస్కృతానికి అతి సన్నిహితంగా ఉన్నట్లు తెలియును.

ప్రకృత్యాదులకు తృతీయ వస్తుందని 'పాణినీయం ప్రకృత్యాచారుః ప్రాయేణ యాజ్ఞికః, సమేనైతి' మొదలైనవి ఉదాహరణాలు. 'ప్రకృత్యాయద్వక్రం' అనేది ఈ సందర్భంలో కాళిదాస ప్రయుక్తమైన ఉదాహరణం. ఈ యర్థంలో తృతీయను ప్రయోగించిన తెలుగు వాక్యాల నీక్రింద పొందుపరుస్తున్నాను.

"పేరుచేత హనుమంతుడు" (కల్పవృక్ష-సుందర-దిపా-69,99)
"అస్త్రము పౌర్వితో సంధించె" (" 7-5-297
"తలతో ప్రమాణము చేసి" (కల్పవృక్ష కిష్కింధ ... 294)

'నామ్నా హనుమంతః, శిరసా ప్రణిపత్య' అనే సంస్కృత వాక్యాలకు పై కల్పవృక్షప్రయోగా లనువాదాలు. తెలుగు తృతీయ...కి బదులుగా సంస్కృత తృతీయా విభక్త్యంతాన్ని ప్రయోగించిన ప్రయోగంగూడ విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షంలో ఒకటుంది. "శిరసాచేసిన ప్రణతి" (కల్పవృక్ష బాలకాండ 299) అనేదా ప్రయోగం. ఇందు శిరస్సుతో అనే తత్సమ తృతీయాంతానికి బదులుగా సంస్కృత సుబంతం (శిరసా) ప్రయుక్తం. రామాయణ కల్పవృక్షంలోని బాలకాండలోని 105 పద్యంలో ప్రయుక్తమైన 'బ్రహ్మ మనసా కల్పించె' అనే ప్రయోగంలో గూడ 'మనసా' అనే సంస్కృత సుబంత ప్రయుక్తం.

అనభిహిత కర్తకు తృతీయా విభక్తి సంస్కృతంలో నిర్దిష్టం. ఆ వర్గానికి చెందిన ఉదాహరణాల నీక్రింద ఇస్తున్నాను.

"రాధేయు డర్జునుచేత జచ్చె" (8-1-28) ఈ నిర్మాణం సంస్కృత [illegible] ఇందలి విభక్త్యాదుల వినిమయం లేకయే సంస్కృతీకరింప ఈవాక్యం అనువు పడుతుంది రాధేయః అర్జునేన హతః అనేది దీనికి సంస్కృతీకరణం. ఇందు [illegible] రాధేయను ప్రథమా అర్జునునకు తృతీయా విభక్తులు ప్రయుక్తాలు గావటం గమనింపగలం.

'జగముచేత చచ్చిన వాడవు' (ని-ఉ.రా-4-88)

'అతనిచే నడుగబడని మానవుడు' ([illegible] 2-5)

'[illegible] చేత గగన భాగం బెల్ల గప్పు వడియె' పారిజాతాపహరణం 5-67)

'రాముడు కౌశికు చేత మఖంబునరకేసె' (దేవీ భాగవతం 9-682)

'చచ్చినవాడు' అనుదానికి [illegible] అర్థాన్ని పై ఉదాహరణంలో గ్రహించాలి. అలాగే తుది ఉదాహరణంలోని 'చేసె' అనేదానికి చేయించె అని చెప్పుకోదగును.

తుల్యార్థంలో తృతీయ విభక్తి సంస్కృతంలో ప్రయు[illegible] ఆ యంశానికి యుదాహరణాలు గ్రహింపనగును.

హంసలతో పురుడించు [illegible] (8-2-60)

[illegible] సుపర్ణుతో సరిచే [illegible] (8-2-55)

నింగితోగడియ నేర్చినయొక్క మహామహీరుహంబు (ని-ఉ-10-107. 10-27) అని ఈయంశాన్ని స్థాపించే [illegible] ప్రయోగాలు గూడ తిక్కన ప్రయుక్తాలై యుండటం గమనింపదగును.

'సీతతో పెండ్లి' (రంగనాథ-పుట 71) అని పెండ్లితో యోగమున్నపుడు తృతీయా విభక్తి ప్రయుక్తమయినది.

"నిను పెండ్లి చేసెదనొక కన్యన్" (నాసికేతు 2-101), 'అతడు అన్నమను వివాహమయ్యె' (శృంగార [illegible] 1-58) అనే [illegible] కన్యను, అన్నమను అని ద్వితీయ ప్రయుక్తం. నాసికేతులో పెండ్లి చేసుకొనువాడు ద్వితీయలో 'నిన్ను' అని ఉంది. చేయించేవాడు లేరు. శృంగార శాకుం

తలంలో పెండ్లి[illegible]డు 'అతడు' అని ప్రథ[illegible] ఉంది. స॥ మేనాం ఉపయేమే ఇత్యాదిగా కాళిదాస ప్రయోగాల్లో పెండ్లి [illegible]డు కర్తగా ఉన్నప్పుడు పెండ్లి యాడబడే వ్యక్తి (స్త్రీ) ద్వితీయాంతంగా ఉంటుంది. శృంగార [illegible] గల ప్రయోగం ఈ వర్గానికి చెందినది. నాసికేతు [illegible]లో పెండ్లి [illegible]డు లేదు. అక్కడ [illegible] స్త్రీ [illegible] (కన్యన్, నిను) [illegible] ప్రయుక్తాలు. సీతతో అనే రంగనాథరామాయణ ప్రయోగంలో [illegible]డు పురుషుడు షష్ఠీవిభక్తిలో (రామునకు) ఉండాలి. పరిణయ విషయాలైన ప్రయోగాల్లో శృంగార శాకుంతల ప్రయోగం సంస్కృత విధేయంగానూ తక్కిన రెండు ప్రయోగాలు తెలుగు విలక్షణతకు సూచకంగానూ ఉన్నట్లు తెలుస్తుంది.

'వినా' అనేది సంస్కృతంలో ఒక అవ్యయం. దీన్ని ప్రయోగించే వాక్యంలో తత్సంబంధి పదానికి ద్వితీయా పంచమీ విభక్తుల్లో ఏదో ఒకటి రావచ్చునని 'పృథగ్వినానానాభిస్తృతీయ[illegible] స్యామ్ (2-3-32) అనే సూత్రం చెబుతుంది. రామా, రామేణ లేదా రామాత్ 'వినా' అని సంస్కృతంలో ఉంటుంది. తెలుగులో ఈ యవ్యయాన్ని ప్రయోగించినవాడు విశ్వనాథ సత్యనారాయణ. ఆయన ఈ సందర్భంలో సంబంధి పదానికి ద్వి[illegible] (నిన్ను వినా ఘటిల్లునె - కల్పవృక్ష - బాలకాండ - 151) తృతీయను (నీ చేత వినాగ గరిక పోచైౖ నాకదలదు - కల్పవృక్ష - అయోధ్య - అనసూయ - 100) ప్ర[illegible]గించాడు. ఈ సందర్భంలో పంచమీ విభక్తి ప్రవృత్తి ఉన్నది. కాని అట్టి ప్రయోగం తెలుగులో లభింప లేదు.

'రాము వినా' (కల్పవృక్ష-అయోధ్య అభిషేక 217,221)

'ఈ రాము వినా [illegible] జాల' (కల్పవృక్ష-కిష్కింధ నూపుర 341)

'లక్ష్మని సాటి యన వచ్చును' (రాధికా సాంత్వనము 1-29) అనే ప్రయోగంలో తుల్యార్థంలో ద్వితీయా విభక్తి (లక్ష్మని) ప్రయుక్తం గావటం గుర్తింపదగును. తుల్యార్థైరతులోపమాభ్యాం తృతీయాన్యతరస్యామ్ (2-3-72) అనే సూత్ర తుల్యార్థంలో షష్ఠీ తృతీయలు మాత్రం సంస్కృతంలో అనుమ

[illegible] ...లు. కాని తెలుగులో తుల్యార్థంలో ద్వితీయా విభక్తి ప్రయుక్తమయి నది. సంస్కృత వ్యాకరణ నియమాలకు లొంగనట్టియు, తెలుగు వారికి సొంత మైనట్టిదియు నీ ప్రయోగ మిది.

సంస్కృతంలోని పంచమీ విభక్తికి 'వలన' ప్రత్యయాన్ని తెలుగు కవులు ప్రయోగించారనటానికి క్రింది ప్రయోగాలు తోడ్పడుతాయి.

తిర్యక్కుల వలన	హరివంశ	4-21
నీవలన వరంబు	,,	4-22
వనరుహాసను వలన లబ్ధవరుండు	,,	4-197
పైన తేయుని వలన నవతరణం బొనర్చి	,,	5-10
[illegible] మనకపాయంబు	,,	5-99
భూతంబుల వలన జావు లేకుండ	,,	5-99
గోవృద్ధుల వలన నర్చనంబు లొంది	,,	6-104
తరువు వలన నానితంబులై	ఉత్తర హరివంశ	4-90
వాహ[illegible] నవతీర్థులు	,,	8-248
గంధర్వ పతివలన ప్రీతినొంది	,,	9-198
వెలనాటి చోడుని వలన	నృసింహపురాణం	1-9

ఈ పంచమి అనంతర కాలంలో ద్వితీయ (వాహనాన్ని దిగి) లేదా తృతీయ (నీచేత వరము పొంది) ప్రయుక్తమయినట్లు పరిశీలనవలన తెలుస్తుంది. పై రీతి పంచమీ విభక్త్యంత ప్రయోగము సంస్కృత విభక్తి విన్యాసమునకు ప్రతిరూపమే గాని తె[illegible]దు. పై ప్రయోగాలన్నీ శ్రీనాథునకు ముందరి కాలానికి చెందినవే. కాలక్రమాన ఈ విధాలైన ప్రయోగా[illegible]

'[illegible] ప్రదించిన పుత్రుడు' (విజ్ఞానేశ్వరీయము, ఆచారకాండ 195) అనే ప్రయోగం '[illegible] ప్రదయామాస [illegible] వ్యయం సుతం' అన్న రామాయణ ప్రయోగాన్ని పోలి ఉంది. బిడ్డనుగన్న తల్లిని క్షేత్రముగ హిందువులు గుర్తించినందున తల్లికి అధికరణ కారకం వస్తుంది. అందువల్ల సప్తమీ విభక్తి సరిపోతుంది.

"భార్య గలుగునందు బడయుదీవు సుతుని" (మార్కండేయ పురాణము 7-99) అనే ప్రయోగంలో 'అందు' అక్షేత్రము నందు అనగా నాభార్య యందని అర్థాన్ని గ్రహించాలి

సప్తమీ విభక్త్యంతాలకు విశ్వనాథ సత్యనారాయణ తన రామాయణ కల్పవృక్షంలో విశేషార్థంలో ప్రయోగించాడు

'పాదముల యందు [illegible]' (కల్పవృక్ష-అయోధ్య-ప్రస్థాన 8)

'పెద [illegible] ప్రమొక్క' (కల్పవృక్ష [illegible] 458)

'పద [illegible] ప్రమొక్కు' కల్పవృక్ష-ఆరణ్య-దశవర్ష-941) అనేవా ప్రయోగాలు. ఈ సందర్భంలో సప్తమిని సంస్కృతంలోగానీ ఆంధ్రంలోగాని [illegible] ర్యం. ఇక్కడ షష్ఠిని వాడుతాకు 'పారయోః' అనేది పాద శబ్దానికి షష్ఠిద్వివచన ప్రత్య [illegible] ఈ శబ్దానికి సప్తమీ ద్వివచనం గూడ యిదే. సంస్కృతంలో షష్ఠి విభక్తిలో ఉద్దిష్టమైన ప్రయోగాన్ని విశ్వనాథ సప్తమీ విభక్త్యంతంగా గ్రహించి తదనువాదం గావించారా అని సందేహం గలుగుతుంది కాని ఆ మహామనీషి పాండిత్య ప్రకర్ష దృష్ట్యా ఈ యంశాన్నంగీకరింపలేము. అయినా ఇది ధీమంతుల ప్రమాదమని సర్దుబాటు చేసుకుందామనుకున్నా అంత టితో సరిపోదు.

ఈ కవి సప్తమిని మరో విశేషార్థంలో గూడ కల్పవృక్షంలో ప్రయోగించాడు. పాద, శిరస్, గ్రీవముల ఖండనం మనం చెప్పవలసి వస్తే పాదాదులను [illegible]

ఇలాంటి సందర్భాల్లో సప్తమీ విభక్తిని ప్ర[illegible] సంస్కృతాంధ్రాల్లో అశ్రుతపూర్వం. విశ్వనాథ ఇలాంటి ప్రయో[illegible]ంచాడు. ఈ క్రింది ప్రయోగాలను పరిశీలించండి.

"పా[illegible] నరికెదను" కల్పవృక్ష-అయోధ్య-జటాయ (195)

"[illegible] నిర్దుంచెద" (కల్పవృక్ష [illegible] (888)

మరో సందర్భంలో గూడ విశ్వనాథ సప్తమీ విభక్తిని అపూర్వ సన్ని వేశంలో ప్రయోగించాడు.

"తమ్ముని రాముదు బాహువు లందు గైకొని" (కల్పవృక్ష-అయోధ్యా-పాదు- 840)

ఈ సందర్భంలో బాహువులతో అని తృతీయా విభక్తిని ప్రయోగించటం మనకు [illegible] విశ్వనాథ ఈవిధంగా తనదని గుర్తింపదగిన విశేషాన్ని

విభక్త్యంతాలలో ముఖ్యంగా 'అందు' అనేదాని విషయంలో చూపించాడని తలంపనగు.

"నీ కాయుస్సున స్వస్తి" (కల్పవృక్ష - సుందర - ఉషఃఖండ 294) ఇందులో స్వస్తి విశేషార్థంలో ప్రయుక్తం. 'ఆయుస్సున' అనే సర్వ్యాశ్శా ఈ క్రియకన్వయం. 'స్వస్తి' అనేదానికి విరామార్థం వచ్చింది. యజ్ఞాదికార్యాలు నిర్విఘ్నంగా ముగిసిన తరువాత యజమానికి ప్రేక్షకులకు శుభాన్ని వాంఛిస్తు చదివే మంత్రాలను 'స్వస్తి, రు. శుభాశంసనము దీని యుద్దేశం. ఈ తంతుతో క్రతువు ముగుస్తుంది కాబట్టి స్వస్తికి విరామార్థం వచ్చింది ఈ యర్థాన్ని కవి పై ప్రయోగంలో వివక్షించాడు. పైగా దీన్ని ఉద్దేశించి నందున 'ఆయుస్సున' అని వాడాడు. ఇది వినూత్నత భాషలో గల విభక్త్యంతాలకు విశేషార్థాల్లో రూఢి గలగటానికి మార్గం తోర్పడుతుంది.

షష్ఠీ.- సంబంధ సామాన్యంలో షష్ఠీవిభక్తి సంస్కృతంలో ప్రయుక్తమవుతుంది. కర్తృ-కరణాది విశేష సంబంధాలే దీనివల్ల చెప్పవీలుగాదు కాబట్టి షష్ఠినుంచి ఎలాంటి కారకాన్ని సంస్కృత వ్యాకరణం వివక్షించి యుండలేదు. దూర ... ర్థల్లో షష్ఠీవిభక్తిని సంస్కృతంలో ప్రయోగిస్తారని, దూరాంతికార్థషష్ఠ్యన్యతరం స్యామ్ (2-3-34) అనే సూత్రం విధించింది. షష్ఠిమాత్రమే గాక ద్వితీయా తృతీయా పంచమీ విభక్తులు గూద ఈ విభక్తికి రావచ్చును.

అంతికార్థాన్ని వద విదూరార్థాన్ని మాత్రం తెలుగు కవులీ సందర్భంలో గ్రహించారనిన్నీ ద్వితీయ తృతీయ ... విరనాది షష్ఠినిమాత్రం తెలుగువారు వాడారని ఈ క్రింది ప్రయోగాలు విశదం గావిస్తాయి.

నన్నయ :- 'సలిపెడి శుభ కార్యములకు బాపి' 3-3-277

తిక్కన :- పాండు నృపతి భాగమునకు బాపి 11-1-39

— ఆపదలకు బాపి సంపదలకు ... Near (అంతిక) (18-3-386)

పై ప్రయోగంలో ఆపదలకులోని షష్ఠీదూరార్థాన్ని ... షష్ఠి అంతికార్థాన్ని చెబుతున్నట్లు గ్రహించనగు. ఆపదలకు దూరంగా పోయాడు సంపదలకు మిక్కిలి దగ్గరివాడయినాడని ఈ సందర్భంలో మనం గ్రహింపగలం.

— ... రథంబుపై నిడికొనియనికి దొలగిపోయె 8-3-164

— ద్రోణి యతని దన రథంబుపై నిడికొని యనికి దొలగి చనియె 8-3-135

— తేరుతాను గయ్యంబునకు తొలగంగవోతె 8-3-370

— ధర్మతనయుండు [illegible] దిక్కన కురవడించె (Near- అంతిక) (7-3-500)

శల్యుండు కృతవర్మని తేరుపైకి లంఘించెను గిరికిదాటు సింగము భంగిన్ (Near-అంతిక) 6-1-285

శల్యుడు తేరుకున్నాడనీ సింహంగిరి నధిరోహించిందనీ ఈ ప్రయోగం చెబుతుంది. షష్ఠికి అంతికార్థాన్ని వివక్షించే సంస్కృత వ్యాకరణాంశాన్ని [illegible] చే [illegible] టే ఈ ప్రయోగార్థం తెలియ పీలుగాదు.

"భవదాజ్ఞకు మీరుదునే" అనేది తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో (5-67) ని ప్రయోగం సీయాజ్ఞని కాదని దూరంగా నేను పోలేననేదీ సందర్భంలో సిద్ధించే అర్థం.

కర్ణుడు రణభూమికి దొలగి చనియె అనేది ఎఱ్ఱన భారత భాగం (3-4-401)లోనిది.

"కలనికి,దొలగించె" హరివంశ. ఉత్తరభాగం 3-101

"శిరంబు శరీరంబునకు బాపె" హరివంశ ఉత్తరభాగం 9-108 అనే ఈ ప్రయోగాలు షష్ఠికి దూరార్థాన్ని వివక్షించిన ప్రయోగాలు.

"వేసిన నసురయు వికృతాంగుడగుచు
ప్రాసి ప్ర[illegible] పడియె తత్తనువు" రంగనాథరామాయణ పుట356

"సూరత సౌఖ్య[illegible] [illegible]వించుటకు బాసి వరాహ (హరి) 3-280

"కాంతికింబాసె పెరరాజకోటి" వసుచరిత్ర 5-92

"చిల్వకాటునకు గతాసుడు" బుద్ధచరిత్ర 4-5

"చరణంబులకుం బాసిన బంగారు నూపురము" బుద్ధచరిత్ర - 3-148

"చెక్కుటద్దములకు బాసి గళితమైన [illegible] దల[illegible]" ,, - పై

"వక్షోజములకు బాసి భ్రష్టమైన హారము" ,, - పై

"హస్తములకు బాసి గళితమైన కంకణము" ,, - పై

"[illegible] బాసిన మొలనూలు ,, - పై

"తొయ్యలితొల్లింటి కాయము యోగాగ్నికినిడి" దేవీభాగవత (అంటిక) 7-841 ఇందంటికార్థం కవ్యభిప్రాయం.

"రోహితుడు మృతికి రక్కి తనంతనలేచె" (దూర) దేవీభాగవతం 7-769 ఇందు దూరార్థం సందర్భోచితం

"జనంబులాద్రకు న్విరహితులు" (far దూర) కల్పవృక్ష-బాల-228 ఈ యర్థాలను షష్ఠీ విభక్తి ప్రత్యయం అయిన 'కు' అనేదానివల్లనే గాక తది తరము లయిన పదాలవల్ల వ్యక్తీకరించటం తెలుగు వాక్యాల్లో లేక పోలేదు.

నన్నయ:- "రణంబు వెల్వడ రథంబీడ్చికొని" (8-1-167) రథంబు రణంబునకు బాపి అనే ఈ వాక్యార్థాన్ని షష్ఠీ విభక్తి చెప్పజాలి యుంటటం గమనింఛాలి.

తిక్కన:- "కృప ఒద్యుండు రథంబు పీదబడిన తత్సారథి తేరుతొలంగం దొలుకొనిపోయె" (7-5-6) తత్సారథిరణంబునకు రథంబు తొలగించెనని షష్ఠీ విభక్తిని ప్రయోగించి [illegible] [illegible]న్ని చెప్పవచ్చును.

"తురంగ మోత్తమ మూమేధి నీశ్వరు తేరచ్చటువాయ నీడ్చికొని పిల్వం బారె దుర్వారమై" (7-4-76) అచ్చటికి నాయనిని షష్ఠీ విభక్తితో నీ వాక్యార్థాన్ని చెప్పవచ్చును.

"సూతుండు రథంబుగొని పోయె తొలగ" (4-5-177) రణంబునకు తొలగ అని దీన్ని షష్ఠ్యంతంగా ప్రయోగింపనగు.

వరాహ పురాణ (హరిభట్టు)

"తచ్ఛిరము గాత్రముతో పెడబాసి" 4-214

ఇక్కడ గాత్రమునకు, అని ఉంచేసరిపోతుంది

గమనిక :-

"రథికిమ్మగాని యెదసా

రథి ధృతిమెయి గావవలయు రథియును దత్సా

రథి గావ వలయు రథిసా
రథులు పరస్పరము శరీర రక్షకులగుటన్"   8-1-173

యుద్ధానికి [illegible] ఈ నియమాన్ననుసరించి కల్పి[illegible]
పై ప్రయోగాలు. నిర్ధార షష్ఠిలో 'లోపల' వర్ణకం అవుతుంది సూరి. ఈ క్రింది ప్రయోగాల్లో 'కు' నిర్ధారణ షష్ఠిలో ప్రయుక్తం

తిక్కన :- "మానవులకు బ్రాహ్మణుండు వరిష్ఠుండు" 14-2-161 ఇలాంటి ప్రయోగం వరాహ పురాణంలో గూడ ఒకటి గలదు.

"తదాదిత్యులు పన్నిద్దరకు పెద్దవాడు" (వరహ-5-89)

"నిద్దుర గంటికి లేక" (అన్నమయ్య-12-1)

"నీకాయువునన్ స్వస్తి" (కల్పవృక్ష-సుందర-దివా-879) మొదలైన ప్రయోగాల్లో షష్ఠి సంబంధ సామాన్య బోధకము.

"తపమునకు నుండె నంబికాధవుని గూర్చి" (శృంగార [illegible] 2-110) అనే ప్రయోగంలో షష్ఠి చతుర్థికి మారుగ ప్రయుక్తం. 'తపసే' అనే సంస్కృత పదానికిది యనువాదం. 'తపసే' అనే దానికి 'తపము గావించు పనికి' (హరివంశం 2-20) అనిన్నీ తపమునకు (హరివంశం 2-28) అనిన్నీ ప్రయోగించినందున సంస్కృత పదాల [illegible] ప్రాథమికదశ ద్యోతక మవుతుంది.

"వాసుకికి ఘోర తపం బొనరించి" (సింహాసన ద్వాత్రింశిక 1-168) అనే ప్రయోగంలో షష్ఠివిభక్తి ఉద్దేశార్థకంలో రావలసిన కూర్చి, గురించి అనే వానికి పర్యాయంగా వచ్చినట్లు గుర్తించాలి.

"తదీయ హస్తంబు నిజహస్తంబున అవలంబించి" (హరివంశం, పూర్వ భాగం 7-192) అనే ప్రయోగంలో గల 'హస్తంబున' అనే తృతీయాంతం 'హస్తేన' అనే సంస్కృత సుబంతానికి పర్యాయంగా ప్రయుక్తమని గ్రహింప నగు. "హస్తేనహస్తంపరిగృహ్య" (రఘువంశం 7-21) అనే కాళిదాసు ప్రయోగంలో గల తృతీయాంతం ఈ సందర్భానికి తగిన ప్రకరణంలో ప్రయుక్త మనదగును.

ఈ క్రింది ప్రయోగాల్లోని ప్రత్యేకత గమనించదగును.

"బహువత్సరాత్మకంబగు కాలంబు" (హరివంశం 1-55)

"స్ప్రమ ... పొందె" (హరివంశం 2-173)

పైది ప్రయోగంలోని 'స్ప్రమాజు' చర్చనీయం సమ్పూర్వ మందున్న రాజన్ శబ్దం తత్సమంలో 'స్ప్రమాట్' అవుతుంది. దానినుండి ఉగా... గలుగగా 'స్ప్రమాట్టు' అని అవుతుందేగాని 'స్ప్రమాజు' అని బాలవ్యాకరణం సిద్ధింపదు.

"సకలరాజ్యంబు సుతులకు సత్కరించి" (హరివంశం 3-56) అనే ప్రయోగంలోని వైశిష్ట్యం గు...

"కామినీ జాతిలోనైక కష్టగాదె" (హరివంశ ఉత్తరభాగ 8-192) అనే ప్రయోగంలో విభక్తి విరహితంగా 'కష్ట' ప్రయుక్తం.

"కష్టమృత్యు ప్రసక్తికి బాలయ్యె" (హరివంశం-ఉత్తరభాగం 4-150)

"అభీతి దానికరణంబు గావింపుము" (హరివంశం ఉ. భా. 5-59)

"అంతర్ధానంబున పొందె" (,, ,, ప్రె 7-280)

"భిక్షాకృత్యయాచ్ఞార్థము" (,, ,, ప్రె 7-139)

అనే ప్రయోగాల్లోని ప్రత్యేకత గమనింపదగును. సంస్కృత వాక్యము లందువలె విశేషణ విశేష్యములు తుల్య లింగవచన విభక్త్యంతములుగ నుండు నట్లు ... దేవతాస్తుత్యాకాలయిన పద్యాలల్లో షష్ఠ్యంతాల్లో గననగును.

సుప్తిఙంతాలు

వృక్షేణ మొదలైన సంస్కృత విభక్త్యంతాలూ, అస్తి మొదలైన తిఙంతాలు, గత్వా, గంతుం మొదలైన కృదంతాలు, అపి, తుహి మున్నుగాగల అవ్యయాలు తెలుగులో చేరరాదని కేతన తన ఆంధ్రభాషా భూషణంలోని 29 పద్యంలో స్పష్టం గావించాడు. ఈ పద్యాన్ని వ్యాఖ్యానిస్తూ డా॥ తి. నాగయ్య తన ఆంధ్రవాఙ్మయ సమీక్షలోని పుట 44 లో కేతనకు మునుపిలా ప్రయోగించే వారనీ ఆ పద్ధతిని ఈయన నిషేధించాడనీ వ్యాఖ్యానించాడు.

కేతన ఈ నిషేధాన్ని చేసినప్పటికీ ఆయన కనంతర కాలంలో వీని ప్రయోగం తెలుగులో చూపడుతుంది. కేతనకు [illegible] ప్రయోగాలు గావించినట్ల[illegible]గా లేవు. కాబట్టి ఈ విషయంగా నాగయ్య ఊహ అర్థరహితమని గ్రహించాలి.

తు-చ అనేవి సంస్కృతంలో అవ్యయాలు. పాదపూరణకోసం వీటిని సంస్కృత కవులు ప్రయోగిస్తారు. కవి ప్రతిపాదించే అంశంతో పాదపూరకాలకు [illegible] వీటిని గూడ [illegible]సే ఆంధ్రీకరణాన్ని తూ-చా తప్పక చేసిన యనువాదం అంటారు. వాడూ-వీడూ అమ్మా-నాన్నా ఇత్యాదుల్లో హ్రస్వం దీర్ఘంగా మారటం మన [illegible]రంలో గద్దు. అన్నాదమ్ములు, అని కావ్యభాషలో గూడ పూర్వపదాంత్య స్వరానికి దీర్ఘం ఆదేశం గావటం వ్యాసకర్తలు గుర్తించారు. ఆ సంప్రదాయాన్ననుసరించి పై రెండవ్యయాల్లోని హ్రస్వాలకు దీర్ఘ[illegible] తూ-చా, అని ఏర్పడుతుంది. ఈ అవ్యయాల జంటను ఈ క్రింది తెలుగు కవులు వాడియున్నారు. ఈ ప్రయోగాన్ని గావించిన ఆంధ్రకవుల్లో పిల్లలమర్రి పిన వీరభద్రుడికి అగ్రతాంబూలం లభించింది.

తూచాతప్పక యుండ	శృంగార[illegible]	4-184
,,	విక్రమార్క చరిత్ర	1-110
,,	కాళహస్తిమహాత్మ్యం	1-120

,,	రాజశేఖర చరిత్ర	2-102
,,	నానారాజ సందర్శనము పుట	725
,,	జయంతి	1-245

'న' అనేదొక అవ్యయం. ఇతి అనేది మరొక అవ్యయం ఈ రెండు దగ్గరకు వస్తే సంధించి 'నేతి' (గుణసంధి) అని రూపం సిద్ధిస్తుంది.

'నేతినేతి వాక్యాలు' (వాశిష్ఠరామాయణం 4-260) అనే ఈ ప్రయోగంలో 'నేతి' అనేది ఉండటం గమనించాలి.

'వినా' అనే అవ్యయాన్ని ప్రయోగించిన తొలి తెలుగు కవి ఎఱ్ఱన. అనంతరం ఈ ప్రయోగం మరుగుపడగా మరల విశ్వనాథ [illegible] ఈ ప్రయోగాన్నుద్ధరించాడు.

'నిన్ను వినాఘటిల్లునె'	(కల్పవృక్ష బాలకాండ 151)
'ఈ రాము వినా'	(,, ,, 154)
'సీతత వినాగతిక పోచైన గరలదు'	(,, అయోధ్య-అనసూయ 100)
'అవినాస్థితి'	(,, ,, ప్రస్థాన 282)

అని వినాతో నఞ్ సమాసాన్ని గల్పించి కావించిన ప్రయోగమిది. 'అథ' అనేది మరో అవ్యయం ఇందలి 'థ' ప్రాసగా రామాయణ కల్పవృక్షం బాలకాండలోని 188 పద్యంలో ప్రయుక్తమై[illegible]టం గమనించదగును

'వృథా' అనేది మరో అవ్యయం. దీన్ని తాళ్ళపాక అన్నమాచార్యులు 1-84. 217 సంకీర్తనల్లో చాలాసార్లు వాడాడు. తిరుపతి వేంకట కవులు పాణిగృహీత (8-79)లోను, సుశీల (5-85)లోను వాడారు. ఆత్యాధునికులైన శ్రీశ్రీ కవిత్వంలో గూడ ఈ యవ్యయం చోటు చేసుకుంది

నానారాజ సందర్శనం 42 పుటలో గల తథాస్తు అనే ప్రయోగంలో 'తథా' అనే అవ్యయం ప్రయుక్తంగావటం గమనించాలి.

'అన్యథాగా' (సుశీల 5-12) అనే అవ్యయాన్ని గూడ తిరుపతి వేంకట కవులు ప్రయోగించి ఉన్నారు.

రామాయణ కల్పవృక్షంలోని, అయోధ్యా కాండంలో గల ప్రస్థాన ఖండంలో 'క్వచిత్' అనే అవ్యయం చాలాసార్లు ప్రయోగించబడినది

తెలుగు కావ్యాల్లో సంస్కృత సుబంతాలు కొన్ని ప్రయుక్తాలయినాయి. వీని ప్రయోగం అవ్యయాల ప్రయోగాల కన్న కొంత ప్రాచుర్యత గాంచి ఉన్నట్లు గ్రహింపనగును

ప్రథమా విభక్త్యంతాలు

ప్రీతః అనే సంస్కృత ప్రథమైక [illegible]న్ని వరాహ పురాణం (9-84), జైమిని భారతం (7-220) ప్రయోగించాయి.

'అహం బ్రహ్మీభవించు' (ప్రబోధ చంద్రోదయం 1-70) అనే ప్రయోగంలో 'అహం' అనేది అస్మచ్ఛబ్దానికి ప్రథమైక వచనాంత రూపము. కేవల విభక్త్యంతాలు ప్రయుక్తాలు గారాదని వృష్ణేణ (తృతీయ) దక్షాయ (చతుర్థీ) ఇత్యాదులనిచ్చాడు. నిషిద్ధాలల్లో ప్రథమాంతాలు లేకున్నా ఈ సంద ర్భాన్ని బట్టి అన్ని విభక్త్యంతాలూ నిషిద్ధాలని మనం గ్రహించటం [illegible] అహంను ప్రయోగించిన ఈ ప్రయోగాలీ సందర్భంలో గుర్తింపదగినాయి.

అహం బ్రహ్మీభవించుట (పరమయోగి విలాసము పుట 181)

అహంపూర్వికత (ఉత్తరరామాయణము 2-40)

అస్మచ్ఛబ్దానికి ప్రథమైక వచన రూపమైన 'త్వం' అనేదాన్ని తెలుగులో ప్రయోగించిన తిరుపతి వేంకట కవులు. త్వంకారోక్తులు (నానారాజ సందర్శనము 578) అహంకార అనే దాని సామ్యంవల్ల త్వంకార అనేది నిష్పన్నమయినదని గ్రహింపనగును.

యత్ అనే సర్వనామ శబ్దానికి ప్రథమా ద్వితీయ ఏకవచనాంతరూపం 'యత్' అనేది. సమాసాల్లో గూడ ఈ రూపమే నిలుస్తుంది. అలాంటి యత్ అనే దాన్ని విశ్వనాథ స[illegible] తన రామాయణ కల్పవృక్షంలోని బాలకాండలో గల 71 పద్యంలో ప్రయోగించారు. 'తదర్థము' అనే ప్రయోగం గూడ పై పద్యంలోనే గలదు. 'తత్' అనే సర్వనామ శబ్దానికి [illegible]ంలో ప్రథమ ద్వితీయైక వచనాంతాల్లోను, సమాసాల్లోను సిద్ధించే రూపం 'తత్' అనేది. ఈ క్రింది ప్రయోగాల్లో నక్తం, మృదు, యత్, తత్ అనే సంస్కృత సుబంత ఘటిత పదబంధాలు గ్రహింపదగినవి.

'నక్తంమూర్తి' (రామాయణ కల్పవృక్ష-అయోధ్య-ప్రస్థాన 485)
'యదన్నుడు' (,, ,, పాదు 309)

'తదన్నుడు'	(,,	,,	,,	పై)
యత్కించిత్తు	(రామాయణ కల్పవృక్ష-సుందర	-	దివా	328)
యత్ప్రతిభా	(,,	,,	ఉష:ఖండ	281)
తత్ప్రతిభా	(,,	,,	,,	పై)
మృద్వీతర్దిక	(,,	,,	ఊర్వశి	85)

గమనిక - మృదు అనే ఉకారాంత రూపంలో తుది స్వరానికిందు లోపం వచ్చింది.

'ఏతదాత్మ' ఖడ్గసృష్టి పుట 18

సంబోధన ప్రథమా విభక్త్యంతాలు

సంబోధనాంతాలల్లో అంత్యస్వరానికి దీర్ఘం తెలుగులో వస్తుంది. ఓరామ, లేదా ఓరామా, అని గూడ అనవచ్చును. ఓ శబ్దంబును తొరంగియు సంబుద్ధ్యావము ప్రయుక్తం గావటం తెలుగులో గలదు. సంబోధనంబునందు బహువచనంబు తుది య[illegible]కు దీర్ఘంబు విభాషనగు. (బాల-తత్సమ-33). ఈ ప్రకరణంలోని 35 సూత్రం ఉదంతము మహద్వాచకము అయిన నామాలల్లోని, దు స్థానంలో ప్లుత ఊకారం రావటాన్ని [illegible] ఏతావాతా [illegible]ల్లో మహద్వాచకాలకు మాత్రం సంబోధనలో దీర్ఘంగ [illegible] దానివల్ల 'గురూ' ఇత్యాదులు నిష్పన్నాలవుతాయని గ్రహింపగలం.

తెలుగు కావ్యాల్లో ప్రయుక్తాలైన సంస్కృత వాక్యాల్లోని స[illegible]ల్లో గూడ అంత్యస్వర దీర్ఘాన్ని తెలుగు కవులు ప్రయోగించారు. హా లక్ష్మణా! హతోఽస్మి యనుచు' అనే ఈ ప్రయోగం భాస్కర రామాయణంలోని అరణ్యకాండలో 2-220 పద్యంలోనిది. ఇందు లక్ష్మణ అనే సంస్కృత సంబుద్ధ్యంతానికి దీర్ఘాన్ని కవి కల్పించాడు. లక్ష్మణశబ్ద[illegible]ంత పుంలింగము. దీనికి సంబుద్ధిలో హే లక్ష్మణ అనిగానీ లక్షణ అనిగానీ ఉంటుంది. అంతేగాని ఈ సందర్భంలో తుదిస్వర దీర్ఘత సంస్కృత సంప్రదాయం గాదు. సంస్కృత వాక్యంలో తెలుగు పదాలకు వలె తుదిస్వర దీర్ఘతను తెలుగు కవులు గనిపించారు.

'దామోదర! ప్రీతో భవతని' (వరాహ నంది 9-34) అనే ప్రయోగంలో సంబుద్ధ్యంతమైన 'దామోదర'కు అంత్యస్వర దీర్ఘం రాలేదు. ఇది సంస్కృత భాషకు విధేయమైన వాక్యము.

నిరంకుశోపాఖ్యాన కర్తయైన కందుకూరి రుద్రకవి సంస్కృత భూయిష్ఠమైన రచనలో 'జయపాలా, జయశీలా, భక్తజనతాలోలా' (3-53) అనే ప్రయోగాలను దీ[illegible] వాడాడు. సంస్కృత భాషామయమైన పై పద్యంలో సంబుద్ధ్యంతాలు దీర్ఘాంతాలు గావటం తెలుగుదనం.

తాళ్ళపాక అన్నమాచార్యులు వ్రాసిన సంకీర్తనల్లో కొన్ని సంస్కృత భాషలో ఉన్నాయి. ఆ సంకీర్తనల్లో స[illegible] కొన్ని హ్రస్వాంతాలుగా ఉండుటకు బదులుగ దీర్ఘాంతాలుగా ప్రయుక్తాలయి ఉన్నాయి. ఇది సంస్కృతంపై తెలుగు తన ప్రభావాన్ని నెరపిందని చెప్పటానికి సహకరిస్తుంది.

'జగన్నాధా' అన్నమయ్య 1-323 (నాలుగుమార్లు)
'సరసిజనేత్రా' ,, ,, ,,
'నారసింహా' ,, 1-453

తిరుపతి వేంకట కవులు తమ నానారాజ సందర్శనంలో (పుట 42) 'హే దేవీ ! శాంకరీ, మనోహారిణీ అనే దీర్ఘాంతలయిన సంబోధనాలను సంస్కృత భూయిష్ఠమైన రచన మధ్యలో గావించి యుండటం గమనింపదగును.

పీరి బుద్ధచరిత్ర (3-104)లో సంబుద్ధ్యంతమైన 'శివ' అనేది సంస్కృత పద్యంలో 'శివా ! శివా !' అని దీర్ఘాంతంగా ప్రయుక్తమై ఉంది.

విశ్వనాధ సత్యనారాయణ కల్పవృక్షంలోని అయోధ్యా కాండలోని పాదూ ఖండంలో గల 303 పద్యంలో 'సర్వాత్మా పాలక పరమేశా ! భుంక్ష్వ' అనే సంస్కృత పదంలోని [illegible] ద్ధ్య[illegible] తాన్ని ... పరమేశా, అని దీర్ఘాంతంగా ప్రయోగించి ఉండటం ఈ సందర్భంలో గుర్తింపదగిన అంశం.

తెలుగు కావ్యాల్లో ద్వితీయా విభక్త్యంతాలు ప్రయోగం గనరాలేదు. తృ[illegible] ప్రయోగం కొంతవరకు గలదు.

'వాచ్' అనే స్త్రీలింగమైన శబ్దం. దీనిపై నుంచి తృతీయైకవచనంలో 'వాచా' అనే రూపం సిద్ధిస్తున్నది ఇందలి దీర్ఘాన్ని హ్రస్వాన్నాదేశం గావించి 'వాచయనగు' అని పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో 92వ పుటలో ప్రయోగించాడు.

వాఙ్మాధురి అని సమస్త రూపాన్ని ప్రయోగించటానికి మారుగా నంది మల్లయాది కవిద్వయం తమ వరాహపురాణంలో గల 7-60 పద్యంలో 'వాచా

మాధురి' అని ప్రయోగించారు. ఇందు 'వాచా' అనేది తృతీయా విభక్త్యంత మనుట స్పష్టము. కాళహస్తి మహాత్మ్యం 2-91 గలో వాచా ప్రౌఢి అనే ధూర్జటి ప్రయోగం వాక్ప్రౌఢి, అనే సమస్త రూపానికి బదులుగా వాడినది. ఇందలి 'వాచా' అనేది తృతీయాంతం. 'వాచా చాతుర్యము' అనే ప్రయోగం మల్లన రచిత రాజశేఖర చరిత్రము (2-102) లోనిది, ఇందలి 'వాచా' తృతీయాంతం 'వాచారచన' వైజయంతీ విలాసము 4-29, సమయోచిత వాచా ప్రౌఢిమ గల, వాచా పరుషములాడి అనే ప్రయోగాలు రెండూ పరమయోగి విలాసంలోని 4-52లోనివి. తిరుపతి వేంకట కవులు తమ దేవీ భాగవతంలోని 587 పద్యంలో వాచా నైపుణి అని వాడియున్నారు. వీరి నానారాజ సందర్శనం లోని 864 పద్యంలో 'వాచా రూఢి' అనే ప్రయోగం ఉంది. వీరి జయంతి కావ్యంలో (1-61) వాచా చాతుర్యము అనే ప్రయోగం గలదు

సం ‿ ‿ ‿ న 'శిరస్' అనేదాని నుంచి తృతీయైకవచనంలో ఏర్పడే 'శిరసా' అనేది మహిషాసుర మర్దని శతకంలోని 61 పద్యంలోని 'శిరసా వహించు' అనే ప్రయోగంలో గలదు.

రామాయణ కల్పవృక్షం బాలకాండలో మానస సరోవరాన్ని బ్రహ్మ మనసా కల్పించి (165) అనే ప్రయోగంలో మనస్ శబ్దానికి తృతీయాంత రూపం సందర్భ శుద్ధి గలిగి ప్రయుక్తం.

శిరసా :-

నృపుశిరసా చేసిన ప్రణతి	కల్పవృక్ష	బాల	299
శిరసా పరిధర్యము	,,	సుందర ఉష:ఖండ	295

శుచా :-

శుచామతి	కల్పవృక్ష	అయోధ్య	అభిషేక	298

వయసా :-

వయసా కడువృద్ధులు	కల్పవృక్ష	అయోధ్య	పాదూ	271

మనసా :-

మనసానిష్కృతి	కల్పవృక్ష	సుందర	పరరాత్ర	328

చతుర్థీ :-

నమోస్త్వమృత రు ‿ ‿ ‿ వరాహపురాణ (నంది) 9-54 ఇందులో 'రూపాయ' అనేది చతుర్థ్యంతం. తరువాత అచ్చుతో సంధించింది. ఈ సంధి

తెలుగులో వచ్చే పరస్వరైకాదేశం. ఇలాంటి సందర్భాల్లో సంస్కృతంలో సవర్ణ దీర్ఘసంధి రావాల్సి ఉంటుంది.

పంచమీ విభక్తి :-

నరకాత్ 1-4-80, అకస్మాత్తుగా 'ఖడ్గసృష్టి' పుట 51. ఇందులో అక 'స్మాత్' అనేది పంచమ్యంతం. దీని కుగామాన్ని ద్విత్వాన్ని హలంత సామాన్యాలకు వలె గలిగించి కవి ఈ ప్రయోగాన్ని గావించాడు. ద్వైవాద్యా ప్రాప్తించిన కల్పవృక్ష-అయోధ్య-పాదు-428. అకస్మాత్తుగా మహాప్రస్థానం పుట58. ప్రసంగవశాత్తూ ఖడ్గసృష్టి పుట 18. పుత్రాత్పరాజయి పూతుడు హంపీక్షేత్ర 47. 'ప్రసంగవశాత్' అనే దానికి ఉగాగమ ద్విత్వాలు గలిగిన యనంతరం [illegible] సికి దీర్ఘం అదేశ మయ్యింది. అందువల్లనే 'ప్రసంగవశాత్తూ' అని ఏర్పడింది.

షష్ఠీ :-

దేవానాం ప్రియులు	రా[illegible]		1-4
కులస్వార్థము	నాసికేతూపాఖ్యానము		1-186
[illegible]నహంకారము	బుద్ధచరిత్ర		4-191
గిరాంమూర్తి	ఖడ్గసృష్టి	పుట	48
సర్వేషాం	,,	,,	28
అపాం	త్వమేవాహం	,,	5

గమనిక :- దేవానాం ప్రియులనే దొక అలుక్సమాసము.

కులస్య అనే షష్ఠ్యంతం అర్థంతో కలిసినందున సవర్ణదీర్ఘ సంధి వచ్చినది.

సప్తమీ :

మకుటేష్వనంగ	పండితారాధ్య చరిత్ర	పుట59
నీరేజాత	వరాహ (నంది)	11-5
మధ్యేరంగశయానమూర్తి	వై[illegible]	1-49
వింధ్యగిరి మధ్యేకాననశ్రేణి	విప్రనారాయణ చరిత్ర	1-86
మూర్ధ్నిని	రేపాల రాజలింగకవి శతకము	44
తపోరక్షత్ర కవిత వాగ్దానులు	కల్పవృక్ష అరణ్య దశవర్ష	218

సర్వత్ర	ఖడ్గసృష్టి	పుట 28
సర్వత్రా మార్పులోచె	త్వమేవాహం	పుట 55.

గమనిక :- మకుచేషు అనే సంస్కృత సుబంతానికి అనంగ అనే అకారాది తెలుగు పదం పరంగాగా సంస్కృతీయమైన యణాదేశం సంధి గలిగింది. 'సిరేజాత' అనేది అలుక్సమాసము.

మూర్ధ్ని ని, అనేది తలను అనటానికి బదులుగ ప్రయోగింపబడినది. అంటే సప్తమ్యంతాన్ని తత్సమ ప్రాతిపదిక ఈయన గ్రహించినట్లు తోచును.

భూ, దివ అనే శబ్దాలకు రెంటికి తత్సమ ప్రాతిపదిక వానికి సప్తమ్యంత ఏకవచనంలో సంస్కృతంలో సిద్ధించే రూపాని కఠిన్నమని వ్యాకరణం 'భూది వో న్తుజాయత్తత' (ఆంధ్రశబ్ద చింతామణి) ప్రతిపాదించింది. ఈ యంశాన్ని బాలవ్యాకరణం తత్సమ పరిచ్ఛేదంలోని 62, మరియు 64 సూత్రాలు ప్ర[illegible]ు.

తపోరక్షత్రత అనేది తపోరక్షాయాం అనే స[illegible]నికి తుల్యార్థకం. ఇందులో త్ర త అనేది 'తస్మిన్' లేదా 'తస్యాం' అనే వానికి తుల్యం. సప్తమ్యంతంలో త్ర అనేది వస్తుందని 'సప్తమ్యాస్త్రల్' 5-3-10 అనే సూత్రం ప్రతిపాదించింది. ఇది అవ్యయము వంటిది గాబట్టి లింగ భేదాన్ని బట్టి దీని రూపంలో భేదంరాదు

కేతన నియమాన్ని ఖాతరు చేయకుండా సంస్కృత [illegible] తెలుగు కావ్యాల్లోకి దిగుమతి చేయటాన్ని వివరించాను. ఈ సందర్భంగా నాగయ్య తన వాఙ్మయ సమీక్ష (పుట 44)లో గావించిన చర్చ అనుచితమనీ కేతనకు పూర్వం కన్న అనంతర కాలంలోనే సంస్కృత సుబంతాలు తెలుగులోకి వచ్చాయనీ గుర్తించగలం.

ఈ సుబంతాలకు అజాది తెలుగు పదాలు పరంగా ఉన్నపుడు సంధివల్ల గలిగే మార్పులను ఈ క్రింద వివరిస్తాను.

'కుర్వన్' అనే స[illegible]నికి అజాది తెలుగు పదం 'అనగ' అదే పరంగాగ సంస్కృతంలో వచ్చే ఙముడాగమ సంధి (ఙమో హ్రస్వాదచి ఙము ణ్నిత్యకు 8-3-32) వచ్చిందని 'కుర్వన్ననంగ, అనే పాల్కురికి సోమనాధుడు

పండితారాధ్య చరిత్రలోని 88 పుటలో ప్రయోగించిన రూపంవల్ల గ్రహింపగలం. సంస్కృతాంధ్రాలకు సంధి చేయరాదు. ఒకవేళ చేస్తే తెలుగు భాషకు చెందిన సంధినే చేయాలని 'గంగను' ఇత్యాదులవల్ల వ్యాకర్తలు వివరించారు. క్వచిత్ సంస్కృతీయోऽపి ప్రాణేన వ్యత్యయో భవేత్ అనే యథర్వణ కారిక ఈ సందర్భంలో గుర్తింపదగినది. గంగ + అను అనే సంస్కృతాంధ్రాల సంధిలో సంస్కృతీయమైన సవర్ణదీర్ఘంగాక తెలుగులో వచ్చే పరస్వరైకాదేశం వచ్చింది అంటే సంస్కృతాంధ్రాలమధ్య సంధి రారాదు. వచ్చినా అక్కడ సంస్కృత భాషకు చెందిన సంధిగాక తెలుగునుడి కనువైన సంధి రావాలని వ్యాకరణం సూచించింది 'కుర్వన్ననగ' అనే పాల్కురికి సోమన ప్రయోగం ఈ పద్ధతికి విరుద్ధంగా ఉండటం గమనింపదగును. సంస్కృతాంధ్ర పదాల సంధిని నివారింపచే మన వ్యాకర్తలు మిశ్రసమాసాలను నివారించారని తలంపనగును. హలాది తెలుగు పదంతో [illegible] సంస్కృత పదాలు సమసించటాన్నంగీకరించిన కేతన ఈ యంశాన్ని సూచించినట్లు గ్రహింపనగును. అరాతి-పోరు, దంతి-కొమ్ము, పనస-పండు, క్షీరావర్ధవమాతురు ఇత్యాదివైరి సమాసాల నంగీకరించిన కేతన యభిప్రాయం సుస్పష్టం.

మకుటేష్వనంగ (పండితారాధ్య చరిత్ర పుట 55) అనే ప్రయోగంలో ఉకారాంత సంస్కృత పదానికి అజాది తెలుగు పదం పరంగాగా వ్యాకర్తలు నిర్దేశించిన పరసవర్ణం (గంగను) రాకుండ సంస్కృతీయమైన యణాదేశం రావటం గుర్తింపదగును.

వాచయనగ (పండితారాధ్య చరిత్ర పుట 92) ఇందులో మొదటి పదం 'వాచా' అని సంస్కృతీయా ఏకవచ[illegible] దీనికి అనగ అనే తెలుగు పదం పరంగాగా సంధిలో పరపదాది స్వరానికి యడాగమం గలిగింది. పూర్వ పదాంతంలోని దీర్ఘానికి హ్రస్వమాదేశమయినది. ఇక్కడ హ్రస్వం రావటాన్ని ఏ వ్యాకరణము ప్రతిపాదించి యుండలేదు. ఈ హ్రస్వత ఛందో నిర్బంధంవల్ల గలిగిం[illegible]

తన్మేఅస్తు (పండితారాధ్య చరిత్ర పుట 523) ఇందులో పూర్వోత్తర పదాలు రెండూ సంస్కృతాలే ఇలాంటి సందర్భాల్లో సంస్కృతంలో పూర్వ స్వరైకాదేశం వస్తుంది. అలావస్తే తన్మేస్తు అని గావాలి. కాని సంధిని చేయకయే

ప్రయో గి [illegible] ఇందలి విశేషం. సంధి వస్తే ఛందస్సుకు భంగం కలుగుతుందని ఈ సందర్భంలో కవి ప్రకృతి భావాన్ని పాటించాడని [illegible].

బ్రహ్మత్య (పండితారాధ్య చరిత్ర పుట 546) ఇది షష్ఠీ తత్పురుష సమాసము. 'బ్రహ్మణః + హత్యా' అనే పదద్వయ ఘటిత మీ సమాసం ఇందు సమాసిక లోపం రాగా ప్రాతిపదిక బ్రహ్మన్- అని [illegible], ఉంటుంది. ఇందులోని నకారం గూడ లోపాన్ని పొందుతుంది. (నలోపః ప్రాతిపదికాంతస్య 8-2-7) అనే సూత్రంవల్ల పోగా 'బ్రహ్మ + హత్య' అని మిగులతుంది. ఇక్కడ పరపదాదిలోని హకారానికి లోపం ప్రా[illegible] తద్రూపం సిద్ధించింది. కాని ఈ సందర్భంలో హకార లోపం వ్యాకరణ విరుద్ధం ఛందో నిర్బంధమే ఈ లోపానికి మూలమై ఉంటుందని తలంపనగును. బ్రహ్మహత్యలోని పరపదాది హకారం లోపించినట్లుగా 'బ్రహ్మణ + ఆశిషము' అనే ఉదాహరణంలో ఆశిషములోని 'ఆ' కారం లో[illegible] నిష్పన్నమై 'బ్రహ్మణ శిషము' అనే ప్రయోగాన్ని వరాహపురాణంలోని (2-94) తత్కర్తలు [illegible]దులు ప్రయోగించారు. దీనికి మూలకారణం ఛందోనిర్బంధమేనని మనం తలంపనగును.

జగదాంబ (భాస్కరరామాయణ సుందరకాండ 502) అనే మరో విశేష ప్రయోగం. 'జగతః అంబా' అని ఈ సమాసానికి విగ్రహం ఇందులో సామాసిక విభక్తి ప్రత్యయం లోపం రాగా 'జగత్ + అంబా' అని మిగులుతాయి కాబట్టి 'జగదంబా' అని సంస్కృత రూపము. 'జగదంబ' అని తత్సమ రూపం సిద్ధిస్తాయి గాని ఇందలి ద్వితీయ స్వరానికి దీర్ఘం రావటం వ్యాకరణ సంప్రదాయ సమ్మతం గాదు. ఛందోనిర్బంధంవల్ల ఈ సందర్భంలో దీర్ఘం వచ్చిందని తలంచటం సమంజసం.

గతహంకారుడు వరాహ (నంది) 9-22

'గత + [illegible]' అనే పదబంధం సంధివల్ల 'గతాహంకారుడు' అని కావలసి యుండగా నట్లు సవర్ణదీర్ఘ సహిత రూపానికి మారుగ పరపదాది 'అ' కార లోపయుత రూపాన్నీసందర్భంలో నందిమల్లయాది కవిద్వయం ప్రయోగించింది ఛందోనిర్బంధంవినా ఈ విషమైన ప్రయోగానికి మరో కారణాన్ని [illegible].

'అమృత [illegible]' వరాహ(నంది) 9-54 అనే ప్రయోగంలో 'రూపాయ'అనేది చతుర్థీ విభక్త్యంతమైన సంస్కృతనామం. దీనికి అజాది తెలుగు

పదం పరంగాగా గంగను అనే ప్రయోగంలో వచ్చినట్లు పరస్వరైకాదేశం వచ్చిం దని మనం గ్రహింపగలం.

సంస్కృత పదానికి పరంగా తెలుగుపద మున్నపుడు తెలుగు సంధి వస్తుందనటానికి 'రూపాయంచు' అనేది ఉదాహరణం తెలుగు పదానికి పరంగా సంస్కృతపదం ఉంటే సంస్కృత సంధి వస్తుందనటాన్ని 'పంటాన్వయ' అని శ్రీనాథుడు కాశీఖండంలో గావించిన ప్రయోగంవల్ల ఊహింపనగును. ఇక్కడ పంట+అన్వయ అని ఉండగా సవర్ణ దీర్ఘసంధి వచ్చినట్లు గుర్తించగలం. సంస్కృతాంధ్ర పదాల నడుమ తెలుగు భాషకు విధేయమైన సంధి మాత్రమే వస్తుందనటానికి మరో ఉదాహరణ నందిమల్లయాది రచిత వరాహ పురాణంలోని 11-8లోని పరమాత్మందురు అనేది ఉదాహరణ. పరమాత్మ+అందురు అనే ఈ సందర్భంలో పరస్వరైకాదేశం వచ్చింది. లేకుంటే సంస్కృతీయమైన సంధి వచ్చి పరమాత్మాందురు అని కావలసి వచ్చేది.

పాండురంగ మాహాత్మ్యంలోని 8-108లోగల 'శ్రీకాముక పరిషదానీకము' అనే ప్రయోగాన్ని పరిషత్+ఆనీకము అని విడదీయాలి. ఈ సందర్భంలో ఆనీకము అనటం కన్న అనీకము అనే మాట ప్రయోగ రూఢము. పరపదం హ్రస్వాది యని తలంచినచో నీ సందర్భంలో దీర్ఘమాదేశంగా రావటం గుర్తింప దగిన విశేషం.

పెదరంగరాయధరాధినేత కువలయాశ్వ చరిత్ర 1-55 ఇందుధరా+అధి నేతా అని పూర్వోత్తర పదాలు. ఈ రెండూ సంస్కృత పదాలే. ఇక్కడ రావ లసిన సవర్ణదీర్ఘ సంధికి మారుగ పరస్వరైకాదేశం వచ్చింది. తెలుగులో దీర్ఘానికి సంధిరాదు. కాని పై సందర్భంలో పూర్వపదం 'ధరా' అని దీర్ఘాంతంగా ఉండటం గమనించనగును సంస్కృతంలో పరస్వరైకాదేశం శకంధ్వాదుల్లో గలదు. కాని 'ధరా' అందు చేరదు.

మక్కామదీనాది గిరతము. విగ్రహారాధన 187. మదీనా+ఆది అనే సందర్భంలో అన్యదేశ్యం సంస్కృత పదం గలియగా సంస్కృతీయమైన సవర్ణ దీర్ఘ సంధి వచ్చినట్లు గ్రహింపగలం. అంటే ఈ సందర్భంలోని అన్య దేశ్యం సమ సంస్కృత పదముగా గుర్తించబడి పరపదాదిలో దీర్ఘం ఉన్నందున పరస్వరైకా దేశం వచ్చినా ఈ సంధి వస్తుందని చెప్పవచ్చును గాని తెలుగులో పూర్వస్వరం దీర్ఘమయితే అసలు సంధి రాదు. 'మదీనా' దీర్ఘాంతము.

ఇదం కృత్యం కితము జయంతి 1-806

ఇదంకృతిః + అంకితము ఇదంకృతిరంకితము అని ఉండాలి. అలా గాకుండ సంస్కృతపద మధ్యగతమైన కృతిః అనేదానిలోని విసర్గలను తొలగించినందున ఏర్పడే 'కృతి' అనే ......నికి అచ్చుపరమైనందున యణాదేశం గావించుట గుర్తింపనగును.

ముక్కస్య ముక్కానువాదం శిద్ధసృష్టి పుట 104 లో గల ప్రయోగంలో ముక్క + అనువాదం అని తెలుగు పదానికి సంస్కృత పదం పరంగాగా సవర్ణదీర్ఘసంధి వచ్చింది. ఈ సంధి పంటాన్వయ అనే శ్రీనాథుని కాశీఖండంలో (1-25) ప్రయోగించిన సంధిని పోలినది

ఈ క్రింది ప్రయోగాల్లో పరి అనే ఉపసర్గకు పదం పరంకాగా ఉపసర్గాంతంలోని హ్రస్వానికి దీర్ఘ మాదేశమయినది.

పరీణామ	భాస్కర యుద్ధ	1869
పరీక్షాలిత	శృంగార శాకుంతల	1- 90
పరీవారము	,,	1-121
,,	ప్రబోధచంద్రోదయ	2- 80
,,	,,	5- 81
పరీహార	,,	2- 79
,,	నానారాజ సందర్శన	869

ఉపసర్గకు మనుష్య వాచకంగాని ఘఞంతం పరంగా ఉండే అంత్యస్వరానికి దీర్ఘం వస్తుందనే నియమాన్ననుసరించి ఇక్కడ పరలోని ఇకారం ఈకారణంగా మారిందని 'ఉపసర్గస్య' ఘఞమనుష్యే బహుళమ్ 6-3-122 అనే సూత్రంవల్ల సాధింపవచ్చును

కాని ఈ క్రింది ప్రయోగాల్లో దీర్ఘం వ్యాకరణ సమ్మతితో నిమిత్తం లేకయే వచ్చినట్లు గ్రహించాలి.

మణీతోరణము	రంగనాథరామాయణ	పుట 71
మణీనూపుర	వరాహ (నంది)	2- 48
మణీశోభిత	హరిశ్చంద్ర (గౌరన)	పుట 492
మణీదర్పణ	పాండురంగ	5-186

మణీమయ	ఉద్భటారాధ్య	9-293
మణీమయ	రామాభ్యుదయ	9- 8
మణీనిర్మిత	వసుచరిత్ర	6- 10
మణీమణి	కళాపూర్ణోదయ	1- 19
మణీపటల	,,	2-162
మణీశ్రేణీ	సారంగధర	1-182
మణీగణ	,,	9-140
మణీరమణీయగ	తారాశశాంక	109
మణీకంకణ	విజయవిలాస	1-105
మణీహార	మహిషాసురమర్దని శతకము	101

పై ప్రయోగాలల్లో హ్రస్వాంతమైన మణికి పరపదం చేరగా తుదిస్వరం దీర్ఘంగా మారినట్లు గ్రహింపనగును. 'మణి' అనే పదం శరాదుల్లో చేరుతుంది. శరాది వర్గానికి చెందిన పదాలకు ఉత్తర పదాంత్య స్వరానికి దీర్ఘం రావచ్చునని (శరాదీనాంచ 6-3-120) పాణినీయం చెప్పింది. పై పదాలు సంజ్ఞావాచకాలు గాకున్నా శరాది గణ పఠితమైన మణిలోని తుదిస్వరానికి దీర్ఘమాదేశంగా రావటం గుర్తింపదగిన యంశము. సంస్కృత ప్రయోగాల్లో తెలుగువారి స్వతంత్రతను మనమిక్కడ గ్రహింపగలం.

ఈ క్రింది ప్రయోగాల్లో హ్రస్వా[illegible] 'భుజ' శబ్దాని కుత్తరపదం పరంగాగా దీర్ఘమాదేశమయినది

భుజాగర్వము	రంగనాథరామాయణ	పుట 261
[illegible]	భోజరాజీయము	5-85
భుజాగర్వము	హరిశ్చంద్ర (గౌరన)	పుట 428
,,	జైమిని భారతము	1-83
భుజావీర్యము	వాసిష్ఠరామాయణ	2-91

దీనికి వ్యాకరణంలో అనుమతి గనరాదు. తెలుగు కవుల స్వాతంత్ర్యము లేదా ఛందో నిర్బంధము.

హేమాపాత్రలు	భోజరాజీయము	4-101
కాంచనాపాత్రము	,,	5-342

అనే రెండు ప్రయోగాలు ఒకే గ్రంథకర్త గావించిన ప్రయోగాలు. ఇందు హేమ, కాంచన అనేవి పర్యాయపదాలు. ఇచ్చట దీర్ఘత తెలుగు కవియగు అనంతామాత్యుని ప్రత్యేకత ఈ దీర్ఘానికి వ్యాకరణంలో అనుమతి గానరాదు.

ఈ క్రింది ప్రయోగాల్లో [illegible]కు ఈకారం సమాసంలోని పూర్వ పదాంతంలో గలిగినట్లు గ్రహింపగలము.

మృగీతృష్ణాంబులు	వాశిష్ఠ	5-246
వనీవిహారము	రాజశేఖర చరిత్ర	2-172
సురీగానము	వసుచరిత్ర	6- 54
వనీసౌభాగ్యము	,,	5-104
శకంఠీ సఖ్యము	,,	6- 58
[illegible]	కావ్యాలంకార సంగ్రహణ	6-172

కవిత్వంలో సంగీతాన్ని మేళవించిన రామరాజభూషణుని ప్రయోగాలీ అరింటిలో నాలుగు. సంగీత స్వర సమ్మేళనం దృష్టితో ఇలాంటి మార్పునీ కవి ప్రయోగించి యుండును. ఏ తత్కాలికి మును పీ వర్గానికి చెందిన ప్రయోగాలు రెండు మాత్రమే.

కటి అనే హ్రస్వాంతం సమాసంలో ఉత్తర పదం పరంగా దీర్ఘాంతమై ప్రయోగింపబడినది. కటీతట, రాజశేఖర చరిత్ర 2-180. అనేది ఉదాహరణం. మణీ, అనే దాని సామ్యంవల్ల ఈ దీర్ఘం ఇక్కడ కలిగి ఉండును.

క్తిన్నన ప్రత్యయం ధాతువులపై చేరుతుంది. అలాచేరగా ఏర్పడిన దాన్నే క్తిన్నం[illegible]టారు. క్తిన్నంతాలు నియత స్త్రీలింగాలు. స్త్రియాం క్తిన్ 3-3-94 అనే సూత్రం ఈ ప్రత్యయాంతాలు స్త్రీలింగాలని నిర్దేశించింది. ఈ క్తిన్నంతాలు సమాసంలో పూర్వపదాలుగా ఉన్నప్పు[illegible]ద [illegible]ర్ఘత తెలుగు కవుల ప్రయోగాల్లో కలదు. ఇది సామ్యంవల్ల గలిగిందని నమ్మాలి. మణి ఇత్యాదులకు దీర్ఘం ఆదేశంగా వచ్చిన రూపాలను దృష్టిలోనుంచుకొని ఈ దీర్ఘాన్ని వీరు గల్పి[illegible]

పద్ధతీతత్వ	కళాపూర్ణోదయ	1- 86
రతీదేవి	రాధికా సాంత్వనము	1- 90

అనేవే ఉదాహరణలు

పదమధ్యంలో గల ఉకారానికి దీర్ఘమాదేశమయిన సన్నివేశాలు కొన్ని ఉన్నాయి.

అంకూరించు	నాసికేతు	2- 93
,,	కవికర్ణరసాయన	4- 71
హ[illegible]	మొల్లరామాయణ	5-157

ఈ మూడు ప్రయోగాలా వర్గానికి చెందినవి.

సమాసంలోని పూర్వపదాంతంలో దీర్ఘానికి బదులుగ హ్రస్వంగల సంస్కృతపదాలీ క్రింద చర్చించబడినాయి 'మహీ' అనేది దీర్ఘాంతం. ఇది సమాసంలో పూర్వపదంగా ఉన్న దీర్ఘాంతంగానే ఉంటుంది. కాని ఈ క్రింది ప్రయోగాల్లో ఇ హ్రస్వ[illegible] ఉంది. వీటిని [illegible] గాక సాధ్య సమాసాలుగా గుర్తిస్తే కుదురుతాయి. మహీ అనే దీర్ఘాంతం తత్సమంగా మారితే 'మహి' అని హ్రస్వాంతం అవుతుంది. నామంబుల తుది దీర్ఘంబునకు హ్రస్వంబగు. బాల తత్సమ సూత్రం దీని కాధారం. మహి యొక్క కాంతుడు 'మహి కాంతుడు, ఇత్యాది రూపాలు సాధ్యాలు

ఈ క్రింది ప్ర[illegible] సిద్ధ [illegible] సాధ్య [illegible] సరి పెట్టుకోవచ్చును.

మహిపతి	బసవపురాణ		పుట 109
మహిపల్లభ	మార్కండేయ		8-294
మహికాంతుడు	భాస్కర	బాల	98
మహిజాత	,,	అరణ్య	1-150
మహిసుత	,,	సుందర	75
మహిరుహ	వరాహ(నంది)		7-104
మహిపతి	వరాహ(హరిభట్టు)		5-204
మహిజనులు	,,		8-154
మహిజాని	ఆముక్తమాల్యద		7-75
,,	కువలయాశ్వ చరిత్ర		2-47
నదితోయము	సింహాసన		6-7

ఈ వర్గానికి చెందిందే.

వర్షా అనే సంస్కృత పదానికి తత్సమ రూపం 'వర్షము' అనేది. ఇందలి తుది మువర్ణ విరహితంగా 'వర్ష' అనే దాన్ని సమాస లో తొలి పదంగా ప్రయోగించటం తెలుగు కవుల్లో కలదు. అలా ప్రయోగించినాము. వు రూపంలో నిలిచి ఉండాలి. అలా లేకపోవటం ఇందలి విశేషము.

వర్షకాలము	బసవ	పుట 100
వర్షకాలాశ్రమము	వాశిష్ఠ	8- 50

ఈ క్రింది ప్రయోగాల్లో ధాతువునకు వృద్ధి వచ్చిన రూపాలు ప్రసిద్ధాలై యుండగా వానికి గుణాన్ని [illegible] ప్రసిద్ధ రూపాల్లో దీర్ఘం హ్రస్వ మయినట్లు తోస్తుంది.

ఆస్వదించు రంగనాథ పుట 281. ఇచట వృద్ధిరాలేదు. ధాతువట్లే నిలచి యున్నది

వివహంబు శృంగార శాకుంతల 1-40 వృద్ధి రాలేదు. ధాతువట్లేయున్నది.

హలిక	కువలయాశ్వ	1-109
ఆస్వదించు	శృంగార శాకుంతల	2-40

వృద్ధి విరహితముగ ధాతువు నిలచియున్నది.

విశ్రమార్థంబు	సింహాసన	12-48

వృద్ధి విరహితంగా ధాతువు నిలచియున్నది.

ఈ క్రింది ప్రయోగాల్లో రావలసిన సవర్ణదీర్ఘ సంధి రాకపోగా పరపదాది 'అ'కారం లోపించింది

బ్రహ్మణ-శిషము	వరాహ	2-94
ధర-ధినేతలు	కువలయాశ్వ	1-56
శత-వధానము	శ్రవణానంద	1-19,20
అష్ట-వధానము	"	1-22
శత-వధాని	పాణిగృహీత	1-8,99
శత-వధానము	గిరతము	1-59

పైవానిలో మొదటి ప్రయోగంలో 'ఆ'కారం లోపించింది. తక్కిన ప్రయోగాల్లో హ్రస్వమైన 'అ'కారం లోపాన్ని పొందింది. ఈ లోపానికి పూర్వ

ప్రయోగాలు రెండు మాత్రం లభించాయి. ఆధునికులైన తిరుపతి వేంకట కవులీ కోవకు చెందిన ప్రయోగాలను ఆరింటిని వాడియున్నారు. ఈ యారింటిలోనూ లోపించింది పరపదాది హ్రస్వ (అ)యేగాని దీర్ఘలోపాన్ని వీరు గావించలేదు. దీర్ఘలోపాన్ని గూడ చేసిన వారు వరాహపురాణ కర్తలగు నందిమల్లయాదులు మాత్రమే.

తిఙంతాలు :-

తిఙంతాలంటే క్రియారూపాలు. ధాతువులపై చేరే పురుషవచన ప్రత్యయాలను 'తిఙ్' అంటారు. ఈ ప్రత్యయాలు [illegible]నందున వీనికి తిఙంతాలనే పేరు సార్థకమయినది. ఈ ప్రత్యయాలు మొత్తం [illegible] అందు పరస్మై పదాలు తొమ్మిది. ఆత్మనే పదాలు తొమ్మిది. పరస్మై పదాల్లో మొదటిది 'తిప్' అనేది. ఆత్మనే పదాల్లో చివరిది 'మహిఙ్' అనేది. తొలి ప్రత్యయంలోని 'తి' తుది ప్రత్యయంలోని 'ఙ' అనే దానితో చేరినందున 'తిఙ్' అనేది సిద్ధిస్తుంది. ఈ ప్రత్యయాలు లట్ అనే లకారంలో వచ్చేవి. తక్కిన లకారాలకు గలిగే ప్రత్యయాలు వీనికాదేశంగా వస్తాయి. కాబట్టి వీటిని మాత్రమే వీరు తిఙ్‌లో గ్రహించారు.

ఈ క్రింది తిఙంతాలను తెలుగు కవులు తమ కావ్యాల్లో వాడారు.

శ్రూయతే	- శ్రూయత ఇది	1-4-60
జయతి	- ధర్మోజయ తనుచు	6-1-9
అస్తు	- తన్మేఽస్తు పండితారాధ్య చరిత్ర	పుట 528
,,	- శివమస్తటంచు బసవపురాణ	పుట 872
అస్తు	- ధీవిజయోస్తని రంగనాథరామాయణ	పుట 156
,,	- తథాస్తని పల్కి ,,	పై
↓అస్మి	- హాలక్ష్మణాహతోస్మియనుచు భాస్కర అరణ్యా	2-220
భవతు	- దామోదర ప్రీతో భవతని వరాహ(నంది)	9-84
అస్తు	- నమోస్త్వమృత రూపాయంను ,,	9-54
ఉపతిష్ఠతి	- నాదత్త[illegible]తని ,,	12-67
అస్తు	- తథాస్తుమాకంతయచాలు హరిశ్చంద్ర(గౌరన)	పుట 197
భవతు	- మదీయార్థ దేహదాహదానేన హరిః ప్రీతో భవతని- జైమిని	7-220

త్యజేత్	- త్యజేదేకం కులస్యార్థే ...	... నాసికేతూపాఖ్యాన	1-186
అస్తు	- చింతిత కల్యాణ సిద్ధిరస్తు	వసుచరిత్ర	3-47
,,	- అయంమహా రస్సుమహార్తో ఽస్తటంచు - ప్రభావతీ		5-94
రక్షతు	- శ్రీనివాసోరక్షతనుచు	పరమయోగి విలాసము	పుట 195
జహామ	- జహామేతి	ఉత్తర ...	1-194
రహామ	- రహామేతి	,,	పై
అస్తు	- తథా స్తంచు	నానారాజ సందర్శన	42
,,	- దీర్ఘాయుర స్తంచు	,,	పై
భవతు	- భవతు వారితో మనకు బనిలేదు	సుశీల	5-179
భవతు	- భవతు మాన్పింపవాంఛ నెవ్వరి తరంబు	,,	5-127
అస్తు	- తథా స్తటంచు	,,	6-2
భవిష్యతి	- నభూతోనభవిష్యతీద్భశుదు కల్పవృక్ష-అరణ్య		మారీచ 199
అస్తి	- స్వస్తు్యత్ర్యాంతులు	,, కిష్కంధ గజపుష్ప	80
అస్తు	- సదాశాంతిర స్తటంచు	ఊర్వశి	21
అస్తి	- అస్తినాస్తి భేదములు	ఖడ్గసృష్టి	పుట 25
,,	,, రూపములు	,,	పుట 28
,,	,, విచికిత్స	,,	పై
వేద	- యోఽహంపుష్పంవేద త్వమేవాహం		పుట 5
,,	,, వేదంవేద	,,	పై

మొత్తం మీద సంస్కృత క్రియారూపాలు ముప్పై వరకు ప్ర ... యి నాయి. అందులో సగానికి పైగా అస్ ... ఇవన్నీ లట్ లేదా లోట్ అనే లకారాలపై ప్రథమ లేదా ఉత్తమ పురుషకు చెందిన రూపాలు. ఇవన్నీ ఏకవచనాలే లోట్ ప్రథమ పురుషైక వచన రూపం. అనగా అస్తు అనేది పద కొండు మార్లు ప్రయుక్తం అయినది. లట్ ప్రథమైక వచనరూపమైన అస్తి — ... ర్లు ఉత్తమపురుషైక వచనరూపమైన అస్మి ఒక పర్యాయం ప్రయుక్త మయినది. 'త్రాయతే' అనే ఆత్మనే పదరూపం ఒక మారు ప్రయుక్తం. భవి

ష్యతే అనే భవిష్యత్కాలరూపం ఒకమారు వేద అనే భూతకాలిక రూపం రెండు పర్యాయాలు ప్రయుక్తమయినది. భవతు అనేది మూడు మార్లు రక్షతు అనేది ఒక మారు ప్రయుక్తం. ఇవి లోట్ ప్రథమైక వచన రూపాలు.

ఇక్కడ ప్రయుక్తమైన తిజంతాలన్నీ అజంతాలే, 'త్యజేత్' అనేదొక్కటి మాత్రం హలంతం. ఈ క్రియారూపాల కచ్చు పరంగాగా సంధిగలిగింది. పరపదం తెలుగైతే తెలుగు సంధి వచ్చింది. సంస్కృతమైతే సంస్కృత సంధి వచ్చింది.

పరపదం తెలుగయినందున తెలుగు సంధి కలిగిన రూపాలే క్రింద చూడ నగును.

జయతనుచు		6-1-8	జయతు + అనుచు
శివమస్తటంచు	బసవ	పుట 372	అస్తు + అటంచు
ధీవిజయోఽస్తని	రంగనాథ	పుట 156	విజయోఽస్తు + అని
తథాస్తని	,,	పై	తథాస్తు + అని
ప్రీతో భవతని	వరాహ(నంది)	9-34	భవతు + అని
నాద[illegible]	,,	12-67	ఉపతిష్ఠతి + అని
హరిః ప్రీతో భవతని	జైమిని	7-220	భవతు + అని
అస్తనుచు	వసుచరిత్ర	3-47	అస్తు + అనుచు
అస్తటంచు	ప్రభావతీ	5-94	అస్తు + అటంచు
రక్షతనుచు	పరమయోగి	పుట 195	రక్షతు + అనుచు
తథాస్తంచు	నానారాజ ఉత్తరార్థ	42	అస్తు + అంచు
అస్తంచు	,, ,,	పై	అస్తు + అంచు
అస్తటంచు	సుశీల	6-2	అస్తు + అటంచు
,,	ఊర్వశి	పుట 21	అస్తు + అటంచు

ఆజ్ఞాపేతి (ఆజ్ఞాప + ఇతి) రక్షామేతి (రక్షామ + ఇతి) ఉత్తర రామాయణ (1-94) అనే ప్రయోగాల్లో సంస్కృత క్రియా పదానికి సంస్కృత పదం పరంగా ఉన్నందున సంస్కృత సంధియగు గుణసంధి వచ్చినట్లు గ్రహింపగలం.

నమోఽస్త్వమృతరూపాయ (అస్తు + అమృత) వరాహ (నంది) 9-54లో సంస్కృతపదం పరంగా ఉన్నందున సంస్కృత సంధియగు యణాదేశం గలి

గింది నభవిష్యతీదృశుడు (నభవిష్యతి + ఈదృశుడు) కల్పవృక్ష - అరణ్యా మారీచ 193 అనే ప్రయోగంలో సంస్కృత సంధియైన సవర్ణదీర్ఘం వచ్చిందని గ్రహింపనగును.

సంస్కృతాంధ్ర పదాల మధ్య తెలుగు సంధినీ, ఆంధ్ర సంస్కృత పదాల మధ్య సంస్కృత సంధినీ గల్గించే నియమాన్ని పాటిస్తూ అనుదినం భాష లోకి వస్తున్న వైరి పదాలకు నియమాన్ని గావింపనగు. ఈ సంధి విషయిక సమస్యను పరిష్కరింప లేనందున వైరి సమాసాలను నిషేధిస్తూ కేతనాదులు సంధి వలన సమస్యరాని దంతికొమ్ము, అరాతిపోరు మొదలైన [illegible] రని తెలు[illegible]

సమాసాలు

తెలుగు కవులు తమ రచనల్లో సుదీర్ఘమైన సమాసాలను ప్రయోగించారు. ఈ విధంగా పొడుగైన సమాసాలు ప్రయోగించటానికి వీరికి మిక్కుటంగా తోడ్పడింది సంస్కృత పదజాలము తెలుగు పదఘటితాలైన సమాసాలు నాతి దీర్ఘాలు. తెలుగు పదఘటితాలైన సమాసాల్లో నాల్గు పదాలను మించిన పదాలు గల సమాసాలు చాలా తక్కువ బహుపదఘటిత తెలుగు సమాసాల్లో క్రియా జన్య విశేషణాలు నియతంగా ఉంటాయి. వాటి తోడ్పాటు లేకుండ మిక్కిలి పదాలు సమాసంగా ఏర్పడటం తెలుగులో సాధ్యం కాదు.

సంస్కృత ప్రణాళికను పాటించి తద్భాషాగత సమాసాలన్నింటిని తెలుగు కావ్యభాషకు తక్కవులు దిగుమతి గావించారు. తెలుగు కావ్యాల్లో అవ్య యీభావ సమాసం సిద్ధమేగాని సాధ్యం అతి విరళంగా ఉంటుంది. పెదతల, అల తెలుగు పదఘటిత అవ్యయీభావ సమాసంగా కేతన చెప్పాడు. ఈ సందర్భంలో కేతన ఇచ్చిన మరో ఉదాహరణం క్రేగన్ను.

తత్పురుష (కర్మధారయ-ద్విగు) బహువ్రీహి ద్వంద్వ సమాసాలు తెలుగు కావ్యాల్లో సిద్ధ సాధ్యాలున్నాయి.

నన్నయ మహాకవి తన భారత భాగంలో బహువ్రీహి సమాసాలను విస్తారంగా ప్రయోగించినట్లు [illegible] ను. ఈతనికతి సన్నిహిత కాలంలో ఉన్న తిక్కన ప్రయోగించిన బహువ్రీహి సమాసాలను దృష్టిలో నుంచుకొని పండితులీ నిర్ణయానికి వచ్చారని మనం నిష్కర్షగ చెప్పగలం.

నన్నయ ప్రయోగించిన బహువ్రీహి సమాసాలన్నీ క్రింద మనం పరిశీలిద్దాం.

కృతదార పరిగ్రహుండు	1-2-140
ఉద్యద్దివాకర సత్పింగ జటాకలాపుడు	1-8-0
విహితోద్ధానుడు	1-8-166
ప్రణమితోత్తమాంగుడు	పై
అబద్ధప్రతివచన	1-8-188

సంగతోత్తుంగపయోధర	1-4-185
నివృత్తకార్యాంతరుడు	1-4-178
హృదయజన్మాకారుడు	1-6-180
[illegible] తధరారేణుప్రకరధూసరితశరీరులు	1-6-211
నిర్లజ్జుడు	1-7-50
కృతహాహారవులు	1-7-151
భూషణీకృతాహీనుడు	2-1-78
దుస్సహన తేజుడు	2-1-155
ఆదత్తప్రతివచనుడు	2-2-210
అపాకృతరాజ్యుడు	2-2-304
విమనుడు	2-2-311
నితాంతార్తనాదులు	3-1-9
కృతప్రస్థానులు	3-1-10
అలబ్ధ సన్నిధానుడు	3-1-316
కృత మూత్రుడు	3-2-59
[illegible]	పై
అంతికన్యస్తచరణ	3-2-87
తత్సమీపసరోవరస్నాత	3-2-89
వన్యస్వాదుఫలాహార	పై
రజనికరానన	3-2-90
[illegible]	పై
విలసద్గజగామిని	పై
చందనగంధి	పై
ఉన్మత్తవేణి	3-2-116
శుష్కప్రవాహ	3-2-142
శూన్యకమల	3-2-142
అపేతచూతము (వనభూమి)	పై
[illegible] నేరాచరిత[illegible]	3-2-230
[illegible]	3-2-237
నిటలాక్షహుతభక్ష్యభక్షితానంగుడు	3-3-49
విరచిత [illegible]	3-3-101

అపగత...	3-3-162
సమర్పిత రాజ్యభారుడు	3-3-200
అపహృతభార్యుడు	3-3-330
మృగవిరోధిబలుండు	3-3-381

ఇక్కడ నుంచి ఎఱ్ఱన తన భారతంలో ప్రయోగించిన బహుబ్రీహి సమాసాలు.

కృతారోహణుడు	3-4-224
నిర్గలితధైర్యసారులు	3-5-341
అపహృతదారుడు	3-6-342
కోపజాజ్వలచ్ఛరీరుడు	3-7-76
అపహృతభార్యుడు	3-7-96
లోకత్రయభీకరప్రథనవేగిత చిత్తులు	3-7-118
సంతతాశ్రపంకిత విలసత్కపోల	3-7-156
పరికీర్ణజటాయుతకేశభార	పై
మౌర్వీరవకంపిత సర్వదిగంతరాళుడు	3-7-400

నన్నయ తన భారత భాగంలో 48 బహుబ్రీహి సమాసాలను వాడాడు. ఎఱ్ఱన ప్రయోగించిన బహుబ్రీహి సమాసాలు 9 మాత్రమే. సిద్ధ సమాసాలకు మాత్రమే ఈ పరిగణన పరిమితము. సాధ్య ఆచ్ఛిక సమాసాలు నీ సందర్భంలో పరిగ్రహింపలేదు. చందనగంధి, ఉన్మత్తవేణి, విహితోద్ధానుడు, శూన్యకమల, పీనపయోధర ... గల ద్విపదఘటితాలైన బహుబ్రీహి సమాసాలను కొన్నింటిని నన్నయ ... ఇప్పటికి బహు... బహుబ్రీహి సమాసాలకు ప్రాచుర్యం నన్నయ రచనలో గలదని పరిశీలన వలన తెలుస్తుంది.

భూరిపదఘాత జాతధరారేణు ప్రకరధూసరిత శరీరులు అనే నన్నయ ప్రయుక్త బహుబ్రీహి సమాసంలో తొమ్మిది పద... గమనింపదగిన యంశం. అన్యపద ప్రాధాన్యంగల సమాసాలు తెలుగులో తక్కువ. అందువల్ల వీటిల్లో ముఖ్యంగా బహుపదఘటితాల్లో అన్వయక్లేశం గలుగవచ్చు. ఆది సభా పర్వాలు రెండింటిలో కలసి ... బహుబ్రీహి సమాసాలకన్నా ఆరణ్య పర్వంలో ప్రయు... బహుబ్రీహి సమాసాల సంఖ్య అధికం.

మూడున్నర పర్వాల్లో ఎఱ్ఱన 9 బహువ్రీహి సమాసాలను వాడియున్నాడు. ఇంతేగాక అపహృతదారుడు, అపహృతభార్యుడు అనేవిగాక మిగిలినవి బహు పద ఘటితాలు. ... వీరు వాడిన బహువ్రీహులను చూప వలసి వస్తే ఆది సభాపర్వాలకన్నా అరణ్య పర్వం విషయంలో రేఖ ఊర్ధ్వాభిముఖ మవుతుంది ఈ రేఖ ఎఱ్ఱన రచన విషయంలో గూడ ఊర్ధ్వా... నే ఉంటుంది. బహు ... బహువ్రీహి విషయంలో ఎఱ్ఱన రచనలో రేఖ ఊర్ధ్వాభిముఖంగా ఉంటుంది.

తిక్కనలో బహువ్రీహులు అంతగాలేవు కాని అత్యంతాభావం అని మాత్రం చెప్పరాదు పదద్వయ ఘటితాలైన బహువ్రీహులు తిక్కనలో తక్కిన వారికంటే ఎక్కువ. కార్పణ్యదోషోపహత స్వభావుడు ధర్మ సమ్మూఢ చేతస్కుడు మొదలుగా బహుపద ఘటిత బహువ్రీహి సమాసాలు తిక్కనలో కొన్ని లేకపోలేదు ఈ సమాసాలు మూలం నుండి ... గ్రహీతాలే కాని తిక్కన కల్పించినవి మాత్రంకాదు. తిక్కనలో మొత్తం అయిదు పదుల మీద అయిదు బహువ్రీహి సమాసాలు తిక్కన భారతంలో ( ) ఉన్నాయి.

సమారూఢ శమీవృక్షుడు	4-4-118
హతరథుడు	4-5-150
...	పై
సంఛిన్న చాపుడు	పై
నికృత్త సారథి	పై
నలినోదరుడు	5-2-120
...మ్యక్తి ... బలోదరుడు	5-2-172
ఉగ్రతేజస్కులు	5-2-179
కృతాహారుడు	5-3-232
...	5-3-377
...	5-4-82
నష్టధర్ములు	6-1-187
కార్పణ్యదోషో...	6-1-194
ధర్మసమ్మూఢచేతస్కుడు	పై
...	7-2-108

అశ్రితాస్తుప్రిడు	7-2-224
అకృతవివాహుడు	పై
అయాగకర్త	పై
కృతప్రణాముడు	8-1-2
కృతప్రదక్షిణుడు	8-1-817
ఉద్ధీర్ఘతరనిశ్వాసుడు	8-8-876
[illegible]డు	9-1-221
అదాపుడు	9-1-270
అతృప్తుడు	9-2-199
అంగీకృతక్షత్రధర్ముడు	10-1-26
ప్రాప్తమరణుడు	10-1-160
శక్యసమస్తకార్యుడు	11-2-16
సమ్యగ[illegible]	12-1-165
అచరితస్నానుడు	12-5-5
అప్రాప్తతోషుడు	18-2-85, 808, 18-4-126, 241, 18-1-40
మహోత్తమాంగకుడు	18-1-177
చారుసుసంగతపక్షసారమందనుడు	పై
ధ[illegible]	18-1-216
[illegible]	14-9-178
ఆరూఢతరప్రకాశుడు	14-4-285

వారిజనాభ, వనజనాభ, శూలాయుధ మొదలైన ప్రసిద్ధ దైవత వాచకాలు మినహా తిక్కన గల్పించిన బహుప్రీహి సమాసాలు చాల తక్కువ. ఇవి సులభ గ్రాహ్యాలు సుబోధకాలు.

కవిత్రయం వారి యనంతర కాలంలో తెలుగు కావ్యభాషలో బహుప్రీహి సమాసాలు కొంతవరకు స్థానాన్నాక్రమించుకున్నాయని తెలియనగును.

దశ[illegible]రచరిత్ర – కేతన

కీర్తిచంద్రికాధ[illegible]	1-96
నిర్జితశకద్విషుడు	1-47

[illegible]	1-82
శ్రుతవిద్యాహుడు	2-59
అతిదినకర తేజుడు	2-119
లతాంతశరుడు	3-126
లంఘనప్రాపితశత్రుడు	4-90
అధరీకృతమన్మథుడు	6-172
కఠోరవాక్యుడు	10-67
అదోషుడు	10-98

దిక్, ధనుస్ అనే హలంతాలతో అంతమైన బహువ్రీహిలేగాక కీర్తిచంద్రి కాధవళితదిక్కుఁడు మొదలైన బహుపద ఘటిత బహువ్రీహులు గూడ తేతన ప్రయుక్తాలై ఉన్నాయని తత్ఫలితంగా కవిత్రయ యుగంలో ముఖ్యంగా తిక్కన రచనలో ప్రయుక్తాలైన సమాసాల్లో గల ప్రసన్నత అనంతర కాలంలో లోపించిందని మనం గ్రహించగలం.

మార్కండేయపురాణము - మారన

అదత్తప్రతివచనుడు	2-319
విగతలజ్జుడు	3-99
కృపాణీస్ఫురత్పాణి	3-125
[illegible]	3-159
[illegible]	3-352
ఆరక్తదేహుడు	6-185
అచేష్టుడు	6-212
శాంతితేజుడు	7-128
వృథాజననుడు	8-56

[illegible] ధ్యచరిత్ర - పాల్కురికి సోమనాథుడు

లోచనత్రితయుడు	పుట 121
చంద్రచూడుడు	— 259
అంబార్ధదేహుడు	— 269
ఉక్షవాహనుడు	— 382

ఉక్షేంద్రవాహనుడు	— 490
మృగాంకశేఖరుడు	— 450
జ్వలనాక్షుడు	— 471
ఉక్షవాహనుడు (ప్రాసభంగం)	— 77
శమితేక్షుదాపుడు —	— 199
సర్పాంకుడు —	— 207

బసవపురాణము - పాల్కురికి సోమనాథుడు

అర్ధేందుమౌళి	పుట 86
ఖండేందుమౌళి	— 189
భుజగేంద్రహారుడు	— 260
సర్పకుండలుడు	— 544
సర్పాంకుడు	— 549

రంగనాథరామాయణము

విషకంధరుడు	పుట 42
అపరిర్ధరథుడు	— 86
ప్రాపితకోపుడు	— 142
పటుతరవాక్యుడు	— 147

... ద్విపదలో రచితమైన రంగనాథరామాయణంలో బహుప్రీహి సమాసాలు ... శ్రవణ మాత్రాన గ్రాహ్యాలు గావటం గమనింపదగిన యంశము.

అగుణుడు (బాల 408) అనేది తప్ప బహుప్రీహి సమాసాలు భాస్కర ... ప్రయుక్తాలు గాకుండుట గమనింపదగును.

... - నన్నెచోడుడు

ఘటయోని	7-114
అర్ధశశిమండల నిర్ఝరసింధుమౌళి	8-80
దశశతకరుడు	8-86

10-2

అర్ధశశిమండల నిర్జర సింధువనే ద్వంద్వమౌళితో గలసి బహువ్రీహిగ ఏర్పడినది. మిగిలిన సమాసాలన్నీ తిక్కన సహ సులభగ్రాహ్యాలు

శృంగార

స్ఫూర్జశశిబింబ	1-57
కరటిగమన	1-90
పరధ్వ..డు (అంబుదరాంకుడని వసుచరిత్ర 4-89)	2-149

సింహాసన ద్వాత్రింశిక

త్రిషవణస్నానుడు	5-25
నిజశ్రీదత్తాసాహాయ్యుడు	10-64
అనల్పక	10-71
	11-28

వం-ప-పుం ..ము - నందిమల్లయ్య

గ... రుడు	8-22
సుధాంధసులు	8-52
రాజాస్యలు	8-95
మత్తగజేంద్రసమానయాన	8-102
రథాంగనందక గదాఖేలద్భుజాస్తంభుడు	4-55
నీరేజలోచనుడు	4-109
	7-26
జలరాశిప్రాశనుడు	9-94
శాతకరకిరీటుడు	10-45
రాజార్ధకోటీరుడు	10-97

హరిశ్చంద్రోపాఖ్యానము - గౌరన

ఉరగకంకణుడు	పుట 80
కరిగమన	— 105

జైమిని భారతము

పశ్వత్పాలుడు 1-14
గరుడాంకుడు 2-11
భగ్నేష్వాసనుడు 6-218

వాసిష్ఠరామాయణము

త్రివరుక్ 1-28
చందరుక్ 1-66
కనకాక్షుడు 5-20
పద్మగేహాకళత్రుడు 5-304

వం-ప-పుం - హరిభట్టు

అంబరకేశుడు 1-74
[illegible] 2-188
పద్మాలయాకళత్రుడు 2-152
[illegible] 5-194

కాళహస్తీశ్వరమాహాత్మ్యము

ఫణిగ్రామణీశ[illegible]డు 1-58

ఫణిగ్రామణి అనగా ఆదిశేషుడు శయ్యగా గలవాడు విష్ణువు. ఇది బహుబ్రీహి. ఈ బహుబ్రీహి మరల అస్త్రముతో సమసించి మరో బహుబ్రీహిగా మారింది. ఈ సమాసం శివునకు పం[illegible] ప్రయుక్తము.

కలధౌత[illegible] 1-60
ఉమాజాని 1-97, 8-218
[illegible] 1-120
చంద్ర[illegible]రుడు 1-21
చక్షుశ్శ్రోత్రము 2-117
జ్ఞానద[illegible]ని 8-28
పన్నగాహారహయుడు 8-207

పన్నగాహారము (గరుడుడు) అనే ఠొక బహుబ్రీహి హయముతో చేరుటచే బహుబ్రీహిగా నిష్పన్నమయినది.

హిమగభస్తిచూడామణి	4-108
కాకోలాశనుడు	4-179

పాండురంగమాహాత్మ్యము

నయవిద్యావివేకగౌరవలక్ష్మీజాని	1-47
అక్షికేక్షేయుడు	1-156
తారావిటార్ధమౌళి	1-180
తారకమనార్ధమౌళి	1-209
లక్ష్మీజాని	2-76
లతాగాత్రి	2-89

ఉద్భటారాధ్యచరిత్ర

నేత్రకర్ణేశతల్పాశుగుడు	3-28

ఫణిగ్రామణీశయ్యాస్తుఁదనే ధూర్జటి సమాసాన్ని పోలి ఉంది సమాసం. అష్టదిగ్గజా లీ విధంగా పదబంధం కల్పనతో పంతగించేవారని తలంపనగును.

రివిషన్నదీమకుటుడు	3-95
కాకోదరరాజతారహారుడు	3-96

నిరంకుశోపాఖ్యానము

[illegible]	1-27
దశ [illegible]	1-80
గగనకేశుడు	3-26
రజనికరశిఖిలోచను	3-52

రామాభ్యుదయము

సప్తసైంధవుడు	1-18
దశస్యందనుడు	3-75
గగనకేశుడు	6-228

పారిజాతాపహరణము

గంభీరవేదిగమన (వేది=సామజము)	2-99

[illegible]

పదాయుధము	1.71
[illegible]	2-25

సారంగధర చరిత్ర

అంబరకేశుడు	1-122
ఉడుప్రభుశేఖరుడు	8-111

[illegible]

పద్మరాగోష్ఠి	2-100
అన్యతోదరి	8-16

[illegible]

మదవారణగామిని	2-11
గంధగజేంద్రగామిని	2-111

పరమయోగివిలాసము

దేవభద్రేభయాన	పుట 60
విధుఖండమౌళి	,, 76
సహస్రారాంకపాణి	,, 194
కనకచేలాంకుడు	,, 526

అన్నమాచార్య

ఇనశశినయనుడు	1-21

[illegible]

సురాపాని	8-824
[illegible]	4-289

విజయ రాఘవ చంద్రికా విహారము

ఇభమాన	పుట 58.

విజయ రాఘవ కల్యాణము

భద్రగజయాన	పుట 92
హిమకరవదనుడు	,, 165

ముకుంద శతకము

హంసతురగుడు	72

శ్రవణానందము

కరియానయాన	5-39

దేవీభాగవతము

నిష్పటుడు	1-323
దంతిగామిని	2-159
గోతురంగుడు	3-30
సామజయాన	6-626
అశ్రోత్రములు	6-743
అకృతశౌచుండు	7-374

బుద్ధ చరిత్రము

	1-5

... కల్పవృక్షము

నిష్పటుడు	పీఠిక		13
అలజ్జుడు	కిష్కింధ	గజపుష్టి	388
అనిద్రుడు	అన్వేషణ		11
అకార్ముకుడు	సుందర	ఛిపీఖండ	78

నా యీ పరిశోధనలో ద్వంద్వ సమాసాలు అయిదు పదులకు మించి దొరకలేదు. పూర్వపదానికి గల అర్థానికి విరుద్ధార్థాన్నిచ్చే సమాసాలీ ... లో ఒక వర్గంగా గు... మంచిచెడు మొదలగు వానిని పోలిన పే వర్గం.

...		5-2-54
...		5-2-106
ప్రియద్వేషంబులు		పై
అపుణ్యపుణ్యములు		12-2-30
విషాదమోదంబులు		5-3-377
మూర్తామూర్తములు	వరాహ (నంది)	9-6

పదావదత గుంటూరిసీమ	87
నయానయారి దేవీభాగవతము	4-78

దివానిశలు కల్పవృక్ష, కల్పవృక్ష పుట 80

ఈ క్రింది ద్వంద్వసమాసాల్లో పూర్వోత్తర పదాలు రెండూ వ్యక్తినామాలు.

రుద్రవిరించులు	4-8-149
జంభవాసవులు	7-5-161
యమవహ్నులు	8-1-210
కృష్ణగాండీవులు	8-2-86
[illegible] బసవపురాణం	పుట 21

సమసించే పదాల్లో తక్కువ అచ్చులు గలిగింది పూర్వపదంగానూ, అంత కన్న ఎక్కువచ్చులు గలిగిందుత్తర పదంగానూ ఉండాలని అల్పాచ్తరమ్ 2-2-34 అనే సూత్రం ప్రతిపాదించింది. ఈ నియమానికి లొంగని ప్రయోగాలీ క్రింద గుర్తింపనగును.

రోమశధౌమ్యులు	3-4-42
దుర్యోధనదుశ్శాసనులు	5-2-301
కృతవర్మసాత్యకులు	5-3-247
వృకోదరార్జునులు	5-3-281
బలదేవరుక్ములు	5-4-181
రామ[illegible]	7-2-228
"	10-2-20

ఈ సమాసాల్లో తొలిపదం మలిపదం కన్న ఎక్కువ పదాలను గలిగి ఉంది. వృకోదరార్జునుల్లో వృకోదరుడు పెద్దవాడగుటచేత అర్జునుని కన్నా ముందు ప్రయుక్తమై యుండును. భ్రాతుర్జ్యాయసః (వార్తికం) పూర్వపద వాచ్యుడు పరపద వాచ్యుడుకన్నా గొప్పవ్యక్తియైనచో నది ఎక్కువ అక్షరాలను కలిగి ఉన్నప్పటికి ముందు ప్రయుక్తం గావాలని నియమం. అభ్యర్హితంచ అనే వార్తికం సూత్రం ఆ యర్థాన్ని ప్రతిపాదించింది.

భయక్రమజనకము	3-4-69
చక్రగాండీవధరులు	7-1-124

మత్స్యమద్రేశ్వరులు		7-5-161
మారుతసురాధిపసూనులు		8-1-158
మస్తకకూర్మహస్తభుజగతతులు		8-8-158
పితృమాతృహితుండు	పంచతంత్ర	1-55

ఇత్యాది సమాసాల్లో జనక, ధర ఈశ్వర, తతి, హిత అనేవి సమాసగత పూర్వోత్తర పదాలకు రెంటికి అంతంలో చేరుతాయి. లేకుంటే అర్థం కుదరదు. భయానకము మరియు భ్రమ జనకము ఇత్యాదిగ పై సమాసాలకు విగ్రహ వాక్యాలు.

త్రి[illegible] ద్వంద్వ సమాసాలు కొన్ని ప్రయు[illegible]

సామజవాజిరథంబులు		6-1-267
కమలాలయాసరస్వత్య[illegible]	ప్రభావతి	1-86

పదచ[illegible] ద్వంద్వ సమాసాలు.

చక్రధనుర్గ[illegible]	9-2-259

అనేక [illegible].

ఇనశశిభూమిగగనాది	10-1-28

వధ్యావధ్య పథ్యాపథ్య భక్ష్యాభక్ష్యపేయాపేయ ఆముక్తమాల్యద 6-81

తెలుగుకవు లతివిరళంగా బహువ్రీహి సమాసాలను వాడారు.

అహోరాత్రము	భాస్కర[illegible]	అరణ్య	161
[illegible] వ్రదశము	"		12-214

తత్పురుషాది సమాసాల ప్రయోగము అతి బహుళము. వీని నిర్మాణంలో వైచిత్రి వైవిధ్యం గలవు. సిద్ధసమాస ఘటిత పదాలకు బదులుగా వినూత్న పదాలను ప్రయోగించి మూలరూపానికి తుల్యార్థకాలుగా (విభిన్న పదాలతో) సమాసాలను రూపొందించటంలో తెలుగు కవులగు తిక్కనాదుల కభిరుచిగలదని పరిశీలన వలన గ్రహింపగలము. ఛందోనియమాలైన యతి- ప్రాసలను గణాలను పరిరక్షింప నీవిధంగా పర్యాయ పదాలను వాడటం అదినుంచీ తెలుగు కవులకు తప్పనిసరి అయినదని గ్రహింపనగును.

కవి తన ప్రత్యేకతను నేర్పరితనాన్ని పాండిత్య పరిణతిని సమాస రచనలో చూడ ప్రయత్నించారని తలంచటం గూడ సత్యదూరం గాదు. ఈ విధమైన విజిగీష ప్రబంధ కవుల్లో ముఖ్యంగా అష్టదిగ్గజాల్లో గలదని పరిశీలన వల్ల తెలియనగును.

భీష్ముడు గంగానదికి కలిగిన పుత్రుడు. స్త్రీలిం[illegible] 'గంగా' అనేదాని అపత్యార్థకంలో 'ఢక్' అనే తద్ధిత ప్రత్యయం (స్త్రీభ్యోఢక్ 4-1-120) రాగా అందలి ఢకారానికి 'ఏయ' ఆదేశమైనందున 'గంగా + ఏయ' అని ఏర్పడుతుంది. అనంతరం గంగాలోని తుదిస్వరం లో[illegible] 'గాంగేయ' అనేది సిద్ధిస్తుంది. గ[illegible] లేదా భీష్ముడు అని దీనికర్థం ఇలా సిద్ధిస్తుంది. పై పదంలోని 'ఏయ' అనే ప్రత్యయానికి పర్యాయంగా సుత-సూను-నందన, తనూభవ-తనూజ అనే పదాలనూ పూర్వమందలి 'గంగా' అనేదానికి అమరతరంగిణి, అమరాపగ, ఇత్యాదులు పర్యాయాలయినందున వివిధాలయిన పదబంధాలను భీష్మ అనే అర్థబోధకాలను గల్పించి తెలుగు కవులు తమ రచనల్లో ప్రయోగించారు. ఈ విధంగా పర్యాయపదాల సంఖ్య పెరిగింది. గాంగేయ, అతిసామాన్యము భాషయందు ప్రసిద్ధము [illegible] దాన్ని మూల [illegible] ను మిగిలిన వాటిని దాన్ని నమూనాగా చేసుకొని ఏర్ప[illegible] తలంచితిని.

తనయుడు

అమర తరంగిణీ తనయుడు	6-1-278
అమరాపగా —	8-2-6
దివిజాపగా —	12-2-60

[illegible]

సరిత్సూనుడు	12-3-105
అమరతరంగిణీ[illegible]	12-2-82
— —	12-2-327

నందనుడు

అనిమిష[illegible]	13-2-26

—తనూభవుడు

అనిమిషాపగా [illegible]	12-2-382

—తనూజుడు

దేవతటినీ తనూజుడు	12-5-394

[illegible]

అమర[illegible]	12-6-549
సురతటినీ —	6-3-305

పై పదబంధాలల్లో సుతపర్యాయ పదాలారు ప్రయుక్త[illegible]. గంగా నదికి పర్యాయంగ ఈ సందర్భంలో కవి కల్పించిన పర్యాయ పదాలు మొత్తం తొమ్మిది. ఈ ప్రయోగాలన్నీ తిక్కన రచిత భారత భాగంలోనివే. తిక్కనకు వినూత్న పదబంధ రచనలోగల శక్తి సామర్థ్యాలిక్కడ సువ్యక్తము లవుతున్నాయి. నన్నయ ఎఱ్ఱనాదుల భారత భాగంలో గాంగేయుడు భీష్ముడు మొదలైన పదాలే ప్రయుక్త[illegible] కవి బ్రహ్మగావించిన పదబంధ సృష్టి యందంతగ (నన్నయ ఎఱ్ఱనలలో) గనరాదని తలంపనగును. ఈవిధమైన పద రచన ఛందోనిర్బంధాలను తప్పించుకో నుపయోగపడుతుందని గూడ చెప్పగలం.

శివునికి చంద్రరేఖ శిరోలంకారంగా ఉన్నదని మనం సాంప్రదాయికంగా వింటుంటాం. 'చంద్రశేఖర' అనే పేరాయనకు అందువల్ల సంక్రమించింది. ఈ సమాసంలోని 'చంద్ర' అనే దానికీ, 'శేఖర' అనేదానికీ పర్యాయ పదాలను వాడి పలువిధాలైన సమాసాలను సృష్టించి తెలుగు కవులు శివునకు పర్యాయంగా వాడారు. శివుని శిరస్సుపై అర్ధచంద్రుడున్నట్లు కొందరు, చంద్రుని షోడశ కళల్లో ఒక కళ మాత్రం శివునికి శిరోమకుటమని మరికొందరి తలంపు. అందువల్ల ఈ క్రింది పదబంధాలు శివ పర్యాయాలుగా ప్రయుక్త[illegible].

చంద్రార్ధధరుడు		13-5-358
చంద్ర[illegible]	[illegible]ద్యచరిత్ర	పుట 253
రాజార్ధధరుడు	,,	,, 527
[illegible]ర్ధ[illegible]	[illegible]సవపురాణం	,, 36
సోమార్ధధరుడు	,,	,, 124

ఖండేందుమౌళి ,, ,, 177
[illegible] ,, ,, 260
ఏణాంకధరమూర్తి ,, ,, 870
,, ,, ,, 880
రాజాంకుడు ,, ,, 885
సుధాధామార్ధచూడామణి కుమారసంభవము (నన్నెచోడుడు) 8-5
అర్ధశశి మండల నిర్ఝరసింధుమౌళి ,, 8-80
సుధాంశుకళాకమనీయమౌళి భోజరాజీయము 1-174
నిటలస్త[illegible]ంకరుడు వరాహపురాణం (నంది) 2-112

గమనిక :- ఇందు స్తనంధయ = బాల

శీతకరకిరీటుడు వం·పం·పు ..... (నంది) 10-45
రాజార్ధకోటీరుడు ,, 10-97
[illegible] వరాహ (హరిభట్టు) 2-109
హిమధామకిరీటుడు ,, 5-184
,, కాళహస్తిమహాత్మ్యం 1-120
చంద్రమోలంకారుడు ,, 1-121
హిమగభస్తిచూడామణి ,, 4-108
తారాధిటార్ధమౌళి పాండురంగమహాత్మ్యం 1-180
తారాకమనార్ధమౌళి ,, 1-209
చంద్రకళాశేఖరుడు హరవిలాసము 7-95
హరిణభృన్మూర్ధన్యుడు కాశీఖండ 1-28

గమనిక :- హరిణభృత్ = లేడి = లేళము లాంఛనము గల చంద్రుడు శిరస్సున గలవాడు.

చంద్రధరుడు ఉద్భటారాధ్యచరిత్ర 2-165
[illegible] నిరంకుశోపాఖ్యాన 8-52
అర్ధపద్మారిమౌళి కువలయాశ్వచరిత్ర 8-72
విధుఖండమౌళి పరమయోగివిలాసము పుట 76
ఉడుప్రభుశేఖరుడు సారంగధరచరిత్ర 8-111

ఇందీవరపి-త్రుడు	శివశతకము	19
నవబాలచంద్రమకుటుడు	రామాయణకల్పవృక్షం (పీఠిక)	18

ఈ రీతి కల్పితాలై ప్రయోగ రూఢాలయినవి మూడు పదులకు పైగా ఉన్నాయి. బాల-అర్ధ-రేఖామాత్రమైన జాబిల్లిని ఆభరణంగా కిరీటంగా ధరించి నట్లు పై ప్రయోగాల్లో చెప్పబడియుంది.

పద్యాత్మకమయిన తెలుగు నిఘంటువు సాంబునకు [illegible] సా[illegible] అని దానికి పేరు గలిగింది. ఇందు ప్రతి పద్యంలోను అంతంలో సాంబుని గూర్చిన సంబోధన ఉంటుంది వాటిల్లో శివునికి చంద్రుడు శిరోలంకార మనే అంశాన్నాధారంగా చేసుకొని తత్కర్త గల్పించిన సమాసాల నీ క్రింద పొందుపరుస్తున్నాను.

మృగధరాంక, చంద్రార్ధమౌళి, చంద్రార్థమకుట, [illegible], శీతాంశు ఖండమౌళి, చంద్ర[illegible], చంద్రార్థధర, చంద్రమౌళి, ఉడురాజ కళా వతంస, [illegible], బాలేందుధర, శశాంకకళావతంస, [illegible] చంద్రార్థధర, సుధాకరమకుట, చంద్రమోవతంస చంద్రమః కలాప, చంద్ర ఖండ కలాప, [illegible], ఇవి మొత్తం రెండు పదులకు పైగా ఉన్నాయి.

శివునికి నుదుటిలో కన్నుందంటారు కాబట్టి ఆయనకు మూడుకన్నులు. అందువల్లనే 'ముక్కంటి' అనే సమాసం ఈయనకు వర్తిస్తుంది త్రినేత్ర అనేది ఈ భావ ప్రతిపాదకమైన సంస్కృత సమాసం ఈ యంశాన్నాధారంగా తీసు కొని తెలుగు కవులు తమ రచనల్లో అనేకానేకాలయిన సమాసాలను గల్పించి ప్రయోగించారు

స్ఫురితషడర్ధనేత్రుడు		9-1-285
లోచనత్రితయుడు	పండితారాధ్యచరిత్ర	పుట 121
ద్వాదశార్ధార్ధనయనుడు	కుమారసంభవం	12-214
పశ్యత్ప్రాలుడు	జైమినిభారతం	1-14

అసమనేత్ర, విషమనేత్ర, అలికనేత్ర మొదలైన సమాసాల నీసందర్భంలో మనం సె[illegible] ప్రయుక్తాలను గ్రహింపగలం.

శివునికి మూడోకంటిలో నిప్పు రగుల్తుంటుందనే యంశాన్ని బట్టి కల్పితా లైన ఈ క్రింది సమాసాలు

[illegible]	పండితారాధ్యచరిత్ర	పుట 471
[illegible]	కుమారసంభవము	10-2

మన్మధుణ్ణి తన కంటిమంటకు ఇంధనము గా [illegible] ఈశ్వరునకు ఈ క్రింది పర్యాయ పదాలను కవులు ప్రయోగించారు.

రమితేక్షుచాపుడు	పండితారాధ్యచరిత్ర ద్వి.భా.	పుట 190
రంబరస [illegible]	కాళహస్తిమహాత్మ్యం	1-90
అంగభవభిత్	,,	4-116
[illegible]	వసుచరిత్ర	4-86

[illegible], అనంగధ్వంసి, [illegible], [illegible], అనంగహర, అనంగదమన అనే వీ సందర్భంలో [illegible] ప్ర[illegible] శివ పర్యాయపదాలు.

శివుడికి ఆభరణంగా పా[illegible] అంశాన్ని తీసుకొని ఈ క్రింది సమాసాలను తెలుగు కవులు గల్పించి తమ కావ్యాల్లో [illegible].

భూషణీకృతాహీనుడు		2-1-78
సర్పకుండలుడు	బసవపురాణ	పుట 544
సర్పాంకుడు	,,	,, 549
ఉరగకంకణుడు	హరిశ్చంద్రోపాఖ్యానం(గౌరన)	,, 80
చక్షుశ్శ్ర[illegible]	హరవిలాసము	7-99
కాకోదరరాజహారుడు	ఉద్భటారాధ్యచరిత్ర	8-96
కుంభీనసరాజకటకుడు	చిత్రభారతము	8-86

నాగభూష, శేషభూష, నాగహార, నాగకేయూర, పన్నగాధిపహార, పన్నగవిభూష, శేషాహిభూషితాంగ, శేషభుజగాభరణ, శేషభూష అనే వి సందర్భాన్ని పురస్కరించుకొని [illegible] పదబంధాలు. ఈశ్వరుడు గజచర్మాన్ని వస్త్రంగా ధరించాడని మన పురాణాలు చెప్పాయి. ఆ అంశాన్నాధారంగా తీసుకొని తెలుగు కవులీ క్రింది పదబంధాలను గల్పించి శివ పర్యాయంగా ప్రయోగించారు.

నాగచర్మచేలుడు	శివశతక	9

చర్మవసన, ఇభదైత్యహర అనేవీ సందర్భంలో [illegible] ప్రయుక్తాలయిన సమాసాలు.

త్రిపురాసుర సంహారంలో శివునికి బాణంగా [illegible] గపడ్డారంటారు. ఆ యంశం పై కల్పితాలయినవీ క్రింది సమాసాలు.

ఫణిగ్రామణీశయ్యాసుప్తుండు	కాళహస్తిమహాత్మ్యము	1-58
నేత్రకర్ణేశతల్పాశుగుండు	ఉద్భటారాధ్యచరిత్ర	8-28

ఈ బాణప్రయోగాని కనువుపడ్డ చాపం మేరు పర్వతం. అందువల్ల ఆ సందర్భంగా కల్పితాలైన ఈ క్రింది సమాసాల్ని [illegible] ప్రయోగించింది. మహీధరచాపా, మేరుచాప, ధరణీశరాంగ, కుధరచాప, ధరాశరాంగ, నగరాట్చాప, మేరుశైలచాప, కుధర చాప, కనకాచల చాప.

ఇతరములం :-

శూ[illegible]		5-8-877
మన్మథహారి		0-2-112
దక్షమఖారి	మార్కండేయపురాణం	4-111
ఫణాధినాథ	పండి[illegible]చరిత్ర	పుట 148
ఉక్షవాహనుడు	,, ద్వి.భా.	,, 77
ఉక్షగమనుడు	భీమఖండ	8-216
ఉక్షవల్లభుడు	బసవపురాణ	పుట 85
అజహరిశతమఖార్చితుడు	,,	,, 177
ఏణాంకధరమూర్తి	,,	879, 880
విషకంధరుడు	రంగ[illegible]	పుట 42
అనల[illegible]	కుమారసంభవము	1-182
అరి[illegible]	,,	7-156
[illegible]మందిరుడు	ప్రబోధచంద్రోదయం	8-84
పశ్వర్చాలుడు	జైమినిభారతము	1-14
అంబరకేశ	వరాహ (హరిభట్టు)	1-74
కలధౌతశైల[illegible]	కాళహస్తిమహాత్మ్యం	1-60
ఉమాజాని	,,	1-80, 87, 8-218
జ్ఞాన[illegible]	,,	8-28

ధవళచ్ఛత్ర శ్వేతపక్షీశ్వరుడు	,,	3-324
హిమగిరిజాధవుడు	,,	4-51
కాలద్విపేశుండు	,,	4-68, 64
కాకోలాశన		
ఇభరక్షోహరుడు	ఉద్భటారాధ్య	1-20
దివిషన్నదీమకుటుడు	,,	3-65
[illegible]	నిరంకుశోపాఖ్యానం	1-27
ప్రాలేయా[illegible]	,,	1-318
గగనకేశుడు	,,	3-26
[illegible]	వసుచరిత్ర	4-36
నిటాలకటాక్షుండు	ఉత్తరరామాయణ	5-70
గోతురంగుడు	రేచిభాగవత (పూర్వార్థ	3-30
గిరీట్	నానారాజసందర్శనము(ఉత్తరార్థ)	3-47

విశ్వేశ, అంధకవిపక్ష, శ్రీమహేశ, ఉమేశ, నీలకంఠ, గరళకంఠ, మౌళి ధృతగంగ, అంగ[illegible], అంబరకేశ, ఉమేశ, ధృతకురంగ, ధవళవృష తురంగ, విశ్వాధిపతి, నగనివేశ, నందివాహ, [illegible], ఫాలనేత్ర, అనంగ ధ్వంసి, రజతగిరినివాస, నగజాధీశ, అసమనేత్ర, నగనివేశ, ఘనతరగోరాజ గమన, [illegible], ధూతకలుష, శారద[illegible], అంబికేశ, భీమకపర్ది, పురారి, గిరీశ, గౌరీరమణ, మహీధర, విశ్వాధిపతి, [illegible], చర్మవసన, ప్ర[illegible], సురమునిసిద్ధసేవ్య, నగసుతానాథ, నీరదనిషంగ, భక్త విధేయ, ఆర్యాసహాయ, వృషవాహ, శైలగేహ, శూలపాణి, మేరుచాప, ఇభదైత్య హర, శితికంఠ, కాత్యాయనీశ, గజదానవారి, అంబరకేశ, ధనదమిత్ర, పంకజాక్ష సన్మిత్ర మహాసేనజనక, అవిముక్తనిలయ, అయుగనయన, అంబుదనిభాంగ, ధూతకలుష, పినాకపాణి, రౌప్యాద్రిశరణ, శౌరంగకేయూరసహిత, శయఘటిత శూల అనేవి సా[illegible] ప్ర[illegible] న శివపర్యాయపదాలు.

శివప[illegible]ల్లో గంగాధరేత్యాదులున్నాయి. కాని గంగాపతి, గంగా జాని మొదలైనవి గనరావు. ఉమాపతి, గిరిజా జాని మొదలైన సమాసాలు శివ [illegible] ప్రయుక్తాలైయున్నాయి.

గణపతిజనక షడాననజనక ... గానరావు. మహాసేనాని జనక అనేది ... ప్రయుక్తమై ఉంది. శివపర్యాయ ... ఇన్ని సమాసాలు ప్రయుక్తాలైనాయంటే తెలుగు కవులకు వినూత్న ... ఎంతటి యభినివేశంగలదో తెలియగలదు.

మదనుదనే వాణ్ణి గూర్చి వాఙ్మయంలో ఉన్న ... తీసుకొని అనేకాలయిన పర్యాయపదాలు గల్పిం... . సంస్కృత నిఘంటువులయిన అమరకోశాదులందు గనరానివీ పదబంధాలు. మదన పద పర్యాయాలు తత్త్వాన్ని గ్రహించి వాన్ని ఆవిష్కరించి నందున ఈ రూపాలు ఏర్పడి యుంటాయని తలంపనగును. నిఘంటు ప్రసిద్ధాలయిన మదన-మన్మథ-మార, ప్రద్యుమ్న - మీనకేతన - శంబరారి, మనసిజ - కుసుమేషు - పుష్పధన్వా-రతిపతి శృంగారయోని - శ్రీపుత్ర అనేవి. ఈ క్రింది పదబంధాలను పైవానితో పోల్చి చూడండి.

హృదయజన్మ (ఆకారుదు)		1-6-169
లతాంతశరుడు	దశకుమారచరిత్ర	3-126
మీనపతాకమూర్తి	శృంగార శాకుంతలం	1-31
...	,,	2-148
...	కాళహస్తిమహాత్మ్యం	1-88
అంబుచరాంకుడు	మనుచరిత్ర	4-99
కైరవేషుడు	...	1-59
...	విజయరాఘవకల్యాణము	పుట 119

పాండవ కౌరవ యయాతి నల మొదలైన రాజవంశానికి ఆదిమ పురుషుడు చంద్రుడు. అందువల్ల ఆ వంశానికి చంద్రవంశమని పేరు. ఈ వంశానికి పర్యాయాలుగ ఈ క్రింది పదబంధాలను తెలుగు కవులు ప్రయోగించారు.

శశికుల		2-2-176
అమృతకిరణకులము		14-9-209
అమృతకరవంశము	శృంగార ...	9-248
నక్షత్రేశవంశము	,,	9-8

సూర్యవంశానికి పర్యాయాలు

అహి[illegible]ము	రంగనాథ-		పుట 189
సరసిప్రభవాప్తనివంశము	కల్పవృక్ష	బాల	6
జలేజహితవంశము	,,	,,	5
కంజాతాప్తవంశము	దేవీభాగవతము	పూర్వార్థము	9-269
గగనమణికుల	ఉత్తరరామ[illegible]		7-812
చండాంశువంశ	,,		6-862
అహిమకరకుల	,,		6-98
అంబరచరరత్నవంశ	మొల్లరామ[illegible]		1-57

హస్తినాపురానికి క్రింది పర్యాయ పదాలు ప్రయుక్తాలు.

గజనామధేయపురము	భాగవతము	1-497
గజపురి		9-1-68
హస్తినగరి		5-1-216
వారణపురంబు		14-9-92
హస్తిపుర	జైమిని భారతము	5-94
హస్తినావతి	,,	8-18
[illegible]	దేవీభాగవత పూర్వార్థ	2-242

అశ్వమేధం అనేదానికి గల్పితాలయిన పదబంధాలు.

[illegible] 10-2-40, 10-9-188, 7-2-210, 9-4-909

హయమేధము			5-1-197
తురగమేధము			7-2-207
,,			12-1-174
హయమేధము	రంగనాథరామాయణము		పుట 10
,,	,,		,, 16
[illegible]	భాస్కరరామాయణ	బాల	60
,,	,,	,,	109
,,	,,	యుద్ధ	2480

,,	వరాహ(నంది)		1-53
,,	,,		1-129
,,	[illegible]		1-61
తురగమేధము	,,		1-61
,,	,,		1-108
హయమేధము	కవికర్ణర[illegible]		1-64
,,	చిత్రభారతము		1-12
,,	ఉత్తర[illegible]		7-88
,,	,,		7-359, 370, 499, 8-3
తురగమేధము	,,		7-376
ప[illegible]	కల్పవృక్ష	బాల	23
తురగమేధము	,,	,,	62,98

గంగానదికి క్రింది పర్యాయపదాలు.

మరుత్సరిత్		4-1-36
దివిజాపగా		12-2-69
అమరతరంగిణీ		12-2-297
అనిమిషాపగా		12-2-382
దేవతటినీ		12-5-394
,,		12-6-245
అమరతటినీ		12-6-543
అనిమిషనదీ		13-2-26
సరిత్(సూను)		13-3-195
అమరతటినీ		13-4-130
ఆపగా(ఏయ)		3-5-418
,,		13-4-364
అమరసరిత్	మార్క[illegible]పురాణము	1-37
ఖధునీ (ప్రాంతామ్య)	విక్రమార్కచరిత్ర	5-57
గంగాధుని (నప్రాస)	దేవీభాగవతము	2-168

భాగవతానికి క్రింది పదబంధాలు ప్రయుక్తాలు.

అభ్రగజము			4-5-192
దేవభద్రేభ(యాన)	పరమయోగివిలాసం		పుట 60
తేజస్స్వామి చౌదంతి	మనుచరిత్ర		5-59

సూర్యునకి క్రింది పర్యాయపదాలు కల్పితాలై ప్ర[illegible]లు.

భానుమత్ (సూనుడు)			4-3-77
దిననాథ (నందనుడు)			12-1-18
దినేంద్ర (తనయుడు)			12-1-21
దినప (జుడు)	రంగనాథ[illegible]		పుట 202
అహిమాంశు(కుల)	,,		,, 139
దినకృత్(పుత్ర)	భాస్కర[illegible]	కిష్కింధ	418
గభస్తిమత్(శిల)	వరాహ(నంది)		2-68
తీవ్రరుక్	వాసిష్ఠరామాయణ		1-23
చండరుక్	,,		1-66
నీరజమిత్ర(కుల)	హరిశ్చంద్రోపాఖ్యాన(గౌరన)		పుట 176
సప్తసైంధవ	రామాభ్యుదయ		1-18
గగనమణీ	ఉత్తరరామాయణ		7-312
వాసరరాజు(వంశమణి)	,,		6-211
వాసరరాట్(సుత)	,,		పై
జలేజహిత(వంశ)	కల్పవృక్ష	బాల	5
సరఃప్రభూప్తుని(వంశ)	,,	,,	6

చంద్రునకి క్రింది పర్యాయపదాలు ప్రయుక్తాలు.

అమృతకిరణ(కుల		14-3-209
అమృతకర(వంశ)	శృంగార[illegible]	3-248
సుధాంశుకళా(కమనీయమౌళి)	భోజరాజీయ	1-174
శీతకర(కిరీట)	వరాహ(నంది)	10-46
శీతరుక్(జూట)	వరాహ(హరిభట్టు)	2-193
హిమగభస్తి(చూడామణి)	కాళహస్తీశ్వరమహాత్మ్యం	4-108

రారావిట(అర్థమౌళి)	పాండురంగమహాత్మ్యం	1-209
రజనీచర(కిరీట)	నిరంకుశ	3-52
శుభ్రాంశు(ఉజ్జ్వలమౌళి)	చిత్రభారత	4-101
ఉడుప్రభు(శేఖర)	సారంగధర	3-111
సరోజరిపు(ఉపలశయ్య)	రాధికాసాంత్వన	4-47

మహిషాసురున కీ క్రింది పదబంధాలు ప్రయుక్తాలు.

లులాయదైత్య	మార్కండేయపురాణం	6-88
సైరిభదానవ	,,	6-121
... నవ	ప్రబోధచంద్రోదయము	4-25
కాసరాసుర	కాళహస్తి	1-4

అగస్త్యునకీ క్రింది పర్యాయపదాలు ప్రయుక్తాలు.

ఘటసంభవ	రంగనాథ...	పుట 147
ఘటసూతి	,,	పై
ఘటయోని	కుమారసంభవం	7-114
ఘటసంభవ	పాండురంగ	1-201
కలశజ	కుమారసంభవ	8-5
ఘటభూ(ముఖ్యవ్రతులు)	ఉత్తర...	1-89

సీతకీ క్రింది ... కవులు వాడియున్నారు.

జగతీతనూజ	రంగనాథరామాయణ	పుట 170
అచలాత్మజ	ఉత్తరరామాయణ	6-177
ధరాజ	,,	6-215
క్షితిసుత	,,	8-78
భూమిజ (ఋజావార్యమమూర్తి)	కల్పవృక్ష బాల	498
మైధిలాపత్యము	,, సుందర పూర్వరాత్ర	849

బ్రహ్మ మరియు బ్రహ్మాండం అనటానికి క్రింది పదబంధాలు కవి ప్రయుక్తాలై ఉన్నాయి.

భారతీనేత	రంగనాథరామాయణం	పుట 41

అబ్జాతగర్భుడు	శృంగారశాకుంతలం		1-7
[illegible]	పాండురంగ		4-62
అంభోరుహ భ్రూణుడు	,,		2-159
గర్భమాధవుడు	ఉత్తరరామాయణ		4-82
అబ్జజాండగోళము	భాస్కరరామాయణ	యుద్ధ	2542
అజప్రకరాండము	కుమారసంభవము		7-81
అబ్జజాండము	వరాహ (నంది)		8-82
[illegible] ండగోళము	నాసికేతు [illegible]		2-177
నీరేరుహగర్భాండము	వరాహ(హరి)		2-75
అజాండము	దేవీభాగవతము		4-158
నాళీకగర్భాండము	కల్పవృక్ష	యుద్ధ నిస్సంశయ	877

రాజుకి క్రింది పదబంధాలు పర్యాయాలుగా తెలుగు కవులు వాడారు.

ధాత్రీచక్రేశ	కాళహస్తిమహాత్మ్యం		2-90
నృహర్యక్షవిభుండు	ఉద్భటారాధ్యచరిత్ర		8-87
సాగరకాంచీకాంతుడు	,,		8-188
వసుధాధ్యక్షబుభుక్షుడు	మనుచరిత్ర		5-56
[illegible]	కవికర్ణరసాయన		2-87
[illegible]	కువలాశ్వచరిత్ర		4-101
[illegible]	[illegible]		1-88
చతురార్ణ [illegible] డు	,,		1-44
రసామండలాధిపుడు	సారంగధర		8-106
భూవజ్రాయుధుడు	ఉత్తరరామాయణ		6-401
కాశ్యపీకాంతులు	[illegible] (పూర్వ)		767
రసాపతి	,,		798
భూదారుడు (భూమిః దారాః యస్యసః	సుశీల		8-181
[illegible]	,,		5-281
దిలీపకాశ్యపీధర్త	కల్పవృక్ష	పీఠికా	21
మనుజమహేంద్రుడు	,,	బాల	16

ఇలేశుడు	,,	,,	20
త్ర్యాయోషాహ్వగ... నాథుడు	,,	,,	71

పార్వతికి క్రింది పదబంధాలు ప్రయుక్తాలు.

గీర్వాణసుత		19-5-79
కుధరకన్యా(నాధకోటీరరత్నంబు) శృంగారం		8-92
పర్వతాధీశకన్యక	నాసికేతూపాఖ్యాన	1-69
హిమగిరిజా(ధవుడు)	కాళహస్తీశ్వరమహాత్మ్య	4-51
ప్రాలేయాద్రిసుతా (జీవితనాయకుడు)	నిరంకుశ	8-18

లక్ష్మికి పర్యాయ పదాలుగా వాడిన సమాసాలు.

పద్మగేహా(కళత్ర)	వాసిష్ఠ	5-304
అర్ణోరాశికన్యా	కాళహస్తి	7

కోతికి ప... తెలుగు కవులనేక పదబంధాలను ప్రయోగించారు.

తరుచరము	రంగ...		పుట 386, 370, 380, 387, 388, 392,394, 415, 396, 401
అగచర	రంగనాథ...		పుట 394, 395, 397
అగచర(అధిప)	,,	,,	395
నగచర	,,	,,	396
శైలచర	భాస్కర	కిష్కింధ ,,	179
వృక్షచర	,,	,,	666, 756
తరుచరులు	,,	,,	724
తరుచరవీరులు	,,	సుందర	7
...	,,	,,	175
గిరిచర	,,	,,	2456

దిగ్గ... ఆశాకరి (రంగనాథ. పుట 293, 405, 427) అనిన్నీ పాద పానికి బదులు అంఘ్రిపము (భాస్కర. అయోధ్యకాండ 250) పర్ణశాలకు పర్ణగృహం (భాస్కర అయోధ్య 250) అనిన్నీ గజానన అంటానికి బదులు సామోద్భవవక్త్రి (కుమార సంభవ 2-2 అనిన్నీ తెలుగు కవులు ప్ర... గి... రు.

హేమునకు బదులుగా ఈ క్రింది పదబంధాలు ప్రయుక్తాలు.

నయనకర్ణ(కుండలుడు)	కుమారసంభవ	8-4
చక్షుశ్శ్రోత్రము	కాళహస్తిమహాత్మ్యం	2-117
,,	,,	8-224
నేత్రకర్ణేశ( )	ఉద్భటారాధ్యచరిత్ర	9-28

యుద్ధభూమికి యుద్ధధరాతలమని (ఉత్తర రామాయణ 8-882) ప్రయోగించటమే గాక వి[illegible]నికి బదులు హరిచిత్తుడు (పరమయోగివిలాస పుట 382) [illegible]ధ్ర కవులు. హిర[illegible] న్ని క్రింది పదబంధాలను తెలుగు కవులు గల్పించి మన కావ్యాల్లో ప్రయోగించారు.

కనకాక్షుడు	వాసిష్ఠరామాయణం	6-20
,,	వరాహ(హరి)	2-20
,,	చిత్రభారతము	7-155
,,	ఉత్తర[illegible]	9-307
హేమనేత్రుడు	దాశరథిశతకము	71
హేమాక్షుడు	ముకుందశతకము	81
కనకాక్షుడు	దేవీభాగవతము	4-368
,,	,,	5-66
హేమాక్షుడు	కల్పవృక్ష బాలకాండ	93

హిరణ్యకశిపునకి క్రింది పదబంధాలు ప్రయు[illegible]యినాయి.

కనకకశిపు	వాసిష్ఠ	6-303
,,	వరాహపురాణ(హరి)	9-285
,,	,,	8-209
తపనీయకశిపుడు	నారసింహశతక	31
కనకకశిపుడు	,,	82
,,	గరతం (ద్వి భా.)	296

ఈ క్రింది విశేష ప్రయోగాలు గుర్తింపదగును.

హయగ్రీవుడనటానికి అశ్వకంధరుడని (భోజరాజీయము 1-31) ప్రయోగించారు. ఇందు పూర్వోత్తర పదాలు రెండూ మారినాయి. దీన్ని నమూనాగా గుర్తించి [illegible] పేన్ని తెలుసుకోందే మనం అర్థం చేసుకోలేం.

నాగాస్త్రమనే సమాసంలో నాగకు, వ్యాళ అనేదీ అస్త్రానికి క్షురప్రమనేదీ ఆదేశ[illegible] వ్యాళక్షురప్రంబు (శృంగార శాకుంతల 8-142 అనేది ప్రయుక్తమయినది. భాషా[illegible]దీన్ని loan [illegible] అంటారు. ఇందులో [illegible]గాని భాషావినిమయం లేదు. 'నాగ' అనేది వ్యాళ అనేది రెండూ ఒకే భాషకు అనగా సంస్కృతానికి [illegible] పదాలు. అర్థం విషయంలో స్పష్టత కొరవడినందున మూలరూపం గుర్తించకపోతే అర్థంగాదు గాబట్టి దీన్ని loan [illegible] వంటిదనాలి. ఈ విధానాన్ననుసరించిన పద బంధాలకు [illegible] ఇంకా గుర్తింపురాలేదు.

జలశరంబు (శృంగార [illegible] 8-142) అనేది వారుణాస్త్రమంటానికి బదులుగా వాడినట్లు తెలుస్తుంది. 'వరుణుడు' నీటికి నిధి. అందువల్ల జల అనే దాన్ని వారుణకు పర్యాయంగా వాడటం అన్వయక్లేశాన్ని గలిగిస్తుంది. ఈ ప్రయోగ విశేషం గూడ మూలం గు[illegible] బోధపడదు.

'చక్రవాళ' మని భూమికి చుట్టూ ఓ పర్వతం [illegible] పౌరాణికులు. దాన్ని చక్రవాళ పర్వతం అని చెప్పటం గూడ ఉంది. దాన్నాధారంగా తీసుకొని 'చక్రగిరి' అనే పదబంధాన్ని (కవికర్ణరసాయనము 2-66) తెలుగు కవులు తమకావ్యాల్లో ప్ర[illegible] రు. ఇదిగూడ దీని నమూనావినా అర్థంగాదు.

స్వర్గస్త్రీకి పర్యాయంగా నాకాబల (శతావధాన సారము పుట 2) అనే పదబంధాన్ని 'ఖరాసుర' అనేదాన్లో అసురకు బదులు 'మానవభోజనుర'నిన్నీ (ఖరమానవభోజనుడు) (ఉత్తరరామ[illegible] 4-107) కల్పించి ప్రయోగించటం గమనించాలి.

'యజ్ఞాశ్వ' అనే పదబంధంలో యజ్ఞకు 'సప్తతంతు' అనే దాన్ని ప్రయోగించినందున సప్తతంతు తురంగ (జైమిని భారతం 4-88) అనేది నిష్పన్నమయినది. పై పదబంధంలోని అశ్వఅనేదానికి అర్వ ప్రయోగించినందున యజ్ఞార్వంబు (జైమిని 8-122) అనే సమస్త పదం కల్పి[illegible]

యుద్ధంలో మృతిచెందిన భటులు వెంటనే స్వర్గాన్నలంకరిస్తారని మన సంప్రదాయం. అందులో పదాతులు లేదా భటులు అలంకరించి స్వర్గ భాగాన్ని భటస్వర్గంగా దేవీ భాగవతకర్తలు (5-747) గుర్తించారు. ఇందులో 'భ' ప్రాస స్థానంగా సాగిందీ సందర్భంలో పద్యం. ఛందోనిర్బంధాల నుంచి విముక్తి పొంద

టాని కీ విధంగా నూతన పదబంధాల కల్పన కవులకు తప్పనిసరి అయ్యిందని

రసాలమంటేనే మామిడి చెట్టు. ఈ పదానికి అగను చేర్చి 'రసాలాగ' (సుశీల 3-148) అని ప్రయోగించటం నూత్న పదబంధాల కల్పనలో మన కవులకు గల ఉత్సాహాన్ని ... గాక ఛందో నిర్బంధాల నుంచి తప్పుకోవటం గూడ వారికి అనివార్యమైనందున ఈ కల్పనలు వచ్చాయనగలం.

భూదారము అంటే పంది భూదారుడు (సుశీల 3-148) అంటే మాత్రం రాజు. మహద్వాచకమయిన దారుడు ఈ యర్థాన్ని చెబుతుంది.

ఈవిధంగా సమాసగత పూర్వోత్తర పదాలకన్య పదాల నాదేశం గావించి వినూత్న పదబంధాలను సృష్టించటంలో మార్గ పదబంధాల అనువాదం ఆత్మక మయిన పై వివరణలో పద... దేశంగా అ సజాతీయ భాషా పదాలేవచ్చాయి. కాని ఇందులో తెలుగు పదాలాదేశంగా వస్తాయి. ఈ విధానాన్ని loan translation అని భాషా ... అంటారు. సంస్కృత పదబంధాల కాంధ్రీకరణమే గాక ఆంధ్రపదబంధాలకు సంస్కృతీ కరణం గూడ ఈ విధానంలో కొంత అగ పడుతుంది.

... సంస్కృతమునకు మాత్రం ప... సంస్కృతాంధ్రాలకు గూడ యిది వ్యాప్తిగాంచినట్లు కానగును.

... శమందిర (ప్రబోధచంద్రోదయము 3-84)కు పర్యాయంగా తెలుగుపదాలతో నిర్మితమైన సమాసం 'నీరు కొంద ... డు' (రామాయణ కల్పవృక్షము పీఠిక 18) అనేది.

... యమనే ఉక్తికాంధ్రీకరణమే నూతికప్ప (5-4-198) అనేది. శయనగృహ లేదా శయనాగారమనే దానికనువాదం సెజ్జయిల్లు (దశకుమార చరిత్ర 7-169) అనే పదబంధము.

పుట్టచూలిపికము (భాస్కర రా... సంగ్రహ రామాయణ) అనేది 'వాల్మీకి కోకిలం' అనే సంస్కృత సమాసానికనువాదం అని చెప్పగలం.

అజాగళ స్తనమనేదానికి తెలుగు సేత ... (పంచతంత్ర 5-77) అనే పదబంధము ప్రబోధచంద్రోదయం (5-42)లో గల 'ఒక్కకుత్తికగా' అనేది ఏక కంఠముగా అనేదాని కనువాదం.

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానం(పుట 108)లో ఉన్న 'తీగయిల్లు' అనేది లతాగృహమనే సంస్కృత సమాసానికి తెలుగు సేత. అన్నమాచార్యులు తన సంకీర్తనల్లో (12-60) ప్రయోగించిన 'తీగెలుయిల్లు' అనేది గూడ పై సంస్కృత సమాసానికి నకలుగ గుర్తింపదగును. గౌరన తన ప్రయోగంలో 'తీగ' అని పూర్వపదాన్నేకవచనంగా ప్రయోగించగా అన్నమయ్య తీగల అని బహువచనంలో ప్రయోగించాడు. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము (పుట252)లో గల 'పీనుగుతోడిజాగరణము' అనేది 'శవజాగరణము' అనేదానికి ఆంధ్రీకరణము. ఉద్భటారాధ్య చరిత్ర (1-116)లో గల 'బంటు బంటులము' అనే పద బంధం 'దాసానుదాసులనే సంస్కృత సమాసానికి నమూనా. పారి ... రణం (2-96)లో గల 'తలపుల మానికము' అనేది 'చింతామణి' అనే సంస్కృత సమాసానికి తెలుగు సేత. ఆముక్తమాల్యద (6-92) లో గల 'క ... ది తపసి' అనేది 'కలహాశనముని' అనే సంస్కృత సమాసానికి ఆంధ్రీకరణము. వైజయంతీ విలాసం (పుట 287) లో గల 'కన్నులే చెవులుగా వినుచు' అనేది 'చక్షుశ్రవము' అనే సంస్కృత సమాసానికి తెనిగింపు. వేత్రవతి లేదా కంచుకి అనే వాని కనువాదం అన్నమయ్య (12-60) ప్రయోగించిన 'పసిడి బద్దలవార' నేది సహస్రారమనే సంస్కృత సమాసానికి అనువాదమే. '... ' అనేది దీన్ని కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలో (2-214) ప్రయోగించాడు. అన్నమయ్య (12-216) ప్రయోగించిన 'పాల ... ' అనేది అమృతానికి ఆంధ్రీకరణము, 'శుకవాహన' అనే సంస్కృత సమాసానికి తెలుగు సేత ఉత్తర రా ... (4-200) గల 'చిలుక పటాణిరౌతు' అనేది. ఉత్తర ... (4-215) గల 'జక్కులపేం ... ' అనేది నలకూబర లేదా కుబేరనందన అనేదానికి అనువాదం. 'ధరాసుత' అనేదానికనువాదం ఉత్తరరామాయణం (6-19) లో గల మున్నీటి ... అనేది ధరణీకామాత' అనే దానికనువాదం ఉ.రా. (6-57)లో ... ఉత్తర ... (7-115)లో గల 'ముమ్మొనలకైదువు' అనేది త్రిశూలం అనేదానికి అనువాదం.

మేక ... (సింహాసన ద్వాత్రంశిక 5-77) మేకమెడచన్ను (ఒంటిమిట్ట రఘువీరశతకము 26) అనే ఈ రెండు ... 'అజాగళస్తన' మనే సంస్కృత సమాసం మూలం.

[illegible] దు (వసుచరిత 4-124) అనే సమాసం 'తుహిన దీధితి' అనే చంద్ర పర్యాయానికి తెలుగు సేత.

కవికర్ణ రసాయనం 6-82లో గల కయ్యంపు కూటి తపసి అనే తెలుగు సమాసానికి 'కలహాశన' లేదా 'కలహభోజన' అనేది మూలంగా గుర్తించాలి

ఆక్కుల రేరాయపట్టి అనేది నలకూబరునకు ఆంధ్రీకరణము. చిలువ తిండిహుమాయి (ఉత్తర రామాయణ 5-191) కి పన్నగారి అనే సంస్కృత సమాసం మూలం ఈ సమాసానికి గరుత్మంతుడని అర్థం.

ముమ్మొనలకైదువు	ఉత్తరరామాయణ	7-115
ముమ్మొనలవాలు	,,	7-148

అనేవి రెండూ గూర త్రిశూల అనే సంస్కృత సమాసానికి తెనిగింపు.

ఐదుతూపుల పాదుషాహు (ఉత్తర రామాయణ 7-458)కు పంచబాణ అనేదీ, వెనెలుగిముకుమారుడు (ఉత్తర రామాయణ 7-488) అనే దానికి చంద్ర నందన (బుధుడు) అనేది మూలము.

ఈ క్రింది అచ్చ తెనుగు పద[illegible] సంస్కృత సమాసాల కను వాదము.

పీనులకంటితొయ్యలి	అ.రా.	బాల	118	నాగకన్య-చక్షుశ్శ్రవఃకన్య
పసిండిలొజ్జదొర	,,	,,	128	హిరణ్యగర్భ
పంతితేర్లదొర	,,	,,	47	పంక్తిరథ
చాయమగండు	,,	అరణ్య	48	ఛా[illegible]ర్య
నల్వగ్రగుడ్డు	,,	,,	106	బ్రహ్మాండము
ఆకుంజలికి	,,	,,	89	పర్ణశాల
ఆకుటిక్క	,,	,,	102	,,
చెట్టుత్రిమ్మరి	,,	,,	129	నగచర
కొమ్మమెకము	,,	కిష్కింధ	5	శాఖామృగము
నీటివాపి-నీర్వాపి	,,	,,	64	జలాశయ
[illegible] రువముదొర	,,	,,	99	బ్రహ్మ
తెలగండిరాచజాలతిన్నియ	,,	సుందర	9	ఇంద్ర[illegible]

తీవబోడి	,,	,, 42	లతాంగి
మన్నుకాన్పు	,,	,, 64	సీత
రాచగోలి	,,	,, 98	రాజకన్య-సీత
దుక్కిచాలుపేరింటిరాచప్రోయాలు	సుందర	167	సీత
ద[illegible] శృంగారవంగడము	అమృతెనుగు యుద్ధ	30	బ్రాహ్మణవంశ
నీళ్ళసామి	,,	,, 118	వరుణ
కొమ్మతిమ్మరి	,,	,, 168	శాఖామృగ
గా[illegible]	,,	,, 296	అగ్ని
తెమ్మెరమేతరివంగడపుతేరు	,,	,, 527	ఆదిశేష
మినుసికవాడు	,,	,, 527	వ్యోమకేశ
వేల్పుబువ్వ	,,	,, 550	అమృతం
చాగంపుబులి	యయాతి	1-4	త్యాగశార్దూల
సింగంపుగద్దియ	,,	1-6	సింహాసన
[illegible]తల్లి	,,	1-48	లక్ష్మి
తమ్మి[illegible]న్నదంట	,,	1-49	బ్రహ్మ, పద్మయోని
[illegible]	,,	1-57	చాతకము
చిన్కుగూటియప్పులుగు	,,	1-79	,,
జాబిల్లితాలుపువేల్పు	,,	1-87	చంద్రశేఖర
తపసితోట	,,	2-50	ఋష్యాశ్రమము
ఈగిమాకు	,,	2-82	కల్పవృక్ష
చాలుపేరిటివనటోడి	,,	8-12	సీత
ఆకుటిల్లు	,,	8-21	పర్ణశాల
కడవపట్టి	,,	8-29	కలశజ
కలిమికలికి	,,	5-89	లక్ష్మి
చలిపనులు	,,	6-89	శైత్యోపచారములు
చిల్కతేటిదొర	,,	5-190	మన్మథ
రాచజాబిలి	,,	5-167	రాజచంద్ర

ఈ విధంగా సంస్కృత సమాసాల నాంధ్రీకరించుటయే గాక ప్రసిద్ధ సంస్కృత పద ఘటిత స[illegible]ల్లో ముందు లేదా వెనుకటి పదాల కన్య పదాల నాదేశంగానుంచి క్రొత్త మాటలను గల్పించటం గూడ తెలుగు కవుల్లోగద్దు.

సంస్కృతంలో [illegible] నాగ [illegible] నామాల అంతంలో చేరుతాయి అవి ప్రశస్త వాచకాలు. 'పురుష' అనే దానికి పరంగా 'వృషభ' అనేది చేరితే ఏర్పడే 'పురుష వృషభ' అనేది ఉత్తమ పురుషుడనే అర్థాన్ని చెబుతుంది. మతల్లికా, మచర్చికా, ప్రకాండ [illegible] గూడ ఇలాంటివే. మతల్లికాదులు స్త్రీలి[illegible] నందున స్త్రీలింగాల కంతంలో చేరుతాయి. ఇలాంటి ప్రశస్త వాచక సహిత సిద్ధ సమాసాలను తెలుగు కవులు ప్రయోగించటమే గాక వీనికి ఆంధ్రీకృతరూపాలను గూడ తెలుగు కవులు తమ కావ్యాల్లో ప్రయోగించారు.

మునివృషభుడు		1-1-16
మానవవృషభేంద్రుడు		1-4-179
పురుషవృషభులు		2-2-201
పురుషవృషభుడు		3-1-292
,,	భాస్కరరామాయణ అరణ్య	1-95
[illegible]	జైమినిభారత	2-24
పతంగకులపుంగవుడు	ఉత్తరరామాయణ	8-81

ఈ వర్గానికి చెందని సమాసానికి తెనిగింపు వల్ల ఏర్పడ్డది. 'చాగంపు బులి' యయాతి 1-4 అనేది. ఇది త్యాగశార్దూల అనేదానికి ఆంధ్రీకరణము.

సమాసాల్లో నడుమ ఉపసర్గాదులు.

భయప్రవిఘాతకృత్యము	-ప్ర-వి	1-1-127
సహపుత్రసహమిత్రబాంధవజనంబు	-సహ-సహ	1-2-208
అధికతరత[illegible]కృతవిశ్వంభరులు	-సమ్	1-3-67
సంగతోత్తుంగపయోధరద్వితయ	-ఉత్	1-4-195
అరాళ[illegible]	-వి-	1-7-120
[illegible]		2-1-78
గంధికగృహంబు	-క-	2-1-178
ధర్మనివృత్తచరితక	-క-	2-2-43
కృతప్రస్థానలు	ప్ర	3-1-10
[illegible] తప్రచలనవేగవేల్లితవల్లి		
పల్ల[illegible]	ప్ర-పరి	3-1-7

అలబ్ధసన్నిధానుండు	సమ్	8-1-160
శాకాహారిణి	ఆ	8-2-170
ఉన్నతవృత్తస్తనభార[illegible]రీపరీరంభ		
సంభృతరోమా[illegible]గుడు	పరి,సమ్	8-4-210
కృతారోహుణుడు	ఆ	8-4-224
కల్పభి[illegible]ద్గతమహానిర్ఘాతపాతావ		
రుద్ధోర్వీభృద్ఘనగండశైలములు	నిర్,అవ	8-4-278
[illegible] భరణపరిపూర్ణితభూసురప్రకరము	పరి	8-5-84
సంతతా[illegible]పోల	వి	8-7-168
త్రిలోకీసమున్నతము	సమ	8-2-292
మరుత్సరిదాకల్పితమనోజ్ఞచరణశిరస్సుందరమూర్తి	ఆ	4-1-98
అస్మ[illegible]రమహిమ		4-1-827
దుష్యత్పరివారయోగ్యపరిచారము		4-2-98
[illegible]రంగవికటభృకుటీచటుల		
ప్రవృత్తనర్తనఘటనాప్రకారభయదస్ఫు[illegible]ర్తి		
	-ప్ర,పరి	4-2-188
[illegible]	సమ్	4-2-190
తత్తద్దేవతాకంబు	క	"
[illegible]సము[illegible]		
వధూసారసమగ్రభాగములు	సమ్	5-1-120
కార్పణ్యదోషోపహతస్వభావులు	ఉప	6-1-194
ధర్మసమ్మూఢచేతస్కుడు	సమ్,క	పై
వజ్రవిహతి	వి-వకారప్రాస	6-2-68
సూతుసమ్మూర్చితుగావించి	సమ్	7-4-52
దుర్జయభుజశక్తినిర్మథితశత్రుడు	నిర్	7-4-148
గదాంతర[illegible]	అభి	7-5-228
ప్రసరత్తీవ్రపదరంబులు	ప్ర	8-1-78
[illegible]	అధి	8-1-158
భయావిర్భవదీనాత్ముడు	ఆవిస్	8-1-165

సమ్యగనుధ రదండితుడు — అను 12-1-165
చారుసుసంగతపక్షసారమందనుడు — సు 19-1-177
భయంకరహుతభుక్శిఖాముఖవిగాహనసాహసికత్వము- వి-
దశకుమార 9-50
సహర్షసలజ్జవిస్మ…క — మారన స = సహ(1 + 1 + 1)2-915
ఏణాదినాధుడు — పండితారాధ్య -అధి పుట 149
సూరవైరాకరసైన్యనాథ… …స్కర
వైధవ్యమహావ్రత ప్రకట దీక్షాసత్క్రియాశాస్త్రము శృ.శా.-సు-2-149
ప్ర… మండపము -సింహాసన 3-85
కాసరాసురరాజకంఠనిర్గతరక్తపంకము -కాళహస్తి నిర్ 1-4
పద్మప్రసూతాదికీటాంతవ్యాపకమై ,, ప్ర 1-88
దశదిశావకాశసంపూర్ణజయప్రకాశశాలి పాండురంగ సమ్ 1-52
ఖరట్టోదగ్రదంతకనిష్పీడనరావఘూర్ణి… ముడు
కల్పవృక్ష కిష్కింధ నూపుర -క-ప్రాస 314

ఈ క్రింది అలుక్సమాసాలను తెలుగు కవులు తమ కావ్యాల్లో ప్రయోగించారు.

రాత్రించర… కహితభృత్యామాత్యవర్గంబు 1-2-181
జలేచరత్వము 1-8-152
పశ్యతోహరులు 9-4-298
అగ్రేసరంబుగా 15-2-148
ఇహాముత్రలయందు మార్కండేయ 3-214

గమనిక :- అముత్ర అనేది అస్మిన్ అనే సప్తమ్యంతానికి తుల్యం.

ద్వి… సక — మార్కండేయ 3-850
దివారాత్రములు ,, 3-857
త్రిద్వయంబు — భాస్కర అరణ్య 1-71
నిశాచరిణి ,, ,, 1-169
కూలంధర — సింహాసనద్వాత్రింశిక 5-58
పుష్పంధయ ,, [illegible]

ఆంధహరణ	"	పై
సీరేజలోచనుడు	వరాహ(నంది)	4-109
సీరేరుహ	"	4-119
వాధామాధురి	"	7-60
పళ్యతోహరత	"	7-91
నక్తంచరేశ్వరుడు	జైమినిభారత	5-100
నక్తంచరేంద్రుడు	"	5-191
పుష్పంధయ	నాసికేతు	1-69
పుష్పంధయములు	"	2-96
గేహగేహంబులు	"	2-169
వనేచరుడు	వాసిష్ఠరామాయణ	5-195
మధ్యేతీర్థంబున	పాండురంగ	2-76
శివసముద్రము	[illegible]	2-104
నిశంమన్యంబు	"	5-17
వనేచరులు	మనుచరిత్ర	4-102
[illegible]	ఆముక్త	2-89
నీళాచరుడు	"	6-29
పంకేజగర్భాండము	కవికర్ణరసాయనము	2-154
కంరేకాల	చిత్రభారతము	3-87
మధ్యేరంగశయానమూర్తి	వైజయంతీవిలాస	1-49
సీరేజాయతనేత్ర	వైజయంతీవిలాస	2-25
సమయె [illegible] రచన	"	4-52
వింధ్యగిరిమధ్యేకాననశ్రేణి	[illegible]	1-96
కర్ణేజపములు	విజయవిలాస	3-102
నిశిచరుడు	సత్యభామాసాంత్వన	పుట 207
[illegible]	అన్నమయ్య	12-289
వచఃకాంతుడు	ఉత్తరరా[illegible]	2-187
పాణౌకృతోర్వీసుతుడు	"	7-198
దేవానాంప్రియులు	రాఘవపాండవీయం	పీఠిక 4
	[illegible]భాగవత(పూర్వార్ధ)	1-19

,,	సుశీల	8-202
,,	కల్పవృక్ష	64
[illegible]	నానారాజ సందర్శన ఉత్తరార్థ	892
[illegible]ము	కల్పవృక్ష బాల	5
పుష్ప [illegible]	,, అయోధ్య అభిషేక	280
నిశచరుడు	,, సుందర దివా	101
గగనేచరుడు	,, ,, ,,	896

శత్రంతఘటిత సమాసాలు

ఉద్యద్దివాకరరుక్పింగజట [illegible]	ఉద్యత్	1-39
[illegible]	విలసత్	3-2-90
జరద్వేశ్య	జరత్	3-3-96
పశ్యత్లోహరులు	పశ్యత్	3-4-208
కోపజాజ్వలచ్ఛరీరులు	జాజ్వలత్	3-7-76
వినమద్భూభారుడు	వినమత్	3-7-97
దుష్యత్పరివారయోగ్య	దుష్యత్	4-2-93
[illegible]	రటత్	4-2-133
దృప్యద్దేవదత్తంబు	దృప్యత్	7-1-44
[illegible]	వర్షత్	7-3-66
[illegible]	ఉజ్జ్వలత్	7-3-192
ప్రసరత్తీవ్రప్రదరంబు	ప్రసరత్	8-1-76
దృప్యద్భుజావ్యాపారుడు	దృప్యత్	9-1-20
ఆవిర్భవదార్తి	నిరా ఆవిర్భవత్	2-22
దరస్మితర్భదన	దశకుమార-స్మితత్	12-55
పరి[illegible]	మార్కం[illegible] భ్రమ్యత్	7-118
పరుషీభవదాసుర	భాస్కర- [illegible]	2699
సరభసావిర్భవన్నరహరి	వరాహ(నంది) ఆవిర్భవత్	3-26
గదాఖేలద్భుజాస్తంభుడు	,, ఖేలత్	4-55
[illegible] శ్రేణి	,, నటత్	8-54
[illegible]	ప్రబోధ జలదీభవత్	3-84
పశ్యత్ప్రాలడు	జైమిని పశ్యత్	1-14

జగత్ప్రభుండు	పాండురంగ ఆశ్	5-209
పశ్యతోహరుడు	ఉద్భటారాధ్య పశ్యత్	2-186
దశ[illegible]	నిరంకుశ దశత్	1-80
పశ్యత్పాల	రామాభ్యుదయ పశ్యత్	4-47
నవోదయప్రత్ప్రమోదను	,, ఉదయత్	5-14
స్వర్గత్సరుపు	ఆముక్తమాల్యద స్వర్గత్	2-76
ఘసీభవత్ [illegible] శంకర శ్వశురశైలము ఆముక్తమాల్యద		ఘసీభవత్ 5-97
అంతఃపురీవసత్కాంతమణులు	దేవీభాగవత (పూర్వ) వసత్	1-281

ఈ క్రింది సమాసాల్లో [illegible] గుర్తింపనగును. సమాసంలో ఏపే దానికి వినిమయంగలదో దాన్ని ప్రక్కనే రాశాను.

హృదయజన్మాకారుడు	హృదయజన్మ = మనోజ	1.6-180
శశికులుండు	చంద్రవంశ	2-2-176
గజపురి	హస్తినాపురి	3-1-68
వృత్రాంతకుడు	వృత్రారి	3-3-98
వాజిమేధము	అశ్వమేధము	3-4-309
మరుత్సరిదాకల్పిత	వియద్గంగ	4-1-86
భానుమత్సూనుడు	సూర్యసుత	4-3-77
[illegible]	అశ్వమేధ	5-1-197
అభ్రగజము	అభ్రమాతంగ	4-5-192
హస్తినగరి	హస్తినాపురి	5-1-216
జంభాంతకసూనుడు	ఇంద్రనందన	6-3-268
అంబరచారులు	గగనచరులు	7-1-167
సురేంద్రతనయుడు	ఇంద్రనందన	7-1-262
తురగమేధము	అశ్వమేధ	7-2-207
వాజిమేధము	,,	7-2-210
శతమఖసూతి	ఇంద్రనందన(ఆరుమార్లు)	7-3-105
దావపావకుడ	దావానలము	9-1-211

దినానాధనందనుడు	సూర్యసూతి		12-1-18
దినేంద్రతనయుడు	,,		12-1-21
తురగమేధము	అశ్వమేధము		12-1-174
దేవగృహంబులు	[illegible]		12-1-388
[illegible]	గాంగేయుడు		12-2-69
[illegible]	,,		12-2-287
[illegible]	,,		12-2-382
అభ్రకుంజరము	అభ్రమాతంగము		12-4-452
[illegible]	గాంగేయుడు		12-5-394
[illegible]	,,		12-6-549
వాజిమేధము	అశ్వమేధము		13-4-280
,,	,,		13-3-198
,,	,,		13-2-49
సరిత్సూనుడు	గాంగేయుడు		13-3-195
అమరత[illegible]	,,		13-4-180
ఆపగేయుడు	,,		13-4-364
,,	,,		13-5-418
గీర్వాణసుత	పార్వతి		13-5-73
వారణపురంబు	హస్తినాపుర		14-3-82
[illegible]	పద్మనాభుడు		14-3-178
తురగమేధము	అశ్వమేధము		14-3-209
అమృతకిరణకుల	చంద్రవంశ		14-3-209
వాజిమేధకరణంబు	అశ్వమేధ		14-3-218
పుత్ర[illegible]	పుత్రకామేష్టి	ని. ఉ. రా.	1-67
లతాంతశరుడు	[illegible]	దశకుమార	3-126
ఆమరసరిద్వారి	గగనగంగ	మార్కండేయ	1-37
లులాయదైత్యుడు	మహిషాసుర	,,	6-88
సైరిభదానవుడు	,,	,,	6-121
లోచనత్రితయుడు	త్రినేత్రుడు	పండితారాధ్య	పుట 121

హయమేధము	అశ్వమేధ	రంగనాథ రామాయణ	పుట 10
,,	,,	,,	పుట 15
భారతీనేత	వాగ్జాని	,,	పుట 41
విషకంధర	నీలకంఠ	,,	పుట 42
[illegible]	రాజచంద్ర	,,	పుట 48
[illegible]	అగ్నిజ్వాల	,,	పుట 50
అత్రిజబింబాస్య	చంద్రముఖి	,,	పుట 75
[illegible]	సూర్యవంశ	,,	పుట 188
[illegible]	[illegible]	,,	పుట 147
ఘటసూతి	,,	,,	,,
జగతీతనూజ	ధరణిజ	,,	పుట 170
దినపజుడు	సూర్యసూతి	,,	పుట 202
చరజనులు	గూఢచారులు	,,	పుట 278
ఆశాకరులు	దిగ్గజములు	,,	పుట 298
తరుచరము	శాఖామృగ/నగచర	రంగనాథ	పుట 880
,,	,,	,,	870
,,	,,	,,	886
,,	,,	,,	887
,,	,,	,,	888
తరుచరము	శాఖామృగ/నగచర	రంగనాథ	892
,,	,,	,,	894
,,	,,	,,	415
దిగిభము	దిగ్గజము	,,	పుట 894
,,	,,	,,	,, 400
అగచరము	శాఖామృగ	,,	,, 894
,,	,,	,,	,, 895
,,	,,	,,	,, 897
అగచరాధిప	,,	,,	,, 895
సగచర	,,	,,	,, 890

తరుచర	,,	,,	,,	396
,,	,,	,,	,,	401
ఆశాకరీంద్రము	దిగ్గజము	,,	,,	405
,,	,,	,,	,,	427
నక్తంచరాధీశుడు	నక్తంచర = రాక్షస	రంగనాథ	,,	430
వానరకులవజ్రపాణి	వజ్రపాణి = ఇంద్ర = రాజు	,,	,,	431
,, ,, ,,	పద్మజుడు	,,	,,	510
హయమేధము	అశ్వమేధ	భాస్కర-బాల	,,	50
,,	,,	,,	,,	109
నిశాటులు	రాత్రించరులు	,,	,,	184
అంఘ్రిపము	పాదపము	,,	అయోధ్య	250
,,	,,	,,		440
పర్ణగృహము	పర్ణశాల	,,	అరణ్య	1-79
నిశాచరణి	నక్తంచరి	,,		1-169
,,	,,	,,		1-194
శైలచరనాథుడు	శైలచర = నగచర	,,	కిష్కింధ	179
సీతేశుడు	జానకీజాని	,,		329
దినకృత్పుత్రుడు	సూర్యసూతి	,,		418
ధరిత్రీజచరులు	ధరిత్రీజ = నగ	భాస్కర-కిష్కింధ		646
వృక్షచరు	నగచరులు	,,	,,	666
,,	,,	,,	,,	756
తరణిజుడు	సూర్యసూతి	,,	,,	695
తరుచరులు	శాఖామృగములు	,,	సుందర	7
,, ,,	వనచరము	,,	,,	175
దిగిభము	దిగ్గజము	,,	యుద్ధ	21
దోషాచరవంశము	దోషాచర = రాత్రించర	,,	,,	161
,, ,,	అశ్వమేధము	,,	,,	2430
గిరిచర	నగచర	,,	,,	2456
అబ్జజాండగోళము	బ్రహ్మాండము	,,	,,	2542
సామోదృవవక్త్రుడు	గజాననుడు	,, ,,	,,	2-2

కలశజుడు	[illegible]	,,	3-5
అజ్ఞప్రకరాండము	బ్రహ్మాండము	,,	7-91
ఘటయోని	[illegible]	,,	7-114
నయనకర్ణకుండలుడు	నయనకర్ణ—చక్షుశ్శ్రవ	,,	8-4
సుధాధామార్ధచూడామణి	చంద్రశేఖర	,,	8-5
దశశతకరుడు	సహస్రపాదుడు/కిరణుడు	,,	8-86
[illegible]		,,	10-2
తౌరంగికవీరులు	అశ్వికులు	,,	11-144
ద్వా[illegible]	త్రినేత్ర	,,	12-214
ద్వాదశార్ధవదనుడు	షడానన	,,	,,
దశశతకరములు	సహస్రకరములు	,,	,,
అబ్జాతగర్భుడు	పద్మగర్భుడు	శృంగారశాకుంతల	1-7
మీనపతాకమూర్తి	మీనకేతన	,,	1-81
కరటిగమన	గజగమన	,,	1-90
అంబుచరధ్వజుడు	మీనకేతనుడు	శృంగార [illegible]	2-148
పవనాశి	వాతాశన	,,	2-184
నక్షత్రేశవంశము	చంద్రవంశ	,,	3-8
కుధరకన్యానాథ కోటీరరత్నంబు	శంకరాభరణ చంద్ర	,,	3-92
[illegible]	చంద్రవంశ	,,	3-128
వ్యాళతుర్రపంబు	నాగాస్త్ర	,,	3-142
జలశరంబు	వారుణాస్త్ర	,,	,,
అమృతకరవంశ	చంద్రవంశ	,,	3-248
ఖధునీప్రాకామ్యము	గగనగంగ	విక్రమార్క చరిత్ర	6-57
అశ్వకంధరుడు	హయగ్రీవుడు	భోజరాజీయ	1-181
సుధాంశకళా కమనీయమౌళి	చంద్రశేఖర	,,	1-174
దేవాగరం[illegible]	దేవాలయ	,,	2-174
రథాయిత [illegible]మేశుడు	గరుడగమన	,,	2-222

నరపక్షితిజాని	నరసరాజు	వరాహ (నంది)	1-3
నరమృగాకృతి	నరసింహ	,,	1-52
హయమేధ	అశ్వమేధ	,,	1-53
,,	,,	,,	1-129
ఏకోష్ణవారణముగ	ఏకాతపత్రముగ	,,	1-87
యజ్ఞముక్తహరి	యజ్ఞాశ్వము	,,	1-129
గభస్తిమచ్ఛిల	సూర్యకాంతశిల	,,	2-58
నిటలస్తనంధయ నీహారకరుడు	చంద్రశేఖర	,,	2-112
కకుబంతరధాత్రి	దిగంతధాత్రి	,,	2-150
తటినీనాథుడు	వాహినీపతి	,,	3-82
రాజాస్యలు	చంద్రాననలు	,,	3-95
మత్తగజేంద్ర సమానయాన	గజగమన	,,	3-102
సుధాంధోవాహిని	ఆకాశగంగ	,,	3-133
అహల్యాకాముక గురువు	అహల్యాకాముక=ఇంద్ర	,,	7-18
భూతగణరక్షాధారణాపాత్రి	భూతధాత్రి	వరాహ(నంది)	8-7
వసుధా సుధాంధసులు	భూదేవులు	,,	8-31
నృగురసాధరణీశ్వరుడు	నృగునృపతి	,,	8-68
జలరాశిప్రాశన	అగస్త్య	,,	9-94
శీతకర కిరీటుడు	చంద్రశేఖర	,,	10-45
తోయజభవాండము	బ్రహ్మాండము	,,	11-105
[illegible]	మహిషాసుర	ప్రబోధ	4-25
నీరజమిత్రకులము	సూర్యవంశ	హరిశ్చంద్ర(గౌరన)	పుట176
హయమేధ	అశ్వమేధ	జైమిని	1-61
తురగమేధ	,,	,,	1-61
,,	,,	,,	1-103
గరుడాంకుడు	గరుడకేతనుడు	,,	1-110
హస్తిపుర	హస్తినాపుర	,,	5-94

హస్తినాపతి	,,	,,	3-81
యజ్ఞార్వంబు	యజ్ఞాశ్వంబు,ర్వ-ప్రాస	,,	3-122
[illegible]	,,	,,	4-83
మఖవాజి	,,	,,	4-107
నక్తంచరేశ్వరుడు	రాత్రించర	,,	5-191
ఏకాతపహరణము	ఏకాతపత్ర	,,	6-10
సత్రీయాశ్వము	యజ్ఞాశ్వ	ప్రబోధ	6-146
పర్వతాధీశకన్యకా	పార్వతి	నాసికేతు	1-69
వారిజాసనాండము/గోళము	బ్రహ్మాండము	,,	2-177
తీవ్రరుక్	సూర్య	వాసిష్ఠ	1-28
చండరుక్	,,	,,	1-66
లతానివేశము	లతాగృహ	,,	3-22
కనకాక్ష	హిరణ్యాక్ష	,,	5-20
కనకకశిపు	హిరణ్యకశిపు	,,	5-303
పద్మగేహాకళత్ర	పద్మగేహ=లక్ష్మి	,,	5-304
గరళాశన	శివ	వరాహ(హరిభట్టు)	1-70
అంబరకేశ	వ్యోమకేశ	,,	1-74
కనకాక్ష	హిరణ్యాక్ష	,,	2-20
ఆశాభద్రేభము	దిగ్గజము	,,	2-56
దిశాసామజము	,,	,,	2-76
నీరేరుహగర్భాండము	బ్రహ్మాండ	,,	2-75
శీతరుగ్జూటుడు	చంద్రశేఖర	,,	2-133
కారాగృహ	కారాగార	,,	3-145
కనకకశిపు	హిరణ్యకశిపు	,,	3-209
,,	,,	,,	3-285
హిమధామకిరీటుడు	హిమధామ=చంద్ర	,,	5-194
అర్ణోరాశికన్యా	లక్ష్మి	కాళహస్తి పీఠిక	7
కాసరాసుర	మహిషాసుర	,,	1-4
ఫణిగ్రామణిశయ్యుడు	విష్ణు	,,	1-58

కలధౌతశిఖ...	శివ	,,	1-60
ఉమాజాని	,,	,,	1-70
శివాజాని	,,	,,	1-97
పద్మప్రసూత	బ్రహ్మ	,,	1-88
శంబరసూదనాహిత	మన్మధవిరోధి=శివ	,,	1-90
హిమధామ	చంద్ర	,,	1-120
చంద్రమౌలంకార	శివ	,,	1-121
దిశాబృందారకాధీశ్వరులు	దిక్పతులు	,,	1-125
మాంసాహారవీరులు	రాక్షసులు	,,	2-53
మానవాశనులు	,,	,,	2-56
శాతాంధకారామిత్రాస్త్రము	ఆగ్నేయాస్త్ర	,,	2-60
ధాత్రీచక్రేశుడు	ధాత్రీశ	,,	2-90
చక్షుశ్శ్రోత్రము	చక్షుశ్శ్రవము	,,	2-117
జ్ఞానప్ర... ...ని	శివ	కాళహస్తిమా	3-28
మిహి...ధరము	హిమాలయ	,,	3-139
పన్నగాహారహయుడు	విష్ణువు	,,	3-207
ఉమాజాని	శివ	,,	3-218
ధవచక్షుశ్శ్రోత పక్షీశ్వర		,,	3-224
హిమగిరిజాధవుడు	(గిరిజాధవ సరిపోతుంది)	,,	4-51
కాలద్విపేశుండు	కాలహస్తీశుడు	,,	4-68
,,	,,	,,	4-94
వాణీశ	బ్రహ్మ	,,	4-85
ద్విజిహ్వేశ	ఆదిశేషుడు	,,	,,
హిమగభస్తిచూడామణి	శివ	,,	4-108
అంగభవభిత్	,,	,,	4-116
దివిషన్మూర్ధాభిషిక్తుండు	దేవేంద్ర	,,	4-168
కాకోలాశన	శివ	,,	
రాజార్ధకిరీ...ర్ధు...జని...	పార్వతి	పాండురంగమా	1-55
అక్షికౌక్షేయ	శివ	,,	1-156
తారావిటార్ధమౌళి	శివ	,,	1-180

ఘటసంభవ	అగస్త్య	,,	1-201
తారాకమనార్థహారి	శివ	,,	1-209
తరుణతరార్క [illegible]	శివ	,,	2-44
అంభోరుహభ్రూణుదు	కమలయోని	,,	2-159
కలహాశనముని	కలహభోజన	,,	2-199
నృహర్యక్షవిభుండు	నరసింహ	,,	2-233
శ్రీకాముకపరిష దానీకము	విష్ణుకింకరులు	,,	3-108
[illegible]	బ్రహ్మ	,,	4-62
[illegible]	కాశి	పాండురంగ	4-219
నృహర్యక్ష	నృసింహ	,,	6-282
సుధాంధఃకరీంద్రము	ఐరావతము	ఉద్భటారాధ్య	1-17
ఇభరక్షోహరుడు	శివ	,,	1-20
చంద్రధర[illegible]	శివాలము	,,	2-165
నేత్రకర్ణేశతల్పాభగా	శివ	,,	3-28
[illegible]	రాజు	,,	3-37
సాగరసప్తకీకృతరసాసరసీరుహలోచన		,, (భూమి)	3-88
దివిషన్నదీమకుటుడు	శివ	,,	3-95
కాకోదరరాజహారుడు	,,	,,	3-96
సాగరకాంచీకాంతుడు	రాజు	,,	3-133
కాకోదరకులనాయకుడు	ఆదిశేషు	రాజశేఖరచరిత్ర	1-30
కేకియాన	హంసగమన	,,	3-105
[illegible]	వ్యోమకేశ	నిరంకుశ	1-27
ప్రాలేయా[illegible]	[illegible]	,,	3-18
గగనకేశుడు	వ్యోమకేశ	,,	3-26
రజనీచరకిరీటుడు	శివ	,,	3-52
సప్తసైంధవుడు	సూర్య	[illegible]	1-13
పుత్రకామసవనక్రియ	పుత్రకామేష్టి	,,	3-13
దశస్యందనుడు	దశరథ	,,	3-75
సుధాంధోవధూ	దివ్యస్త్రీ	,,	3-117
,,	,,	,,	4-95

[illegible]ంధోవిధుమూర్తి	దశరథ	,,	8-128
[illegible]	రాక్షస=నిశాట	,,	4-80
జలరుద్ధారి	ఆబ్జనాభ	ఉత్తరరామాయణ	8-120
బలిప్రతిదశారి	బలిదానవుడు	,,	4-16
గంభీరవేదిగమన	వేది=సామజ	పారిజాతాపహరణ	2-99
నభశ్చరనది	ఆకాశగంగ	[illegible]	4-87
పశ్యతాల			
జూటాగ్రమోహనరత్నంబు	చంద్ర	,,	4-47
రణాశనయోని	కలహభోజన	,,	5-29
భుజంగస్మయహరవాహము	గరుడవాహన-స్మ-ప్రాస	,,	5-48
నిజతను ప్రభావాపహసిత			
శారద నీరదుడు	నారద	,,	5-58
కకుబంత	దిగంత	మనుచరిత్ర	1-80
,,	,,	ఆముక్తమాల్యద	1-80
[illegible]	బ్రాహ్మణవంశ	మనుచరిత్ర	1-70
శఫరాత్యాయతలోచన	మీననేత్ర	,,	5-28
వసుధా[illegible]	రాజేంద్ర	,,	5-56
తేఖస్వామిచౌదంతి	ఐరావత	,,	5-59
కల్లోలినీవిటుడు	సముద్ర	,,	4-10
అంబుచరాంకుడు	మన్మథుడు	,,	4-89
ఘనీభవన్మహాజలమయ			
శంకరశ్వశురగృహ	హిమవంతుడు	ఆముక్త	5-97
ద్విజనిశాచరుడు	బ్రహ్మరాక్షసుడు	,,	6-28
భూబృద్రిర్ముఖుండు	బ్రాహ్మణుడు	,,	6-59
[illegible]ద్ర్రుడు	,,	,,	7-82
శేషశయనశయుడు	విష్ణు	కవికర్ణరసాయన	1-40
హయమేధము	అశ్వమేధము	,,	1-64
ఏకధవళఛత్రము	ఏకాతపత్రము	,,	2-58
[illegible]		,,	2-56
మఘవత్కరి	ఐరావత	,,	2-74

స్థి... యుడు	రాజు	,,	2-87
పంకేజగర్భాండము	బ్రహ్మాండ	,,	2-154
ఏకరాజకము		,,	5-9
అంబరరత్నవంశము	సూర్యవంశ	మొల్లరామాయణ	1-57
శేషకటకుడు	శివుడు	,,	1-75
[illegible]	,,	కువలయాశ్వ	1-8
అర్ధపద్మారిమౌళి	శివ	,,	3-72
[illegible]	రాజు	,,	4-101
ఇలాబలారి	రాజు	,,	4-124
ధనరాట్సుతుడు	నలకూబర	,,	5-32
వారిమేఖలా[illegible]	రాజు	రాజగోపాలవిలాస	1-88
చతురా[illegible]	[illegible]	,,	1-44
హయమేధము	అశ్వమేధ	చిత్రభారత	1-12
శుభ్రాంశుజ్వలమౌళి	శివ	,,	4-101
కాలకూటారి	,,	,,	5-48
నీరజాతోద్భవాండ	బ్రహ్మాండ	,,	6-109
కులవసుధాధరము	కులపర్వత	,,	7-8
కనకాక్ష	హిరణ్యాక్ష	,,	7-155
కుంభినసరా[illegible]	శివ	,,	8-56
సరోజాతవైరికులము	చంద్రవంశ	,,	8-89
పదాయుధము	చరణాయుధ	వైజయంతీవిలాస	1-71
అంబరకేశ	వ్యోమకేశ	సారంగధర	1-122
రసామండలాధిప కుమారుడు	రసా[illegible]డల భూమండల	,,	3-106
ఉడుప్రపథశేఖర		,,	3-111
గగనభారతి	ఆకాశవాణి	,,	3-122
కైరవేషువేష	కైరవేషు=మన్మధ	రాధికాసాంత్వన	1-59
ఇంద్రోపల	ఇంద్రనీలమణి	,,	1-69
మారుతాశనజగము	నాగలోక	,,	1-87
వసుధాగీర్వాణుడు	భూసురుడు	,,	2-62

[illegible]		,,	3-159
సరోజరిపూపల			
[illegible] సరో[illegible]	చంద్రకాంతశిల	,,	4-47
దేవభద్రేభయాన	గజగమన	పరమయోగి	పుట 60
విధుఖండమౌళి	చంద్రశేఖర	,,	పుట 76
సహస్రారాంకపాణి	చక్రి	,,	పుట 194
హరిచిత్తుడు	విష్ణుచిత్తుడు	,,	పుట 332
మానవకరివైరి	నరసింహ	,,	పుట 510
కనకచేలాంకుడు	పీతాంబర	పరమయోగి	పుట 526
[illegible]వతులు ఘటభ	[illegible]	ఉత్తరరామాయణ	1-39
[illegible]	వాగ్గాని	,,	2-187
జలరుద్దారి	అబ్జనాభ	,,	3-261
క్షోణీసురాధీశ్వరుడు	క్షో[illegible]	,,	3-296
కనకాక్షుండు	హిరణ్యాక్ష	,,	3-397
యుద్ధధరాతలంబు	యుద్ధభూమి	,,	3-332
బలిత్రిదశారి	బలిదైత్య	,,	4-16
గీర్వామాధవుండు	బ్రహ్మ	,,	4-82
ఖరమానవభోజివరుండు	మానవభోజి=రాక్షస	,,	4-107
[illegible]	(సీత...)	,,	6-29
అహిమకర[illegible]	రామ	,,	6-39
అచలాత్మజ	సీత	,,	6-177
ధరాజ	,,	,,	6-216
క్ష్మాదేవిజామాత	రామ	,,	6-263
చ[illegible]మండనుడు	,,	,,	6-352
భూవజ్రాయుధుడు	రాజు	,,	6-401
హరిమేధము	అశ్వమేధ	,,	7-86
రసాసతి	భూమి	,,	7-104
గగ[illegible]	రామ	,,	7-312
వ[illegible]	అశ్వ	,,	7-359
,,	,,	,,	3-370

,,	,,	,,	7-499
హయమేధము	అశ్వ...	ఉత్తరరామాయణ	8-3
తురగమేధము	,,	,,	7-376
జగతీపతి	,, భూమి	,,	8-50
క్షితిసుత	సీత	,,	8-78
పతంగకులపుంగవ	రామ	,,	8-81
వాసరరాజవంశమణి	,,	,,	8-211
వాసరరాట్సుతుడు	యముడు	,,	,,
వనాటులు	కోతులు	,,	8-263
ఇభయాన	విజయరాఘవ	చంద్రికావిహార	పుట 56
భద్రగజయాన	,,	,,	,, 92
నీరదాస్త్రధర	మన్మథ	,,	-118
నగరాట్కోదండదు	శివ	సర్వేశ్వరశతక	85
హేమనేత్రుడు	హిరణ్యాక్ష	దాశరథిశతకము	71
తపనీయకశిపుడు	హిరణ్యకశిపుడు	నారసింహశతక	81
కనకకశిపు	హిరణ్యకశిపు	,,	82
హిమకరకిరీటుడు	శివ	,,	77
మావరుండు	లక్ష్మీపతి	రేపాల రాజలింగశతక	76
మాపతి	,,	,,	89
తుషారవచ్ఛిలోచ్చయము-హిమవాన్		మహిషాసురమర్దనశతక	43
నీరజరాజధ్వజుడు	గరుడధ్వజ	ఉద్దండరామశతకము	4
పులోమజరశ్మిప్రభ	ఇంద్రనీలప్రభ	,,	7
వ్యో	వ్యోమకేశుడు	,,	8
శక్రాశ్మద్యుతి	ఇంద్రనీల	గొట్టుముక్కలరాజగోపాలశతక	3
పై క్షకు	హిరణ్యాక్ష	ముకుందశతక	31
దశశతవదనుడు	ఆదిశేషుడు	,,	35
హంసతురగుడు	బ్రహ్మ	,,	72
నాగేంద్రచర్మచేలుడు	శివ	శివశతకము	19
ధనాంగన	వేశ్య		2-93

చిత్రకాంత	,,	,,	4-48
ధనస్త్రీ	,,	,,	5-8
ధననారీమణి	,,	,,	5-20
కరియానయాన	గజగమన	,,	5-99
రొసుందరి	వేశ్య	,,	6-69
ధనాంగన	,,		
రొవనిత	,,	పాణిగృహీత	2-27
కమలసూతి	బ్రహ్మ	,,	2-74
వెలమానిని	వేశ్య	,,	4-7
కనకకశిపు	హిరణ్యకశిపు	గిరతం.ద్వి భా.	298
రసాస్థలము	భూమి	,, విగ్రహారాధన	19
దేవానంప్రియులు	మూర్ఖులు	దేవీభాగవత పూర్వార్థ	1-19
ఆశానాగమ్ములు	దిగ్గజము	,,	1-77
విజితమారదార	మారదారరతి	,,	1-218
ధనకామిని	వేశ్య	,,	1-241
గంగాధుని	గంగా-న-ప్రాస	,,	2-92
దైవధుని	,,	,,	2-158
దంతిగామిని	గజ-	,,	2-159
దంతిపురము	హస్తి-	,,	2-242
అహియాగము	సర్ప-	,,	2-300
సంసారనాకము		సుశీల	2-285
రసాధర	పర్వత	,,	3-148
భూదారుడు	రాజు	,,	3-181
దేవానాంప్రియులు		,,	3-202
గీర్వధూటి		,,	4-39
ఇలాధరము	భూధరము	సుశీల	5-45
క్ష్మాక్షితి	భూపతి	,,	5-281
	మయూరవాహన	బుద్ధచరిత్ర	1-5
గోతురంగుడు	వృషభవాహన	,,	3-30

కంజాప్తవంశము	సూర్యవంశ	,,		3-269
మాద్యత్కరియానయాన		,,		3-339
విషమాంబకదర్శనుడు		,,		3-449
ధనాంగన		,,		3-525
సు [illegible] రము	సూతికాగృహ	,,		4-15
అజాండము	బ్రహ్మాండ	,,		4-158
కనకాత్ముడు		దేవీభాగవత	పూర్వార్థ	4-368
,,		,,	,,	5-66
స్వర్వ్యాసంబు		,,	,,	5-52
ఫణిభుక్	గరుడుడు	,,	,,	5-116
అబ్ధిజాకాంతుడు	విష్ణు	,,	,,	5-126
భటస్వర్గము	వీరస్వర్గ భ-ప్రాస	,,	,,	5-747
సామజయాన		,,	,,	6-626
అశ్రోత్రములు	కాకోదరములు మేలు	,,	,,	6-748
జలముక్కచ	నీలాలక	,,	,,	7-88
గర్భకేశాన్వితుడు		,,	,,	7-374
దిక్తటేశానులు	దిక్పాలకులు	,,	,,	8-119
కాశ్యపీకాంతులు	భూమి	నానారాజసందర్శన	పూర్వార్థ	210
రంభాజారుడు	నలకూబర	,,	ఉత్తరార్థ	347
ధనాంగన	వేశ్య	,,	,,	451
క్ష్మాశ్రీ హృదయేశుడు	రాజు	,,	,,	767
మాసమాసము	మాసేమాసే	,,	,,	792
రసాపతి	భూమి	,,	,,	798
నాకాబల	దివ్యవనిత	శతావధానసారము		పుట 2
విత్రకాంత		,,		-6
ద్యోసుమప్రాయము	గగనారవింద	,,		పుట 69
ద్యోస్థలీశేశుడు	వ్యోమకేశ	,,		-76
ఖపదవి	స్వర్గ	,,		-100
రసాలాగ	రసాల	,,		-102

యతీనుడు	యతిశ్రేష్ఠుడు	,,		4_19
దిలీపకాశ్యపీభర్త	దిలీపుడు	కల్పవృక్షో-పీఠిక		21
నవబాలచంద్ర వతూ్చుడుడు	శివ	,,	,,	90
- నే- హితగంశము	సూర్య	,,	బాల	5
సరః ప్రభవాపునివంశము	,,	,,	,,	6
మనుజమహేంద్రుడు	మనుజరాజు	,,	,,	16
ఇలేశుడు	రాజు	,,	,,	20
సరయూరుశము	సరయూనది	,,	,,	21
హయమేధము	అశ్వమేధ	,,	,,	29
తురగమేధము	,,	,,	,,	62
,,	,,	,,	,,	99
... ధ్యంతరంబు	యజ్ఞవాటము	,,	,,	54
...ని	ఋష్యశృంగ	,,	,,	54
క్ష్మాయోషాహృదయనాథుడు	రాజు	,,	,,	71
ప్రాచీనామరులు	రాక్షసులు	,,	,,	81
హేమాక్షుడు	హిరణ్యాక్షుడు	,,	,,	99
పుష్పం... లక	అలిసీలాలక	,,	,,	280
హరిమణి	ఇంద్రనీలమణి	,,	,,	295
...పతి	రామ	,,	,,	336
ధ... ...ర్య మమూర్తి	రామ	,,	,,	499
ఘటోద్భవుడు	కుంభసంభవుడు	ఆరణ్య,	దశవర్ష	281
బహిస్సౌందర్య దమ్నరసికత	రామాయణ కల్పవృక్షం	,,	మరీచ	312
తురాషాడశ్మకచ			శబరి	199
చక్షురక్షి భావచారితార్థ్యము			కిష్కింధ ... పుర	109
హిమగ్రావరాజు	హిమవాన్	,,	,,	244
రక్షోలులాయభర్త	మహిషాసుర	,,	,,	272
...	త్రైక (స్త్రీ)	,,	గజపుష్పి	201
...	సీత	సుందర-పూర్వరాత్ర		349

హిమానీ[సంసద[దీశ్వర			
శ్రీకన్యాహృదయేశ్వరుడు-శివ		,, దివాఖండ	283
కాకోలకంఠుడు	,,	,, ,,	,,
[తియామాచరసార్వభౌముడు-రావణ		యుద్ధ-సంశయ	96
అ[సపోలోకేశుడు	,,	,, ఇం[దజిత్ఖండ	217
శార్ఙకార్ముకుడు	శార్ఙపాణి	,,	377
నాళీకగర్భాండము	[బహ్మాండ	నిస్సంశయ ,,	,,
కుంభసూతి	[illegible]	,,	336

తెలుగులో [పసిద్ధ పదబంధాలను సంస్కృతీకరించిన [పయోగాలు గూడ తెలుగు కావ్యభాషలో కొన్ని కనబడుతాయి.

'ఆఱువేల నియోగులు' అనే తెలుగు పదబంధానికి సంస్కృతీకరణమే షట్సహ[సకుల అనే [పయోగం. ఈ [పయోగం పిల్లలమర్రి పినవీరభ[దుని శృంగార శాకుంతలం (1-28)లో గలదు. భాస్కర రామాయణం అయోధ్య కాండలోని 360 పద్యంలో గల 'అ[గసవి[త్రి' అనే సమాసం. 'పెద్దమ్మ' అనే తెలుగు పదబంధానికి సంస్కృతీకరణము. 'పుట్టిల్లు' అనేది తెలుగు పదబంధం. దీన్ని సంస్కృతీకరించినందున ఏర్పడింది 'జనన గేహము' అనే సమాసం. ఈ సమాసాన్ని పరమయోగి విలాసం (పుట. 146) లో తత్కర్త [పయోగించాడు. తెలుగు పదబంధాలను సంస్కృతీకరించి [పయోగించటంలో పోతనకు కూడ అభిరుచిగలదని తత్[పయోగాలవల్ల తెలుస్తుంది. భాగవతం (1-375) లో గల 'భసితక్షిప్తాజ్య' మనేది బూడిదలో పోసిన పన్నీరును పోలి ఉంది. కేకి పింఛాక్షలు (భాగవతం 2-60) అనేదానికి 'నెమలికన్ను' అనే తెలుగు పదబంధం మూలరూపం. ఈ సందర్భంలో కన్ను అక్షివాచకం గాదు. అయినా దీన్ని యథ [illegible] , పోతన [illegible]డు. భీమఖండం (3-220) లో 'వాతాంధసి' అనే సమాసం 'గాలిమేతరి' అనే తెలుగు సమాసానికి సంస్కృతీకరణమని గుర్తించవగును. దేవీభాగవతం పూర్వార్ధంలో (7-371) గల గర్భ[illegible] , అనేది పుట్టువెం[టుకలు అనే తెలుగు పదబంధానికి సంస్కృతీకరణము 'వన మహీసాం[ద చం[దికావలి' వి[కమార్క (2-250) అనే సమాసానికి 'అడవి గాసిన వెన్నెల' అనే తెలుగు పదబంధం మూలం 'నేలబీకకాయసు' సంస్కృతీకరణమే [పభావతీ పద్యుమ్నంలో (4-161) గల 'ఘృతకోశాతకి' అనేది సత్య

హేత్వోః క్రియాయాః 19-2-120 అనే అష్టాధ్యాయిసూత్ర శత్రంతానికి లక్ష ణార్థాన్ని ప్రతిపాదించి ఉండటం గమనింపదగును. ఇక్కడ మరో ప్రశ్న. 'ఉద్యత్' అనే శత్రంతం, 'ఉద్యతి' అనే లట్ ప్రథమ పురుషైక వచనం నుంచి వస్తుంది. అంటే ఉద్యత్ అనే దానివల్ల 'ఉద్యతి' అనే క్రియాపదాన్ని మనం ఊహించగలం భవత్> భవతి, గచ్ఛత్> గచ్ఛతి మొదలైన వాటి సామ్యంవల్ల మనం ఇలా ఊహించగలం. కాని 'ఉద్యతి' అనే క్రియాపదం దొరకదు. ఇందులో 'ఉద్' ఉపసర్గ పోగా మిగిలిన 'యత్' అనేది క్రియాపదం గావాలి. కాని అలాంటి క్రియాపదాన్ని నిష్పన్నం గావించే ధాతువు ధాతుపాఠంలో మృగ్యం. దీన్నినన్న ప్రయోగవిశేషంగా గుర్తింపదగు ననుకుందాం.

అధికతర తమోమహత్వ సంభృత విశ్వచరులు 1-8-67 అనే సమాసంలో, 'తమస్' అనే పదానికి ముందు 'తర' అనేవీ తరువాత 'మహత్వ' అనేదీ ఉన్నాయి. '[illegible]' 6-3-55 అనే సూత్రప్రకారం 'తర' అనేది ఆధిక్యార్థకం. 'తమస్' అనేది తరువాత ఉన్న మహత్వ అనేదిగూడ ఆధిక్యాన్నే ద్యోతకం చేస్తుంది. అలా అయితే తుల్యార్థకాలు రెండు ప్రయుక్తాలయినవి. మరి రెండు ఎందుకు ప్రయోగించారంటే మిక్కిలి అధికం అని చెప్పను. లేదా ఛందోనిర్బంధాదులవల్ల ఇలా ప్రయోగించారేమో.

సాంగ[illegible] సకల వేదంబులు 1-4-169 అనే ఈ ప్రయోగంలో సాంగ[illegible] సకల వేదంబులన్నంత మాత్రాన సరిపోతుంది. అలా కాకుండా అగు అనేదానికి పరంగా ఉండు చేరగా నడుమ చు చేరటం ఇత్యాదులతో ఇక్కడ పని [illegible]

సర్వభూత వర్గంబెల్ల 1-6-95. ఇందులో ప్రధానమైనది భూత వర్గంబు. దీనికి ముందు సర్వ అనే సంస్కృత పదం ప్రయుక్తం. అంత్యంలో 'ఎల్ల' అనే తెలుగు పదం ప్రయుక్తమయినది. సర్వ, ఎల్ల అనే ఈ రెండూ తుల్యార్థకాలు [illegible] ఇందన్యతరం ప్రకృతార్థ ప్రతిపాదకం అవుతుంది. ఆయినా ఇలాంటి ప్రయోగాన్ని గావించినవాడు వాగనుశాసనుడగు నన్నయ

ఆరాళకుంతల విభాసిని 1-7-20 ఇందు విభాసిని తొలగించి ఆరాళ కుంతల అన్నంతనే ఉద్దిష్టార్థం వస్తుంది. ఈ సమాసం స్త్రీవాచకం విభాసిని స్త్రీ వాచకమే. అది లేకున్న 'ఆరాళకుంతల' అనేది గూడ స్త్రీ వాచకమే.

అసుహృద్దర్శోన్నతులు 2-2-41 'హృదయ' అనేదానికి లేఖాదులు పరంగా ఉంటేహృద్ అవుతుందని "హృదయస్య హృల్లే [illegible] లాసేషు 6-3-50" అనే సూత్రం చెబుతుంది. "సుహృద్దుర హృదౌమిత్రామిత్రయోః 5-4-150" అనే సూత్రం విధించి ఉంది. దుర్హృద్ అనే అర్థంలో అసుహృద్ అని నన్నయ ఇక్కడ ప్రయోగించాడు. ఈ రెండు చతుర్మాత్రకాలే గాని దుర్హృద్‌లో రెండు గురువులున్నాయి. అసుహృద్‌లో ఒక్క గురువు రెండు [illegible]యి. అసుహృద నఞ్ తత్పురుష వ్యతిరేకార్థం చేరి నందున నిష్పన్నమయ్యే అసుహృద్, దుర్హృద్ అనేదానికన్న భిన్నమయిన అర్థాన్నిస్తుందని [illegible]

అపాకృతరాజ్యుర 2-2-304. ఈ సమాసంలో 'అప' అనేది ఉపసర్గ. దీనికి క్త్ర [illegible] కృతపరంగా ఉంది. ఉపసర్గస్య [illegible] 6-3-122 సూత్రం ఘఞంతంల పరంగా ఉన్నపుడే దీర్ఘం వస్తుందని చెప్పుతుంది. అపామార్గ అనేది ఉదాహరణం, ఇందులో మార్గ అనేది మృజ్ [illegible] ఘఞంతం అందువల్ల పై సూత్రం వల్ల దీర్ఘం వస్తుంది. కాని 'అపాకృత' అనేటప్పుడు పరంగా ఉంది. [illegible]డు. 'కృత' అనేది క్త ప్రత్యయాంతం. ఇది పరంగా ఉన్నప్పటికీ పూర్వమందున్న 'అప' అనే ఉపసర్గ అంతంలో గల అచ్చుకు దీర్ఘం వచ్చి 'అపాకృత' అని గావటం విశేషం. ఇది తెలుగు కవులు గావించిన ప్రత్యేక సంస్కృత ప్రయోగంగా గుర్తించాలి

[illegible]జన దాహవ్యాకు [illegible] 2-2-304. పాండవులు కపట ద్యూతంలో అపాకృతరాజ్యులై [illegible]వన గమనం గావించే సందర్భంలో వారి చూపుల్లో ప్రతిఫలించే కోపాన్ని వర్ణించే సందర్భంలోంది ప్రయోగం. [illegible]న దాహ వ్యాకులుడు. అంటే జనదాహేన + వ్యాకులః అనిగాదు. ఎందుకంటే అక్కడ జనదాహం అసలు గలుగనే లేదు. జనదాహః భవేత్ అథవాభవిష్యతీతి వ్యాకులః, జనదాహవ్యాకులః అని మనం గ్రహించాలి. సందర్భంతో నిమిత్తం లేకుండ సమాసానికి విగ్రహాన్ని చెప్పలేమనీ, అలా చెప్పితే అది అన్ని సందర్భాల్లో సరిపోదనీ మనం దీనివల్ల గ్రహించనగును

[illegible] 3-2-230 వేద ప్రతిపాదిత మార్గంలో పెక్కు యజ్ఞముల నాచరించినారని ఈ సమాసానికి కవి ఉద్దేశించిన అభిప్రాయం. పై పదము లా యర్థాన్ని సరిగ చెప్పలేకపో[illegible]. విధి

శ[త్రు]రాజుల కాంతలు కడు దుఃఖముతో ఉన్నపుడు వారి బిడ్డలు వన్యఫలాలను కోరారు. ఆవంతలో వారు ఆ బిడ్డలపై మమతను మరచి ఈ విధంగా పలికారు. 'అ[త]ఫలానియాచమానాన శిశూనుద్దిశ్యాతి పరుషో క్తిః' అని అందే వివరణం ఉంది. అక్కడి అర్థకారిన్యాన్ని తిక్కన అక్షరాలకు సమన్వయం గావించాడు. పదాల్లో అక్ష... ఆ యక్షరాల నతి[క్రూ]రంగా ఉచ్చరించారని తెలుసు కొనాలి. ఉచ్చారణలోని ఈ [ప్ర]త్యేకత ...పూర్వకంగా వ్యక్తీకరించాల్సిందేగాని వేరు విధంగా దీన్ని మనం చెప్పలేం. అభినయం వినావ్యక్తంగాని భావాలు తిక్కన కవితలో ఉన్నందుననే ఆయన కవితలో నాటకీయత ఉన్నదని విమర్శకులంటారు.

కల్పిత రథారూఢుడు 12-1-28 స్వయవరంగమన సన్నాహంలో [ప్ర]యుక్తమైయిన దీ మాట. సన్నద్ధము సమీచీనముగా కల్పితమైన రథము నధిరోహించి యని ఈ సందర్భంలో మనం చెప్పకోదగును.

సమ్యగనుభూత దండితుడు 12-1-166 ... బాగుగా ననుభవించినవాడని [ప్ర]కృతార్థము. దండితు డంటానికి బదులు దండనముంటే ... ఉస్మానియా యూనివర్సిటీవారి సంశోధిత భారత[ప్ర]తిలో దండు దననేపాఠాంతరం ఉంటం గమనింపదగును. సమ్యగనుభూతం దండనం యేనసః సమ్య గ... దండనా అని కావాలి కాని దండితుడని [ప్ర]యుక్తః సమ్యక్ దండితః, సమ్యగనుభూత అని రెండు వేర్వేరు వాక్యాంశా లీ విధంగా సమసించినాయేమో నాకు తగిన దండన విధించాడు. నేనాదండనాన్ని స[క్ర]మంగా స్వీకరించానని పై ... కు వివరణం చెప్పకోవాలి.

నాకిచయంబు 14-9-39 అకమంటే దుఃఖం అనిన్నీ అట్టిది లేనందున న+అక=నాక అని అయ్యిందనీ అంటారు. దీనిపై ఇన్ [ప్ర]త్యయం మత్వర్థంలో చేరి నందున నాకిన్ అని అవుతుంది. దీనికి పుంలింగంలో నాకీ అని అవుతుంది. దీని తుది దీర్ఘానికి [హ్ర]స్వం రాగా నాకి అనగా స్వర్గవాసి అని అర్థము వస్తుంది. కాని నాకు అనే తెలుగు ధాతువునకు 'సమానా[శ్ర]యంబులం బూర్వ... దివర్థకంబగుననే సూ[త్ర]ంవల్ల 'నాకి' అని అవుతుంది. తత్సామ్యంవల్ల నాకి అనే సమసంస్కృత పదాన్ని అంతగా మన కవులు వాడక చేయలేదు. కాని తిక్కన వాడాడు. అంతకు మునుపు పాల్కురికి సోమన తన పండితారాధ్య చరి[త్ర]లోని ద్వితీయ [ప్ర]కరణంలోగల 77 పుటలో నాకిపుడు అనే సమాసాన్ని శివ పర్యా

సప్రాణశవము. మార్కండేయ పురాణము 8-71 ప్రాణము పోయిన దేహాన్ని శవ మంటారు ప్రాణం గలిగి ఉండగా ఆ దేహాన్ని శవ మనటం పొసగదు అయినా మారన ప్రయోగించా డీ సమాసాన్ని ప్రాణియయ్యు శవత్వము నభినయించే వ్యక్తి దీనివల్ల కవి యుద్దేశించి యుండునని తలంపనగును.

ద్విర ´ ´´ - మార్కండేయ 8-850

ద్వౌవాత్రయోవాద్విత్రా అవుతుందని వైయాకరణ సిద్ధాంత కౌముదిలో 6-4-142 సూత్రం క్రింది ఉదాహరణవల్ల తెలుస్తుంది. అలా రావాల్సిన సమాసాన్ని బాధించి వ్యస్తంగా ఈ కవి ఈ సందర్భంలో ప్రయోగించాదని తలంపనగును.

అభవాలయంబు. పండితారాధ్య చరిత్ర పుట 879 శివాలయ మనటానికి బదులుగా దీన్ని కవి ప్రయోగించాడు. అభవ అంటే మహద్వాచకమయిన శివుణ్ణి ౦ ౠ´ ° అమహద్వాచకత గూడ దీనికి రావచ్చు. అలాంటప్పుడు అభవాలయమంటే పుట్టని/రాని ´´ౘ´ ౕ కాని ఈ యర్థం కుదరదు. అభవరాత్రి అంటే పుట్టని రాని రాత్రి అని అర్థం రావచ్చు. అం౼౼౼ె అభవుని అని మహద్వాచకతను వివక్షించి శ్రీనాథుడు శివరాత్రి మహాత్మ్యములో 5-44 అభవు రాత్రి అని ప్రయోగించాడు.

మృతియుతదేహుడు పండితారాధ్యచరిత్ర పుట 450. ఇందు యుతను తొలగించి మృతదేహుడు లేదా మృతుడు అన్నా సరిపోతుంది. మృతినామము. భావార్థకం. మృత అనేది మృతుడయిన వ్యక్తిని సూచించేనామము ఎవడు మృతి చెందెనో ఆ వ్యక్తి మృతుడు

క్రూర వాక్యములు రంగనాథ పుట 57. క్రౌర్యస్ఫోరకాలయిన వాక్యాలని గ్రహించాలి.

పటుతరవాక్యుడు పుట 147. తరఅతిశయార్థకం.

నఞ్ తత్పురుష సమాసము

కాదు, లేదు అని మనం సామాన్యంగా 'నఞ్' తత్పురుషకు అర్థం చెప్పుకుంటాం. నఞ్ అనేది మీది సుబంతంతో సమసిస్తుంది అని నఞ్ 2-2-6 అనే అష్టాధ్యాయిలోని సూత్రం విధించింది. నఞ్ నకారం లోపించి అచ్చయిన అకారం మాత్రం మిగుల్తుందని 'నలోపోనఞః' అనే సూత్రం విధిస్తుంది కాగా

లేదా నడము లేదా మధ్య భాగము గలిగిన వ్యక్తి అని చెప్పవలసిందేగాని సామాన్యార్థాన్ని చెప్ప జాలము.

పైనిరూపించిన విరోధ అల్పార్థాలేగాక నఞ్‌కి ఇంకా నాలుగర్థాలున్నాయి. అందులో ఒకటి సాదృశ్యార్థము 'అబ్రాహ్మణ' అనేది. ఈ యర్థంలో ప్రయుక్తమైన సమాసం. రూపురేఖలు గుణశీలాదులు బ్రాహ్మణునకు వలె ఉన్న బ్రాహ్మణేతరుణ్ణి బ్రాహ్మణుడనాలి గాని బ్రాహ్మణుడు కానివాడిని అబ్రాహ్మణుడనటం శాస్త్రీయంగాదు. నాలుగో అర్థం అభావము అంటే కానిది. అసందేహ అనేది ఈ యర్థం గల సమాసం. సందేహానికి తావులేని అని దీనికర్థంగా చెప్పాలిగాని సందేహం కాని ఇత్యాదిగ చెప్పటం శాస్త్ర సమ్మతంగాదు.

'తదన్య'అనేది నఞ్ సమాసానికి వివక్షించిన మరో అర్థం అనశ్వ అనేది దీనికుదాహరణం. అశ్వం కన్న వేరైనఖరాదు నీ సమాసానికర్థంగా చెప్పాల్సిందే గాని అశ్వం కాదని మాత్రం చెప్పటం సరిగాదు.

అప్రశస్త అనేది నఞ్‌కిగల ఆరో అర్థం. అపటు [illegible]దాహరణం అప్రశస్తములయిన పటులని దీనికర్థం.

తెలుగు కవులు ప్రయోగించిన నఞ్ తత్పురుష సమాసాల్లో ఈ యర్థవైవిధ్యాన్ని సమన్వయం చేయటం ఈ క్రింద చూడదగును.

అక్షత్రియులు హరివంశ ఉత్తరభాగ 9-88 అనే ఈ ప్రయోగం క్షత్రియులు కాని ఇత్యాది [illegible]గాక అశ్వభిన్న, అనన్య అన్నట్లు క్షత్రియ భిన్నులు లేదా క్షత్రియేతరులు అని తదన్యార్థంలో ప్రయుక్తమని సందర్భంవల్ల గ్రహింపగలం. ద్వాపర [illegible] వర్ణాశ్రమ ధర్మాలంతరించి పోవును. క్షత్రియేతరులు రాజ్యపె[illegible] రు. ఈమార్పు రానున్న కలియుగానికి నాంది వాక్యం [illegible] సందర్భంలోని దీ ప్రయోగం. అందువల్ల ఈ సమాసానికి క్షత్రియభిన్న అనితదన్యార్థం ఎఱ్ఱన వివక్షించాడనటం గమనార్హం.

అసత్యసంవాదిని 4-2-160 అనే ప్రయోగంలో నఞ్ తదన్యత్వాన్ని ప్రతిపాదిస్తుంది. సత్యముకన్న భిన్నమైనది అని యీ సందర్భంలో మనం గ్రహించాలి.

అకృతవివాహుడు			,,
[illegible] కడు	మార్కండేయ		8-159
అరక్తదేహుడు	,,		6-185
అగచరము	రంగనాథ		పుట 894
అగుణుడు	భాస్కర	బాల	406
అనర్చితతదితరుడు	పాండురంగ		4-55
అన్యతోదరి	[illegible]		8-16
అనిద్రుడు	కల్పవృక్ష-కిష్కింధ-అన్వేషణ		,,
అభుక్తినిద్రలు	,,	సుందర-పరాక్ర	272

మొదలగు నఞ్ బహువ్రీహి సమాసా లధికంగా ప్రయుక్తాలయినాయి.

అసహంబు	హరివంశ	7-50
అఫలంపు పెనకువ	,, ఉత్తరభాగము	1-26
అతపసి	,,	5-12

మొదలైన నఞ్ తత్పురుషలు గూడా ప్రయుక్తాలు.

కొట్లాట లేదా యుద్ధాలకు [illegible] బహువ్రీహి సమాసం ఒకటి సంస్కృతంలో ఉంది. కర్మ వ్యతిహారంలో ఆ సమాసానికి అంతంలో ఇచ్ అనే ప్రత్యయం వస్తుంది. ముసలాన్ని ఆయుధంగా తీసుకొని సాగించిన యుద్ధం [illegible] అని అవుతుంది. ముసలంగృహీత్వేదం యుద్ధం ప్రవృత్తం అని ఈ సమాసాని కర్థం. ఇచ్‌కర్మ వ్యవహారే 5-4-127 అనే సూత్రం ఈ వర్గానికి చెందిన సమాసాలకంతంలో ఇది విధించింది.

బాహాబాహి	భాస్కర	కిష్కింధ	227
ముష్టాముష్టి	,,	,,	,,
పాణాపాణి	,,	,,	,,
చరణాచరణి	,,	,,	,,
నఖానఖి	,,	,,	,,
దంతాదంతి	,,	,,	,,

